www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★

సంపుటి 09, సంచిక: 109 | గురువారం | 19-03-2026 | కరీంనగర్ | Published from: **Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar** | పేజీలు: 12+8 | వెల రూ. 5.00


## శుభాకాంక్షలు



పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు 'ప్రజాపక్షం' ఉగాది శుభాకాంక్షలు

### సెలవు

ఉగాది సందర్భంగా 'ప్రజాపక్షం' కార్యాలయానికి గురువారం సెలవు. శుక్రవారం పత్రిక వెలువడదు. పునర్దర్శనం శనివారం.

\- ఎడిటర్

---

ఎవరు అడ్డుపడినా

# అభివృద్ధి ఆగదు



## గవర్నర్ ప్రసంగం చరిత్రాత్మకం

- అక్షరాల రూపంలో ఉన్న ఆలోచనలు కాదు.. అభివృద్ధికి మార్గదర్శకాలు
- గొప్ప సంకల్పాన్ని రాష్ట్ర ప్రజలముందుంచిన గవర్నర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు
- రాజులు పోయినా.. రాజ్యాలు పోయినా... రాచరిక విధానాలు పోలేదు
- నియంత పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు
- బిఆర్‌ఎస్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మండిపాటు
- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సిఎం సమాధానం
- రాష్ట్రంలో కబ్జాల చెరనుంచి చెరువులకు విముక్తి కల్పిస్తున్నామని వెల్లడి
- బతుకమ్మ కుంట, నల్లచెరువు, బుమ్‌రుఖ్‌ఉద్దౌలా చెరువులను పునరుద్ధరించామని ప్రకటన

ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆలోచనలను, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ, గొప్ప విజన్‌ను, సంకల్పాన్ని ఆవిష్కరిస్తూ గవర్నర్ చేసిన ప్రసంగం చరిత్రాత్మకమని, ఆయన ప్రసంగం అక్షరాల రూపంలో ఉన్న ఆలోచనలు కాదని, అభివృద్ధికి మార్గదర్శకాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం 2034 నాటికి ఒక ట్రిలియన్‌గా, 2047 నాటికి మూడు ట్రిలియన్‌ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు అవసరమైన విశిష్టమైన ప్రణాళిక అని, అటువంటి గొప్ప సంకల్పాన్ని రాష్ట్ర ప్రజల ముందు ఉంచిన గవర్నర్‌కు శాసనసభ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. గవర్నర్ ప్రసంగానికి ప్రధాన ప్రతిపక్షం హుందాగా ధన్యవాదాలు తెలుపుతుందని ఆశించామని, సంక్షేమంలో కలిసి వస్తుందని ఆకాంక్షించామని, కానీ ప్రతిపక్ష బిఆర్‌ఎస్ తమ అహంకార ప్రవర్తన మార్చుకోలేదని, ధన్యవాదాలు తెలిపే చోట ఆరోపణలు, ప్రత్యారోపణలు చేయడం నాలుగు కోట్ల మంది ప్రజలకు తీవ్ర నష్టాన్ని కలిగించిందని సిఎం అన్నారు. అధికారం కోల్పోయామన్న దుఃఖమే తప్ప ప్రభుత్వానికి సహకరించాలనే ఆలోచన ప్రధాన ప్రతిపక్షానికి లేదన్నారు. అందుకే ఎవరు అడ్డుపడ్డా అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నామన్నారు. శాసనసభ, శాసనమండలి ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై శాసనసభలో రెండు రోజుల పాటు జరిగిన చర్చకు బుధవారం సభలో ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ "పారిశ్రామిక భూముల బదలాయింపులపై 2014 నుంచి ఇప్పటి వరకు హిల్ట్ పాలసీతో తరువాయి 2లో

---

# 'మూసీ' వార్

## మూసీ పునరుజ్జీవంపై అధికార ప్రతిపక్షాల మధ్య వాగ్వాదం

- మొదటిదశ డిపిఆర్ సిద్ధం : మంత్రి శ్రీధర్‌బాబు
- 18 నెలల్లో తయారుచేస్తామని చెప్పి రెండు నెలల్లో ఎలా చేశారు? : బిఆర్‌ఎస్
- మంత్రి సమాధానంతో సంతృప్తి చెందని ప్రతిపక్షం – సభ నుంచి వాకౌట్
- మూసీ ప్రజల జీవితాలు మారొద్దా : డిప్యూటీ సిఎం భట్టి
- 'బఫర్‌జోన్' వాసులకు టిడిఆర్, భూసేకరణ చట్టం -2013 ప్రకారం పునరావాసం : మంత్రి శ్రీధర్‌బాబు
- ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు : కెటిఆర్





ప్రజాపక్షం/హైదరాబాద్

'మూసీ'ప్రాజెక్ట్ అంశంపై శాసనసభలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్‌ఎస్ మధ్య వాగ్వాదం జరిగింది. మూసీ డిపిఆర్‌ను 18 నెలలలో తయారు చేస్తామని ప్రకటించి రెండు నెలలలో ఎలా తయారు చేశారని ప్రశ్నించగా, దీనిపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పందిస్తూ మొదటి దశకు సంబంధించిన డిపిఆర్ సిద్ధమైందని, ప్రాజెక్ట్ అంశంపై స్వల్పకాలిక చర్చ చేపట్టి అన్ని అంశాలను స్పష్టం చేస్తామని ప్రకటించారు. మూసీని మురికి కూపంగా మార్చిందే కాంగ్రెస్ అని, మంత్రి సరైన సమాధానాలు ఇవ్వలేదని అసంతృప్తి వ్యక్తం చేస్తూ సభ నుంచి బిఆర్‌ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు. శాసనసభలో బుధవారం ప్రశ్నోత్తరాల సమయంలో 'మూసీ నది పునరుజ్జీవనం' అంశంపై బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎలు కె.టి.రామారావు, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, కాలేరు వెంకటేశ్, సభ్యులు దానం నాగేందర్ అడిగిన ప్రశ్నకు మంత్రి శ్రీధర్‌బాబు, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సమాధానమిచ్చారు. మూసీ బఫర్‌జోన్‌లో ఉన్న వారికి టిడిఆర్ ఇస్తామని, భూసేకరణ చట్టం 2013 ప్రకారం పునరావాసం కల్పిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రాజెక్ట్ మొదటి దశకు సంబంధించిన డిపిఆర్ సిద్ధమైందని, రూ.6,500 నుంచి రూ.7 వేల కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేసినట్లుగా వివరించారు. సుమారు 1,435 నిర్మాణాలు ప్రభావితమయ్యే అవకాశం ఉందని, తుది ఎన్యూమరేషన్ కొనసాగుతోందని వివరించారు. మూసీని జీవ నది చేయడం తప్పా అని ఆయన బిఆర్‌ఎస్‌ను ప్రశ్నించారు. డిపిఆర్ తయారీ 2025 జనవరిలో ప్రారంభమై, 2026 ఫిబ్రవరిలో పూర్తయిందన్నారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం 2016లో ఇచ్చిన 50 మీటర్ల బఫర్ జోన్ జీఓ ప్రకారమే కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళుతున్నదని మంత్రి వివరించారు. వచ్చే బోర్డ్ సమావేశంలో ఎడిబి నుంచి రుణానికి మంజూరు తరువాయి 2లో

---

# సమస్యలు పరిష్కరించకుంటే ప్రభుత్వానికే నష్టం

- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు కావస్తున్నా అన్ని రంగాల్లో సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయ్
- నిధులతో సంబంధంలేనివాటినీ పరిష్కరించడంలేదు
- ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది
- శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం చర్చలో సిపిఐ శాసనసభాపక్ష నేత కూనంనేని సాంబశివరావు



ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించి సాధ్యమైనంత వరకు వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, లేనట్లయితే ప్రభుత్వానికే నష్టమని సిపిఐ శాసనసభాపక్ష నాయకులు కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు. నిధులతో సంబంధంలేని సమస్యలను సైతం ప్రభుత్వం పరిష్కరించడంలేదని, దీంతో ప్రజలలో అసంతృప్తి వ్యక్తం అవుతోందని ఆయన పేర్కొన్నారు. శాసనసభలో తరువాయి 2లో

---

## రైతాంగం సమస్యలు పరిష్కరించాలి

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఎఐకెఎస్) డిమాండ్

కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు 09

---



యుద్ధ ప్రాతిపదికన

# ఎస్ఎల్‌బిసి పూర్తిచేయాలి

నల్లగొండ జిల్లాపై వివక్ష తగదు

ఒక కాళేశ్వరం పూర్తయితేనే రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందనే భ్రమలో గత ప్రభుత్వం ఉండిపోయింది

శాసనమండలిలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం విమర్శ

ప్రజాపక్షం/హైదరాబాద్

నల్లగొండ జిల్లా రైతాంగానికి, ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు జీవనాడి అయిన ఎస్ఎల్‌బిసి టన్నెల్ ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శాసనమండలిలో బుధవారం ఆయన ఈ విషయమై ప్రత్యేక ప్రస్తావన చేశారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల జిల్లాలోని కీలక ప్రాజెక్టులు నత్తనడకన తరువాయి 2లో

---

ఇరాన్‌లో మరో అగ్రనేత

## ఇంటెలిజెన్స్ మంత్రి ఖతిబ్ హత్య

ఇజ్రాయెల్ ఐ.డి.ఎఫ్ గగనతల దాడులు



**టెహ్రాన్:** ఇజ్రాయెల్ రక్షణ దళం ఇరాన్‌కు చెందిన మరో అగ్రనేతను హత్య చేసింది. అలీ ఖమేనీకి అత్యంత సన్నిహితులలో ఒకరైన ఇరాన్ ఇంటెలిజెన్స్ మంత్రి ఇస్మాయిల్ ఖతిబ్ (66) కూడా తమ గగనతల దాడుల్లో మరణించారని ఇజ్రాయెల్ రక్షణమంత్రి ఇజ్రాయెల్ కట్జ్ బుధవారం ప్రకటించారు. ఇక ఈరోజంతా యుద్ధంలో గణనీయమైన ఆశ్చర్యకరమైన సంఘటనలు, పరిణామాలు సంభవించవచ్చునని ఆయన వ్యాఖ్యానించారు. మంగళవారం (మార్చి 17) తెల్లారకముదే చేసిన భారీ దాడుల్లో వేరు వేరు చోట్ల ఇరాన్ జాతీయ భద్రతా ప్రధానాధిపతి, ఇరాన్ పార్లమెంటు మాజీ స్పీకర్ అలీ లారిజానీని చంపామని, మరో దాడితో బాసిజ్ పారామిలిటరీ దళ ప్రధాన కమాండర్ ఘోలం రెజా సులేమానిని తరువాయి 2లో

---

అమెరికా దురాక్రమణను

## ఉక్కు సంకల్పంతో ప్రతిఘటిస్తాం

క్యూబా అధ్యక్షుడు కానెల్ ప్రతిజ్ఞ



**హవానా :** అమెరికా అరాచకాలు, దిగ్బంధన దుష్కృత్యాలను ఉక్కులాంటి ధృఢ సంకల్పంతో ప్రతిఘటిస్తామని క్యూబా గణతంత్ర అధ్యక్షుడు, క్యూబా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ ప్రథమ కార్యదర్శి మిగెల్ మారియో డయాజ్ కానెల్ బెర్ముడెజ్ ప్రతిజ్ఞ చేశారు. క్యూబాను ఆక్రమిస్తామని, స్వాధీనం చేసుకుంటామని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పదే పదే చేస్తున్న హెచ్చరికలపై కానెల్ బుధవారం తీవ్రంగా స్పందించారు. క్యూబా దేశం ఎంతో ఆర్థిక–చమురు సంబంధ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నప్పటికీ విదేశీ దురాక్రమణను ప్రభుత్వం–ప్రజలు సమైక్యంగా కలిసి ప్రతిఘటిస్తారని స్పష్టం చేశారు. గడచిన మూడు నెలలుగా క్యూబాపై అమెరికా ఆర్థిక ఆంక్ష లను ఉద్ధృతం చేసింది. చమురు తరువాయి 2లో

---

ఇరాన్ రహస్య క్షిపణి కేంద్రాలపై

# బంకర్ బస్టర్ దాడులు



- భూగర్భంలో దాచి ఉంచిన యాంటీ – షిప్ క్రూయిజ్ క్షిపణులను ధ్వంసం చేసిన అమెరికా
- ఇజ్రాయెల్‌పై ఇరాన్ మహోగ్ర దాడులు : హోలాన్ పట్టణం ధ్వంసం

**దుబాయ్ :** అలీ ఖమేనీ ప్రధాన సలహాదారులలో ఒకరైన అలీ లారిజాని హత్య తర్వాత ఇరాన్‌లో మరింత ప్రతీకార జ్వాల చెలరేగింది. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జిసి) మహోగ్ర రూపం దాల్చి బుధవారం తెల్లవారకముందే ఇజ్రాయెల్‌పై దాడులతో బీభత్సం సృష్టించింది. మరోవైపు అమెరికా కూడా హోర్ముజ్ జలసంధిని తన ఆధీనంలోకి తెచ్చుకోవడానికి వీలుగా ఆ ప్రాంతంలో భూగర్భంలో ఇరాన్ రహస్యంగా దాచిపెట్టిన కీలకమైన క్షిపణి కేంద్రాలపై బంకర్ బస్టర్ బాంబులతో దాడులు చేసింది. పెద్దసంఖ్యలో భూగర్భంలో దాచి ఉంచిన యాంటీ–షిప్ క్రూయిజ్ క్షిపణులను ధ్వంసం చేసింది. దీంతో ఇరాన్ మరింత ఆగ్రహానికి గురైంది. 100కు పైగా మిలిటరీ, సెక్యూరిటీ స్థావరాలపై క్షిపణులు,డ్రోన్ల వర్షం కురిపించడంతో 19వ రోజు బుధవారం పశ్చిమాసియా యుద్ధంలో రావణకాష్ఠం రగిలింది. వరుసగా బుధవారం రెండోరోజు కూడా మరో ఇరాన్ అగ్రనాయకుడు, మంత్రి ఖతబ్‌ను కూడా ఐ.డి.ఎఫ్ దళాలు హత్య చేయడంతో సమీప భవిష్యత్తులో యుద్ధం ముగిసే అవకాశాలు మృగ్యమయ్యాయి. ఖొర్రం షహర్–4, ఖాదర్, ఇమాద్, ఖైబర్ షఖాన్ సహా ఇప్పటివరకూ యుద్ధంలో ఉపయోగించని తరువాయి 2లో

---




## ఇంటెలిజెన్స్ మంత్రి ఖతిబ్ హత్య

(మొదటి పేజీ తరువాయి)

కూడా చంపామని, ఆ తర్వాత మూడోసారి మరోపోట బుధవారం తెల్లారకముందే చేసిన దాడుల్లో ఇంటెలిజెన్స్ మంత్రి ఖతిబ్‌ను కూడా హత్య చేశామని చెప్పారు. వరుసగా రెండు రోజులపాటు చేసిన దాడుల్లో ఇరాన్‌కు చెందిన ముగ్గురు ముఖ్య నాయకులను ఇజ్రాయెల్ దళాలు చంపాయి. ఐతే ఖతిబ్ హత్య వార్తను ఇరాన్ ప్రభుత్వ వర్గాలు ఇంకా ధృవీకరించలేదు. 1961లో దక్షిణ ఖొరాసన్‌లోని కాయినీలో జన్మించిన ఇస్మాయిల్ ఖతిబ్ రాజకీయ నాయకుడు, మత గురువు. 2021 నుండి ఆయన ఇంటెలిజెన్స్ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన అలీ ఖమేనీ నాయత్వ సమానుడు. ఇరాన్ మత విప్లవంలో ముందు నుండి ఆయన ప్రముఖపాత్ర పోషించారు. ఇరాన్ న్యాయవ్యవస్థ సమాచార రక్షణ కేంద్రాధిపతిగా, ఇరాన్ సర్వాధినేత ఖమేనా కార్యాలయంలో ప్రతినిధిగా బాధ్యతలు నిర్వహించారు. 1985 నుండి ఆయన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ ఇంటెలిజెన్స్ వ్యవహారాలను చూస్తున్నారు. 2010 నుండి ఆయన ఖమేనీ ప్రధాన కార్యాలయ రక్షకుడుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 2021 ఆగస్టు 25వ తేదీ నుండి ఆయన మంత్రిగా బాధ్యతలుచేపట్టారు.

## ప్రతిఘటిస్తాం (మొదటి పేజీ తరువాయి)

ఆంక్షలతో సరఫరాలను పూర్తిగా నిలిపివేసింది. దీంతో క్యూబాలో విశ్వవిద్యాలయాలు, స్కూళ్ళు, ఇతర సంస్థలకు సెలవులు ప్రకటించారు. కీలక వ్యవస్థలు మాత్రమే ఇప్పటివరకు పనిచేస్తూ వస్తున్నాయి. చర్చలకు రావాల్సిందిగా క్యూబాపై అమెరికా తీవ్ర ఒత్తిడి చేయడంతో సార్వభౌమాధికార రక్షణ, పరస్పర సమాన గౌరవంతో కూడిన వాతావరణం మధ్య శాంతియుత పద్ధతులలో ద్వైపాక్షిక సమస్యలను గుర్తించి అమెరికా ప్రతినిధులతో సంభాషణ ద్వారా పరిష్కరించుకోవడానికి క్యూబా అంగీకరించింది. ఈ అంగీకారాన్ని పలు విధలుగా చర్చలను క్యూబా బలహీనతగా భావించిన ట్రంప్ గడచిన మూడురోజులుగా పశ్చిమాసియాలో ఎదురవుతున్న ఒత్తిడి, అవమానాలనుండి దృష్టి మళ్లించి తక్షణ వర్తమాన సమస్యలను బదులు క్యూబాకు వ్యతిరేకంగా ప్రకటనలు గుప్పిస్తున్నారు. క్యూబాను ఆక్రమించుకుంటామని హెచ్చరికలు చేస్తున్నారు. దీంతో అధ్యక్షుడు కానెల్ తీవ్రస్థాయిలో ప్రతిస్పందించారు. ద్వైపాక్షిక విభేదాల పరిష్కారానికి అమెరికా ప్రతినిధులతో ఇటీవలికాలంలో వరుస సంప్రదింపులు చేశామని ఆయన ధృవీకరించారు. క్యూబా విప్లవ చరిత్ర, విప్లవ లక్ష్యాలకు అనుగుణంగా చర్చల ఎజెండాను నిర్దేశించుకుంటామని, ఇదింకా ప్రాథమిక దశలో ఉందని చెప్పారు. ఈ లోపు 'ఎంత దుర్భర పరిస్థితులు ఎదురైనా గానీ క్యూబా ప్రజలు విదేశీ దురాక్రమణ ప్రతిఘటనకు సిద్ధంగా ఉన్నారు, క్యూబాను విచ్ఛిన్నం చేయదానికి సార్వభౌమనీతితో ఉక్కు దృఢ సంకల్పంతో ప్రతిఘటిస్తామన్నారు. అంతకుముందు మార్చి 13వ తేదీన ప్యాలెస్ ఆఫ్ ద రివల్యూషన్‌లో క్యూబా కమాండర్ ఇన్ ఛీఫ్ ఫిడెల్ క్యాస్ట్రో రూజ్ శత జయంతి సంవత్సరం సందర్భంగా వర్తమాన జాతీయ, అంతర్జాతీయ పరిణామాలపై జాతీయ పత్రికల సమక్షంలో డియాజ్ కానెల్ ప్రసంగిస్తూ, మన దేశంలో అమెరికా చమురు సంక్షోభం సృష్టించిన తర్వాత యావత్ నాయకత్వం చర్చించి ఏకాభిప్రాయానికి వచ్చి కొన్ని అమలు చర్యలు ప్రారంభించి ఒక నెలకాలం గడిచిందని చెప్పారు. దేశ ఇంధన అవసరాలు తీర్చడానికి గడచిన మూడు నెలలుగా ఒక ఇంధన నౌక కూడా దేశంలోకి ప్రవేశించలేదని, ఇంత సుదీర్ఘకాలం నౌకలు రాకపోవడంవల్ల అనేక సరఫరాలు అతలాకుతలం అయ్యాయని, ఈ పరిస్థితి గతంలో ఎన్నడూ లేదని చెప్పారు. శత్రుదేశంతో చర్చలకు ఒక ఎజెండా నిర్ణయించుకోవాల్సి వచ్చిందని, ఇవి పరిష్కారం దిశగా ఒక పరిష్కారమార్గంలో ఉన్నాయని, ఇక్కడ క్యూబా దేశానికి ఒక కొత్త పరిణామం వచ్చిందని, ఈ ప్రక్రియ ప్రారంభ దశలో ఉన్నప్పటికీ లక్ష్యాలకు ఇంకా చాలా దూరంలో ఉందని చెప్పారు. ప్రజల్లో నెలకున్న రోజువారీ ఆందోళనను నివారించడానికి సమగ్రంగానే ఆయన ఇలాంటి సమాచారాన్ని నిర్వహిస్తున్నారు.

## ఎస్‌ఎల్‌బిసి పూర్తిచేయాలి (మొదటి పేజీ తరువాయి)

కొనసాగాయన్నారు. కేవలం ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయితేనే రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందనే భ్రమలో గత ప్రభుత్వం ఉండిపోయిందని సత్యం విమర్శించారు. దీనివల్ల నల్లగొండ జిల్లాలోని ఎస్ఎల్‌బిసి వంటి ఎత్తిపోతల పథకం, బ్రాహ్మణవెల్లంల (ఉదయ సముద్రం) వంటి కీలక ప్రాజెక్టులు మూలన పడ్డాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే అతిపెద్దదైన ఎస్ఎల్‌బిసి టన్నెల్ పనుల్లో కేవలం కొన్ని కిలోమీటర్ల తవ్వకం మాత్రమే మిగిలి ఉండగా, దానిని పూర్తి చేయడంలో ప్రభుత్వం చూపుతున్న తాత్సారం వల్ల లక్షలాది ఎకరాలు ఎండిపోతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

**ఎండిపోతున్న పొలాలు... ట్యాంకర్లే దిక్కు !**

నల్లగొండ జిల్లాలోని ప్రస్తుత పరిస్థితులను సత్యం వివరించారు. 'నిన్ననే నేను ఒక గ్రామానికి వెళ్లాను. అక్కడ భూగర్భ జలాలు పూర్తిగా పడిపోయి ప్రజలు తాగునీటికి కూడా కటకటలాడుతున్నారు. వరిపంట పొట్ట దశలో ఉన్న తరుణంలో నీరు అందక పొలాలు ఎండిపోతున్నాయి. ఒక్కో గ్రామంలో 50కి పైగా ట్రాక్టర్ల ద్వారా రూ.1500 నుండి రూ.2000 చెల్లించి నీటిని కొనుగోలు చేసి పంటలను కాపాడుకోవాల్సిన దౌర్భాగ్యమైన పరిస్థితి రైతులకు వచ్చింది' అని సత్యం సభ దృష్టికి తీసుకువచ్చారు.

**ఎస్ఎల్‌బిసి టన్నెల్ వెంటనే పూర్తి చేయాలి**

ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో మిగిలిన పనులను వెంటనే పూర్తి చేసి, రానున్న సీజన్ నాటికి సాగునీరు అందించాలని సత్యం ప్రభుత్వాన్ని కోరారు. నల్లగొండ జిల్లా ప్రజల దశాబ్దాల కల అయిన ఫ్లోరోసిస్ విముక్తికి ఎస్ఎల్‌బిసి టన్నెల్ ఒక్కటే మార్గమని, ప్రభుత్వం కేవలం హామీలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో నిధుల కేటాయించి పనులు పూర్తి చేయాలని నెల్లికంటి సత్యం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. ఉదయ సముద్రం ప్రాజెక్టును పూర్తి చేసి మునుగోడు, నల్లగొండ మెట్ట ప్రాంతాలకు నీరు ఇవ్వాలన్నారు. డిండి ఎత్తిపోతల పనులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందుల కొరత తీర్చాలన్నారు. ఫ్లోరైడ్ ప్రభావంతో బాధపడుతున్న కిడ్నీ రోగుల కోసం డయాలసిస్ సెంటర్‌ల సంఖ్యను పెంచాలన్నారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడంతో పాటు, స్థానిక పరిశ్రమల్లో జిల్లా యువతకు ప్రాధాన్యత కల్పించాలన్నారు.

# అగ్రనేతల హత్యలతో ఇరాన్‌ను కదలించలేరు

### గుణపాఠాలతో 'మొజాయిక్ డిఫెన్స్' చేపట్టాం : విదేశీమంత్రి అబ్బాస్ అరాఘ్చీ



**టెహ్రాన్:** దేశంలో అగ్రనాయకులను అక్రమ దాడుల ద్వారా చంపినంత మాత్రాన ఇరాన్‌లో భూమి బద్దలు కాదని, ఇరాన్‌ను ఎంతమాత్రం కదలించలేరని ఆ దేశ విదేశీ వ్యవహారాల మంత్రి అబ్బాస్ అరాఘ్చి ఉద్ఘాటించారు. ఇరాన్ ప్రజల మనోధైర్యం చెక్కు చెదరదని బుధవారం అల్ జజీరాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. ఫిబ్రవరి 28వ తేదీన అలీ ఖమేనీ, ఆయన కుటుంబ సభ్యులు, ఇతర కమాండర్లు, ముఖ్యులను భవంతిలో నేలమట్టం చేసినా గానీ ఇరాన్ సామాజిక నిర్మాణం కొనసాగుతోందని గుర్తుచేశారు. నాయకుడి కంటే ముఖ్యమైనవారెవరూ లేరు, కానీ ఆ నాయకుడు అమరుడైనప్పటి తర్వాత కూడా వ్యవస్థ కొనసాగి ప్రత్యామ్యాయాన్ని అందించిందని చెప్పారు. రాబోయేది లిటానీస్‌పై బాంబుల వర్షం తమ శక్తిసామర్థ్యాలను క్షీణింపలేదని, అందుకు అనుగుణంగానే తాము గుణపాఠాలను నేర్చుకున్నామని చెప్పారు. ఈ గుణపాఠాల ద్వారా ఎప్పుడు ఎక్కడ, ఎలా యుద్ధాన్ని విరమించాలో ఇరాన్ దేశమే నిర్ణయించేవిధంగా దేశవ్యాప్తంగా వికేంద్రీకృత రక్షణ విధానాల ద్వారా బహుముఖ వలయ పోరాట వ్యవస్థతో 'మొజాయిల్ డిఫెన్స్'ను అమలు చేశామని చెప్పారు. ఇరాన్ ప్రజలు ధైర్యవంతులనే విషయం ఎంత ఆలోచించినా ట్రంప్ బుర్రకు తట్టడంలేదని లారిజానీ చెప్పిన విషయాన్ని అబ్బాస్ అరాఘ్చి మరోసారి ఉద్ఘాటించారు. అగ్రనేతల హత్య ఇరాన్ పాలనకు ఎదురుదెబ్బ కాదని, ఇరాన్ పాలన వ్యక్తులపై కాకుండా, సంస్థలపై ఆధారపడి నడుస్తుందని, పాలన సజావుగా సాగుతుందని అబ్బాస్ అరాఘ్చి చెప్పారు. ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్‌లో ఆర్థిక, రాజకీయ, సామాజిక వ్యవస్థలతో కూడిన నిర్మాణం బలంగా స్థిరంగా ఉంది, ఈ వ్యవస్థల నాయకుల ప్రమేయం లేకుండా చెక్కుచెదరకుండా కొనసాగుతుందని చెప్పారు. ఒక నాయకుడు ఉన్నా లేకపోయినా ఈ నిర్మాణాన్ని వారు ప్రభావితం చేయలేరన్నారు. ఐతే నాయకులు, వ్యక్తుల నిస్సందేహంగా ఎంతో ప్రభావశీలురని, వీరిలో కొందరు ఎక్కువగా, కొందరు తక్కువగా తమ పాత్ర పోషిస్తారని చెప్పారు. మొజాయిక్ ఢిఫెన్స్ అంటే ట్రంప్ చెప్పినవిధంగా శిరచ్ఛేధం చేసే దాడులు చేసినగానీ అధికారంపై దృష్టి సారించకుండా, ప్రాంతీయ వ్యవస్థలు బహుముఖ స్వతంత్ర వలయాలుగా పోరాటం చేస్తాయి. ఇరాన్ వ్యాప్తంగా ఉన్న 31రాష్ట్రాలలో ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ స్వతంత్ర కమాండ్ యూనిట్లుగా సొంత గూఢచారి వ్యవస్థలతో విస్తరించి పేర్చారుంది. ఇరాన్ మిలిటరీ కల్నల్‌పై రక్షణ నిపుణుడు డాక్టర్ కానెల్ మాటల్లో చెప్పాలంటే, ఇరాన్ రక్షణ వ్యవస్థను క్షీణింపచేయడం అసాధ్యం, అది స్వతంత్ర్యవస్థలుగా విభజితమైన శత్రువుపై నిరంతర పోరాటం చేస్తూనే ఉంటుంది. ఇరాన్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి, ప్రధానాధిపతి అలీ లారిజానీని టెంట్‌హౌస్‌లో రహస్యంగా దాచి ఉంచినప్పుడు ఇజ్రాయెల్ మంగళవారం తెల్లారక ముందే చేసిన దాడుల్లో ఆయన మరణించారు. ఇరాన్ మతరాజ్య పాలనలో లారిజానీ అతిపెద్ద సంప్రదాయ శక్తి, ఫిలాసఫర్, ఆయనతోపాటు ఆయన కుమారుడు మొర్తాజా కూడా మరణించారు. మరో చోట విడిగా జరిగిన దాడిలో బాసిజ్ పారామిలిటరీ ఫోర్స్ కమాండర్ ఘోలం రెజా సులేమానీ కూడా మరణించారు. ఇదే ఖమేనీ మరణం తర్వాత ఇద్దరు యుద్ధాన్ని నడిపించడంలో ఐఆర్‌జిసి వెనుక ఉండి కీలక పాత్ర నిర్వహిస్తున్నారు. వారు ఇప్పటివరకు అలీ ఖమేనీ ప్రధాన సలహాదారులుగా వ్యవహరించారు. వారి మరణంగా అతిపెద్ద విజయం సాధించామని ఇ జ్రాయెల్ ప్రచారం చేసుకోవడాన్ని అబ్బాస్ అరా ఘ్చి ఖండించారు. చిట్టచివరి వరకూ ఇరాన్ తనను తాను రక్షించుకుంటుందని, పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. యుద్ధం విరమించాలని కోరుతూ ఎప్పటికీ తాము అమెరికాను ఆశ్రయించేదిలేదని స్పష్టం చేశారు.

## కెంట్ రాజీనామా.. ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ

### యుద్ధంపై పునరాలోచన చేయాలని విజ్ఞప్తి



**వాషింగ్టన్:** పశ్చిమాసియాలో యుద్ధంపై పునరాలోచన చెయ్యాలని అమెరికా జాతీయ ఉగ్ర నిరోధక కేంద్రం (ఎన్‌సిటిసి) డైరెక్టర్ జోసెఫ్ కెంట్ (46) అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు విజ్ఞప్తి చేశారు. ఇరాన్ దేశం వల్ల అమెరికాకు ప్రమాదం ఉందని తాను భావించడంలేదని ఆయన అ న్నారు. మనస్సాక్షి ని తాకట్టు పెట్టి ఈ బాధ్యతలను తాను నిర్వర్తించలేనని పేర్కొంటూ ఆయన ట్రంప్ ప్రభుత్వంపై తిరబడ్డారు. ఎన్‌సిటిసి డైరెక్టర్ పదవికి మంగళవారం రా జీనామా చేసి ప్రపంచదేశాలను కెంట్ దిగ్భ్రాంతికి గురిచేశారు. ఇరాన్‌పై చేస్తున్న యుద్ధం ఆపేయాలని, మరోసారి ఆలోచించాలని తన రాజీనామా లేఖలో ట్రంప్‌కు విజ్ఞప్తి చేశారు. ఆయన గతంలో సెంట్రల్ ఇంటిలిజన్స్ ఏజన్సీ పారామిలిటరీ ఆఫీసర్‌గా పనిచేశారు. వాషింగ్టన్ థర్డ్ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్‌లో ఆయన 2022లో రిపబ్లికన్‌పార్టీ తరపున అభ్యర్థిగా ఎంపికయ్యారు.ఇప్పటికీ ఆయన రిపబ్లికన్‌పార్టీలో క్రియాశీల కార్యకర్తగా పనిచేస్తున్నారు. అమెరికాలో రోజు రోజుకూ ట్రంప్ పరిపాలనపట్ల పెరుగుతున్న విముఖతకు కెంట్ రాజీనామా మరో మచ్చుతునగా నిలిచింది. ఇప్పటికే ప్రజల్లో ట్రంప్‌కు 60 శాతం పైగా వ్యతిరేకత ఉందని వివిధ వారాంతపు సర్వేలలో వెల్లడైంది. ఐతే తన ఉద్వేగాలను, ఆందోళనను అణచుకుంటూ ఆలోచనలను వేరేవైపు మళ్ళిస్తున్న ట్రంప్ మా త్రం కెంట్ రాజీనామాను వ్యంగ్య ధోరణిలో సమర్థించారు. ఆయన మంచి పనిచేశారని ప్రశంసించారు.

## అభివృద్ధి ఆగదు

(మొదటి పేజీ తరువాయి)

సహా విచారణకు సిద్ధం. దీనిపై ఏ విచారణ కావాలో ప్రతిపక్ష నాయకులు లేఖ ఇవ్వండి. టిడిఆర్ పాలసీపై కూడా ఎంక్వైరీకి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఎంక్వయిరీకి వెనకాడితే, వెనక్కి తగ్గితే క్షమాపణ చెబుతాం' అని అన్నారు. రాజ్యాధికార మార్పిడి జరిగినప్పుడు రక్తం ఏరులయ్యేదని, కొందరు ఇంకా తమను తాము రాజులుగా భావిస్తూ, ప్రజలే తప్పు చేశారని అనుకుంటున్నారని, నియంత పోకడలను అనుసరిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని అన్నారు. రాచరికంలో అధికారం వారసత్వంగా రావడం చరిత్రలో చూశామని, వారసత్వం వస్తుందనుకుని భంగపడి, ఆ దుఃఖంతో ఏమి మాట్లాడాలనే విచక్షణ కూడా లేకుండా వ్యవహారిస్తున్నారని చెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించే సమయంలో, నూతన గవర్నర్ వచ్చిన సందర్భంగానైనా ప్రధానప్రతిపక్ష నాయకుడు అసెంబ్లీకి వస్తారని తాము ఆశించామని, ఇంకా ప్రజలే తప్పు చేశారని, ఆహంకార దోరణితో వ్యవహారిస్తున్నారని, ఇలాంటి సాంప్రదాయాలను ఎవ్వరూ ఉల్లంఘించలేదని, అధికారంలో ఉన్నప్పుడు, ప్రజలు బుద్ధిచెప్పి ప్రతిపక్షంలో కూర్చొపెట్టినా అదే వైఖరిని అనురిస్తున్నారని సిఎం విమర్శించారు. రాచరిక పోకడలను మర్చిపోకుండా రాచరికం పోయినా ఇంకా ప్రజాస్వామ్య వ్యవస్థలోకి రాకుండా సభా సంప్రదాయాలను గౌరవించకపోవడం తెలంగాణ గౌరవానికి, రాష్ట్రానికి మాయని మచ్చగా మిగులుతుందన్నారు.

**రూ.1.06 కోట్ల జీతభత్యాలు తీసుకున్న ప్రతిపక్ష నేత**

2023 డిసెంబర్ 1వ తేదీ నుంచి ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 1 కోటి 6 లక్షల 56 వేల 674 రూపాయల జీతభత్యాలు పొందారని వివరించారు. విధులకు హాజరు కాకుండా, జీతభత్యాలు తీసుకోవడంపై ఒక నిర్ణయం తీసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇప్పటికైనా కెసిఆర్ సభకు రావాలని, వస్తారని ఆశిస్తున్నామన్నారు. గత చరిత్రను అనుభవాలుగా మార్చుకుంటూ భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకోవాలని గవర్నర్ ప్రసంగంలో వివరించారన్నారు. పదేళ్లు ఉద్యమం చేసిన వాళ్లు వ్యవహారించాల్సిన తీరు, పద్ధతి ఇదేనా అని సిఎం ప్రశ్నించారు. ఏది చేసినా చేయొద్దు,అడ్డం పడుతామనే విధంగా వ్యవహారిస్తున్నారని సిఎం మండిపడ్డారు.

**భవిష్యత్‌లో ఎఐ సునామీ:** భవిష్యత్‌లో ఎఐ సునామీ రానుందని, దీనిని ఎదుర్కొనేందుకు వీలుగా భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికను రచించామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతిపక్ష నాయకులు తెలంగాణ రైజింగ్–2047 విజన్ డాక్యుమెంట్‌ను కనీసం చదివారా? చూశారా అని ప్రశ్నించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని మనం భవిష్యత్ ప్రణాళికలు రూపొందించకపోతే తరువాతి తరాలు మనల్ని క్షమించబోదని, ఇది నవశకానికి నాంది పలుకాల్సిన సమయమని అన్నారు. హైదరాబాద్ అర్బన్ ప్రాంతం క్యూర్‌ను ప్రక్షాళన చేసుకోవాల్సిన అవసరం ఉందని సిఎం అభిప్రాయపడ్డారు. ఢిల్లీ, ముంబయి, బెంగళూరు, చెన్నై నగరాల్లోని పరిస్థితులు మనకు కనువిప్పు కావాలన్నారు. ముందు చూపులో భాగంగానే హైదరాబాద్‌లో చెరువులను పునరుద్ధరిస్తున్నామని తెలిపారు. చెరువులను కబ్జాల చెర నుంచి విడిపించి పునరుజ్జీవనం చేస్తున్నామని, బతుకమ్మకుంట, నల్లచెరువు, బుమ్‌రుఖ్‌ఉద్దౌలా చెరువులను పునరుద్ధరించామని ప్రకటించారు.

**మీ కార్యాచరణనే అమలు చేస్తున్నాం :**

హైదరాబాద్‌లో నాలాలపై 28వేల అక్రమ కట్టడాలు ఉన్నాయని గతంలో కెసిఆర్ ప్రకటించారని ముఖ్యమంత్రి తెలిపారు. నాలాలపై నిర్మాణాలను నిర్దాక్షిణ్యంగా కూల్చాలని గతంలో కెటిఆర్ ఆదేశాలు ఇచ్చారని ఆయన గుర్తుచేశారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వ కార్యాచరణనే కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని స్పష్టం చేశారు. గతంలో వాళ్లు చెప్పిన మాటలనే ఇవాళ తప్పుపడుతూ దుష్ప్రచారం చేస్తున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. బిజెపి నేతలు సబర్మతి, గంగానది, యమున ప్రాజెక్టులను సమర్థించి మూసీ ప్రాజెక్టును ఎందుకు తప్పుపడుతున్నారని సిఎం ప్రశ్నించారు.

**'బావను నమ్మితే పులి తింటది' పరిస్థితులను అర్థం చేసుకోండి**

'ఇద్దరు బావ బామర్దులు అడవీకి వెళ్లారు. అక్కడ ఒక పులి నీరు తాగుతుంది. ఆ పులిని బావ రాయితో కొట్టి అక్కడ ఉన్న ఒకచెట్టుపైకి ఎక్కిండు. కానీ బామర్ది మాత్రం అక్కడే ఉన్నాడు. ఆ పులిని నేను కొట్టలేదు నన్ను ఏమీ అనదు అనుకొని ఆ బామర్ది అక్కడే ఉన్నడు. పులి ఆ బామ్మర్దిని తిన్నది' అని అందుకే బావను నమ్మితే పులి తింటుందని, అందుకే పరిస్థితులను బామర్ది అర్థం చేసుకోవాలని కెటిఆర్‌ను ఉద్దేశించి సిఎం కథ వినిపించారు.

**కోరిక ఉంటే నా పక్కన కూర్చో**

విపరీతమైన కోరికలు, అసంతృప్తి, బాధ, దుఃఖం ఉండొచ్చని సిఎం అన్నారు. శాసనసభ సమావేశాలు జరగనప్పుడు ఈ కుర్చీలో (సభలోని సిఎం స్థానం) కూర్చొమని చెప్పండని, కాదంటే ఏదైనా సమస్యపై కాగితం తీసుకొస్తే తన పక్కన కూర్చొపెట్టుకుంటానని, అలాగైనా వారి కోరిక తీరుతుందని సిఎం ఎద్దేవా చేశారు.

**కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా మీరే చేస్తున్నారు**

తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ ఆశీర్వాదంతో వచ్చిందని ఇదే సభ (అసెంబ్లీ)లో అప్పటి సిఎంగా ఉన్న కెసిఆర్ స్వయంగా చెప్పారని సిఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కెసిఆర్ మాట్లాడిన మాటలను కూడా చరిత్రలో నుంచి తుడిపే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కెసిఆర్ చెప్పిన ప్రతి దానికీ ఆ పార్టీ వారు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని, బావ, బామర్ధులు కలిసి కెసిఆర్ ఆనవాళ్లను లేకుండా చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీని తెలంగాణ గుర్తు పెట్టుకుంటుందని సిఎం అన్నారు.

## ప్రభుత్వానికే నష్టం (మొదటి పేజీ తరువాయి)

బుధవారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై జరిగిన చర్చలో సాంబశివరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆర్‌టిసి, సింగరేణి, అసంఘటిత కార్మికులు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులు, విద్యార్థులు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి రెండున్నర ఏళ్లు కావస్తున్నా వీరి సమస్యలు ఇంకా అపరిష్కృతంగానే ఉన్నాయన్నారు. నిధుల కొరతతో మరింత ఆలస్యం చేయడం సరికాదని, ఏమి చేసైనా సరే ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిందేనని, లేకపోతే ప్రభుత్వంపై ప్రజల్లో మరింత అసంతృప్తి పెరిగే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. కాంట్రాక్టు , అవుట్ సోర్సింగ్ కార్మికుల ప్రత్యేకంగా కార్పోరేషన్ ఏర్పాటు చేసి దాని ద్వారా వేతనాలను చెల్లించాలని సాంబశివరావు సూచించారు. విద్యారంగానికి సంబంధించి విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలన్నారు. ఆర్‌టిసిలో గుర్తింపు యూనియన్ ఎన్నికలు నిర్వహించడంతో పాటు వారి చిన్న చిన్న సమస్యలను ముందుగా పరిష్కరించడం ద్వారా కార్మికుల్లో భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, లేకపోతే కార్మికులు సమ్మె చేపట్టనున్నారని, అది ప్రభుత్వానికే నష్టమని స్పష్టం చేశారు. ఉద్యోగులకు సంబంధించిన బకాయిలను దశల వారీగా విడుదల చేస్తున్నప్పటికీ పాతవి తీరే లోపు కొత్త బకాయిలు పెరుగుతున్నాయని, ఉద్యోగులకు సంబంధించి ఇప్పటికే 5 డిఎలు పెండింగ్‌లో ఉన్నాయని ఇలా అయితే సమస్య ఎప్పటికీ పరిష్కారం కాదన్నారు. అందరికి కలిపి దాదాపు లక్ష కోట్లు ఉన్న పెండింగ్ బకాయిలను ప్రభుత్వం ముందుగా తీర్చాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో అధ్యాపక, అధ్యాపకయేతర ఉద్యోగాలకు సంబంధించి సుమారు 75 శాతం వరకు ఖాళీలు ఉన్నాయని, ఇలా అయితే విద్యార్థుల విద్యాభ్యాసం ఏలా కొనసాగుతుందని ప్రశ్నించారు. ప్రభుత్వం తక్షణమే ఈ పోస్టులను భర్తీ చేయాలన్నారు. సింగరేణిలో మెడికల్ ఇన్‌వ్యాలిడేషన్ ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు కోల్ ఇండియా తరహాలో కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం రూ.23 వేలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపట్టే సమయంలో చాలా జాగృత్తతో వ్యవహరించాలన్నారు. మూసీ పునరుజ్జీవనానికి సంబంధించి ప్రజలలో అలజడి నెలకొందని, బాధితులతో చర్చించి వారికి తగిన న్యాయం చేయడం ద్వారా అభివృద్ధిలో తాము భాగస్వామ్యం అయ్యామనే భావన వస్తుందని, తద్వారా ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుందని సూచించారు. హైడ్రా అత్యుత్సాహంతో ముందుకు పోవడం సరికాదని, సంస్థను ప్రభుత్వం కట్టడి చేయాల్సిన అవసరముందని లేకపోతే ప్రభుత్వానికే చెడ్డ పేరు వస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ, భూదాన భూములలో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు ప్రభుత్వం ఆ స్థలాలను 58, 59 జిఓల కింద క్రమబద్ధీకరించాలని ఆయన కోరారు. భూభారతి వచ్చిన తర్వాత కూడా నిషేధిత భూముల సమస్య పరిష్కారం కాలేదని దీనిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సాదా భైనామాలకు సంబంధించి 9 లక్షల దరాఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని కూడా ప్రభుత్వం తక్షణమే పరిస్కరించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లను మంజూరు చేయడంతో గ్రామాలకు కేవలం 4 నుంచి 5 ఇళ్లు మాత్రమే వస్తున్నాయని, ఇందులోనూ కొన్ని చోట్ల రాజకీయ జోక్యం ఉంటుండడంతో గ్రామాల్లో అసంతృప్తి పెరుగుతోందని, దీనిని నివారించడానికి లాటరీ విధానంలో ఇళ్లను కేటాయించాలని సూచించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని, ఇందుకు సంబంధించి న్యాయపరమైన సమస్యలుంటే వారికి దారిద్ర్య రేఖ దిగువన ప్రాతిపదికన అయినా ఇవ్వాలని సాంబశివరావు కోరారు.

**కేంద్రం తెలంగాణను ఓ అనాథగా చూస్తోంది :** దేశంలో తెలంగాణ అంతర్భాగం కానట్లుగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని అనాథ చూడడం సరింది కాదని కూనంనేని సాంబశివరావు అన్నారు. రాష్ట్రాలు పన్నుల రూపంలో చెల్లిస్తున్న డబ్బులతో కేంద్ర ప్రభుత్వం పెత్తనం చేస్తూ దక్షిణాది రాష్ట్రాల పట్ల సవతి తల్లి ప్రేమ చూపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుసంధానకర్తగా గవర్నర్ రాష్ట్రానికి న్యాయబద్ధంగా రావాల్సిన నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేసే విధంగా చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. తద్వారా ఇప్పటికే నిధుల కొరతతో ఇబ్బంది పడుతున్న తెలంగాణ రాష్ట్రం కొంత కోలుకునే అవకాశం ఉంటుందని సాంబశివరావు అన్నారు.

**టిఎ, డిఎలు చెల్లించాలి :** కొత్తగూడెంతో పాటు రాష్ట్రంలోని పోలీసులకు అనేక నెలలుగా పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవులు, టిఎ బకాయిలను త్వరితగతిన చెల్లించాలని సిపిఐ శాసనసభాపక్ష నేత కూనంనేని సాంబశివ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శాసనసభలో బుధవారం జీరో అవర్‌లో ఆయన ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ ఖమ్మం జిల్లాలో కొంతవరకు బకాయిలు చెల్లించినప్పటికీ, కొత్తగూడెం జిల్లాలోని పోలీసులకు మాత్రం ఇప్పటివరకు ఎలాంటి చెల్లింపులు జరగలేదని, బకాయిలను ఎందుకు చెల్లించలేదో అర్థం కాలేదన్నారు. కొత్తగూడెం పరిధిలోని 6వ బెటాలియన్‌లో సుమారు 450 మంది సిబ్బంది ఉన్నారని, వారు రేయింబవళ్లు కష్టపడుతారని, వారికి కూడా టిఎలు, సరెండర్ లీవ్స్ అందడం లేదన్నారు. ఒక్కో పోలీసు ఉద్యోగికి సుమారు 42 టిఎలు పెండింగ్‌లో ఉన్నాయని, ఒక్కొక్కరికి లక్షల రూపాయల మేరకు బకాయిలు రావాల్సి ఉందని కూనంనేని సాంబశివరావు వివరించారు.

## బంకర్ బ్లస్టర్ దాడులు

(మొదటి పేజీ తరువాయి)

శక్తిమంతమైన ఆయుధాలను సరికొత్త బాలిస్టిక్ క్షిపణులను శత్రుదేశాలపై ప్రయోగించింది. ఈ దెబ్బతో ఇజ్రాయెల్ వాయుసేన వ్యవస్థ కుప్పకూలిపోయిందని ఐఆర్‌జిసి ప్రకటించింది. 13 బాలిస్టిక్ క్షిపణులను ఇరాన్ ప్రయోగించింది. దుబాయ్ ఏయిర్‌పోర్టు సమీపంలో దాడులు చేసింది. కువైత్, బ్రహైన్, ఖతార్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలలోని చమురు క్షేత్రాలపై ఇరాన్ క్షిపణి దాడులు చేసింది. హోర్ముజ్ జల సంధి వద్ద నౌకలను వెళ్ళనివ్వకుండా అడ్డుకుంటామని ఐఆర్‌జిసి మరోసారి ప్రతిజ్ఞ చేసింది. ఇప్పటికే ఈ ప్రాంతంలో 20 నౌకలు ధ్వంసమయ్యాయి. ఇరాన్‌లో ఉన్న కీలకమైన చమురు కేంద్రాలను ఇజ్రాయెల్ ధ్వంసం చేయగా, ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్, హైఫా, నెగవ్, హోలాన్, హోన్సన్ ప్రాంతాలపై క్షిపణులతో ఇరాన్ క్లస్టర్ బాంబు దాడులు చేసింది. టెల్అవీవ్ జిల్లాలోని రెండు లక్షలు జనాభాగల హోలాన్ పట్టణంలో క్లస్టర్ బాంబుల దాడులవల్ల తీవ్ర నష్టం వాటిల్లిందని ఇజ్రాయెల్ ప్రభుత్వం ప్రకటించింది. రమత్ గాన్ నగరంలో ఒక భవంతిపై డ్రోన్ దాడి జరిగింది. ఈ భవనంలో నివసిస్తున్న ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. పలువురు గాయపడ్డారు. మొత్తం 12 మంది మరణించారు. తక్షణం అమెరికా రంగంలోకి దిగి అత్యంత శక్తిమంతమైన 2,200 కేజీల బంకర్ బస్టర్ బాంబులతో హోర్ముజ్ జలసంధి సమీపంలో ఉన్న ఇరాన్ క్షిపణి కేంద్రాలపై దాడులు చేసింది. 5000 పౌండ్ల లోతుల్లోకి బలంగా చొచ్చుకుపోయి భూగర్భంలో కాంక్రీట్ నిర్మాణాల కింద గుహలలో ఉన్న యాంటీ–షిప్ క్రూయిజ్ క్షిపణుల కేంద్రాన్ని ధ్వంసం చేశామని అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. నౌకలను ధ్వంసం చేసే క్షిపణులను ప్రపంచంలోనే అంత్యంత కీలకమైన హోర్ముజ్ వాణిజ్య నౌకా రవాణాప్రాంతంతో దాచి ఉంచడం అత్యంత ప్రమాదకరమైన పరిణామని, వీటిని ఎప్పటికైనా నాశనం చేయాల్సిందేనని ప్రకటించింది. కాగా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో ఉన్న ఆస్ట్రేలియా వైమానిక స్థావరం సమీపంలో ఇరాన్ ప్రొజెక్టైల్ దాడులు చేసింది. ఎర్బిల్‌లో అమెరికా వైమానిక స్థావరం సమీపంలో భారీ పేలుడు పదార్థాలతో దాడికి వస్తున్న ఇరాన్ క్షిపణిని దళాలు కూల్చివేశాయి. ఇరాన్ ప్రయోగించిన బాలిస్టిక్ క్షిపణిని ప్రిన్స్ సుల్తాన్ ఎయిర్ బేస్ సమీపంలో కూల్చివేసినట్లు సౌదీ అరేబియా ప్రకటించింది. అదేవిధంగా ఇజ్రాయెల్ మొస్సాద్ గూఢచారి వ్యవస్థకు చెందిన ఒక అధికారిని ఉరితీసింది. కీలకమైన ఫోటోలు,సమాచారం ఇజ్రాయెల్‌కు అతగాడు అందించాడని పేర్కొంది గల్ఫ్ ప్రాంతం అంతటా అనేక దేశాలలో ఇరాన్ క్షిపణి,డ్రోన్ దాడులతో దద్దరిల్లింది. గల్ఫ్‌లో అమెరికాకు ఉన్న దోహా లోని అతిపెద్ద సైనికస్థావర వద్ద కూడా బుధవారం భారీ పేలుళ్ళు సంభవించాయి. ఖతార్ లోని అనేక ప్రాంతాలలో ఇరాన్ చేసిన క్షిపణులను అడ్డుకున్నామని ఆ ప్రభుత్వం ధృవీకరించింది. మరోవైపు ఉక్రేన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఒక ప్రకటన చేస్తూ పశ్చిమాసియాలో తమ దేశానికి చెందిన 200 మంది డ్రోన్ నిరోధక నిపుణులు సేవలు అందిస్తారని చెప్పారు.

**మరో గాజాగా మారనున్న లెబనాన్! తాజా దాడుల్లో 17 మంది మృతి**

లెబనాన్‌లో 17రోజులుగా ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధం ముదిరిపాకాన పడింది. లెబనాన్‌లో ఇప్పటికే 900 మంది మరణించారని, మరో 10 లక్షలమంది ప్రజలు నిరాశ్రయులయ్యారనీ, రోజు రోజుకూ లెబనాన్‌లో ప్రజలకు సహాయం అందించడం చాలా ప్రమాదకరంగా మారుతోందని ఐక్యరాజ్యసమితి మానవతాసహాయం విభాగాధిపతి–అండర్ సెక్రటరీ జనరల్ టామ్ ఫ్లెచర్ బుధవారం తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. లెబనాన్‌లోని 1,470 చదరపు కి.మీ విస్తీర్ణంలో దాదాపు 14శాతం భూభాగంలో ప్రజలను ఇజ్రాయెల్ సైన్యంబలవంతంగా ఖాళీచేయించిందని, ఇది తీవ్ర మానవతా సంక్షోభానికి దారితీస్తుందని అన్నారు. ఈ యుద్ధం ఇదేవిధంగా కొనసాగితే లెబనాన్ కూడా మరో గాజాగా మారిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీరూట్‌లో ఐడిఎఫ్ ప్రాణాంతక దాడులు కొనసాగిస్తోంది. హెజ్బొల్లా ఆయుధ రవాణా మార్గాలను మూసివేస్తున్నామని, కొత్త దాడులు చేస్తున్నామని ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. దాడుల్లో 17 మంది మరణించారు. లెబనాన్ లోలోపలకు చొచ్చుకుపోతున్న ఇజ్రాయెల్ సైన్యం కొత్త ప్రాంతాలలో ప్రజలను ఖాళీచేసివెళ్ళిపోవాలని తాజా ఆదేశాలు జారీ చేసింది. బీరూట్‌లో ఇరాన్ మద్దతు ఉన్న హెజ్బొల్లా ఉగ్రవాదులు నివసించే అపార్ట్‌మెంట్లపై దాడులు చేసింది.

ఇరాన్ బుషెర్ ప్రాంతంలో అణు విద్యుత్ కర్మాగార భవన సముదాయం దాడులలో దెబ్బతిందని,ఎక్కువ నష్టం సంభవించలేదని అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఎఇఎ) తెలిపింది. యుద్ధ సమయంలో అణు విద్యుత్ కేంద్రాలకు నష్టంవాటిల్లకుండా చూడాలని, గరిష్ఠస్థాయిలో సంయమనం పాటించాలని ఐఎఇఎ ప్రధానాధిపతి రాఫెల్ గ్రాస్సి కోరారు.

# 'మూసీ' వార్

(మొదటి పేజీ తరువాయి)

లభిస్తుందని, ఆ సంస్థ ఇవ్వకపోతే మరో సంస్థ ఇస్తుందన్నారు. నిర్మాణ సంస్థను పాకిస్తాన్‌లో నిషేధించారని చెబుతున్నారని, కానీ ఆ సంస్థ మెయిన్ హార్ట్ కంపెనీ అనేక పనులు చేసిందని, ఈ సంస్థపై భారతదేశంలో నిషేధం లేదని స్పష్టం చేశారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే తమ సంకల్పమన్నారు. బిఆర్‌ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. తాము ఏ ప్రాజెక్టును నిలిపివేయలేదని, ఎస్‌టిపిలకు సంబంధించి గత ప్రభుత్వంలో కేవలం 30 శాతం పనులే జరిగాయని, మిగిలిన 70 శాతం పనులను కాంగ్రెస్ ప్రభుత్వమే పూర్తి చేసిందన్నారు.

**మూసీ ప్రజల జీవితాలు మారొద్దని కోరుకుంటున్నారా?: డిప్యూటీ సిఎం భట్టి**

మూసీ ప్రజల జీవితాలు మారొద్దని 'మీరు' (బిఆర్‌ఎస్) కోరుకుంటున్నారా? మూసీ అభివృద్ధి జరగవద్దని చెబుతున్నారా? ప్రతిదానికి అడ్డుపడుతున్నారు' అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదవారు పేదవారుగానే ఉండాలని కోరుకుంటున్నారా? అని ప్రశ్నించారు. 'కాంగ్రెస్ ప్రభుత్వానిది 'మీలాగా'(బిఆర్‌ఎస్) ప్రచార ఆర్భాటాలు చేసి వదిలేసే ప్రభుత్వం కాదు' అని అన్నారు. మూసీ ప్రాంతంలోనే అపార్ట్‌మెంట్లను నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తుంటే, ఎందుకు అడ్డుపడుతున్నారని బిఆర్‌ఎస్‌ను ఆయన ప్రశ్నించారు.

**ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు : బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎ కెటిఆర్**

అంతకుముందు బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎ కెటిఆర్ మాట్లాడుతూ మూసీ ప్రాజెక్ట్ అంశంలో ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నదని ఆరోపించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లో నిషేధిత సంస్థకు ప్రాజెక్ట్ నిర్మాణ పనులను అప్పగించారని విమర్శించారు. మార్చి 11వ తేదీ వరకు మూసీ ప్రాజెక్ట్‌కు ఎటువంటి రుణాన్ని మంజూరు చేయలేదని ఎడిబి బ్యాంక్ స్పష్టం చేసిందని, కానీ ఆ బ్యాంక్ రుణాన్ని ఇవ్వడానికి సూత్రప్రాయంగా అంగీకరించినట్టు ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందన్నారు. మొత్తం ప్రాజెక్టు వ్యయం విషయంలో కూడా స్పష్టత లేదని, ఎన్నిదశలు, ఎన్ని ఇళ్లు కూలుస్తారో చెప్పాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. గెజిట్‌లో మాత్రం పది వేలకు పైగా ఇండ్ల తొలగింపు అంశాన్ని పొందుపర్చారని, సభలో మాత్రం అందుకు భిన్నంగా చెబుతున్నారని విమర్శించారు. మూసీ ప్రాజెక్టుకు తాము వ్యతిరేకం కాదని, ప్రాజెక్ట్ పేరుతో జరుగుతున్న దోపిడీకి మాత్రమే వ్యతిరేకమని కెటిఆర్ అన్నారు. రూ.16 వేల కోట్లతో అయిపోయే ప్రాజెక్ట్‌ను లక్షన్నరకు కోట్లకు ఎందుకు పెంచారని ప్రశ్నించారు. డిప్యూటీ సిఎం పేదవాళ్లపై ప్రేమను ఒలకబోస్తున్నారని, కానీ ఖమ్మంలోని వెలుగుమట్లలో పేదల ఇళ్లను కూల్చేశారని కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**వెలుగుమట్లపై కెటిఆర్ చర్చకు రావాలి: తుమ్మల**

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ 'వెలుగుమట్లపై సమగ్రంగా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని, వెలుగుమట్లపై కెటిఆర్ చర్చకు రావాలని సవాల్ చేశారు. అసలు విషయాలన్నీ తెలిస్తే కెటిఆర్ సభలో కూర్చోవడానికి కూడా సిగ్గుపడాల్సిన పరిస్థితి వస్తుందని మంత్రి అన్నారు.

**రూ.30 కోట్లు కాదు.. రూ.6 కోట్లతో పనులు చేపట్టాం: సుధీర్ రెడ్డి**

సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మూసీ ప్రక్షాళన కార్యక్రమం ప్రారంభమైందే గత బిఆర్‌ఎస్ హయాంలో అని స్పష్టం చేశారు. రూ. 30 కోట్లతో ట్రాక్ నిర్మించలేదని, రూ.6 కోట్లతో నిర్మించామని వివరించారు. మూసీ ప్రక్షాళనలో సుమారు 11వేల నిర్మాణాలను గుర్తిస్తే అప్పటి సిఎం కెసిఆర్ వద్దని మరో ఫార్మెట్‌లో చూడాలని సూచించినట్టు వివరించారు. 31 ఎస్‌టిపిలతో నీటిశుద్ధి కార్యక్రమాన్ని చేపట్టామని వెల్లడించారు.

**రూ.30 కోట్లతో ట్రాక్ వేస్తే ఇప్పుడు లేదు.. : దానం నాగేందర్**

ఎంఎల్‌ఎ దానం నాగేందర్ మాట్లాడుతూ హైదరాబాద్ అభివృద్ధి కోసం మూసీ పునరుద్ధరణకు నాటి మంత్రి కెటిఆర్ రూపకల్పన చేశారని, కానీ ప్రస్తుతం ఎందుకు అడ్డుకుంటున్నారో అర్థం కావడం లేదని ప్రశ్నించారు. మూసీ ప్రాజెక్ట్ కార్పొరేషన్ చైర్మన్ సుధీర్ రెడ్డి హాయంలోనే రూ.30 కోట్లతో ట్రాక్ వేస్తే, ఆ ట్రాక్ కొట్టుకుపోయిందని, ఇప్పుడు లేకుండా పోయిందని ఆరోపించారు.

**'పవర్‌పాయింట్' వస్తే బాగుండేది : స్పీకర్**

**స్టార్ హోటల్ వద్ద కాదు, బాధితుల వద్ద ప్రజంటేషన్ పెట్టాలనే రాలేదు: కెటిఆర్**

ఈ అంశంపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జోక్యం చేసుకుని ఈనెల 13న మూసీపై ప్రభుత్వం ఇచ్చిన పవర్‌పాయింట్ ప్రజంటేషన్‌కు హాజరైతే బాగుండేదని కెటిఆర్‌కు సూచించారు. దీనిపై కెటిఆర్ స్పందిస్తూ మూసీపై ఫైవ్ స్టార్ హోటల్‌లో కాదని, మూసీ బాధితుల, ప్రజల సమక్షంలో ప్రజంటేషన్ పెట్టాలని ఉద్దేశంతోనే తాము ఆ కార్యక్రమానికి హాజరుకాలేదని వివరించారు.


సూర్యాపేట పట్టణ మరియు 38వ వార్డు ప్రజలకు,
ప్రభుత్వ అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
ఉగాది పర్వదిన
శుభాకాంక్షలు
గండూరి రమేష్
38వ వార్డు కౌన్సిలర్ (స్వతంత్ర)
సూర్యాపేట మున్సిపాలిటీ


ఉగాది శుభాకాంక్షలు
విశాల షాపింగ్ మాల్
శ్రీ పరాభవ నామ సంవత్సర శుభాకాంక్షలు
VISHALA SHOPPING MALL
విశాల షాపింగ్ మాల్ సిద్దిపేట


శివనగర్ ప్రజలకు
ఉగాది పర్వదిన
శుభాకాంక్షలు
ఎ. శరత్
34వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు


పరాభవ నామ సంవత్సర
ఉగాది శుభాకాంక్షలు..
అన్నపురెడ్డిపల్లి గ్రామ పంచాయితీ పాలకవర్గం


ఉగాది శుభాకాంక్షలు
నిర్మల్ జిల్లా ప్రజలు, అధికారులు,
ప్రజాప్రతినిధులకు,
మిత్రులు, శ్రేయోభిలాషులకు
శ్రీ పరాభవ నామ
ఉగాది శుభాకాంక్షలు
అభిలాష అభినవ్
జిల్లా కలెక్టర్, నిర్మల్
డా॥ రాజేందర్
డిఎంహెచ్ఓ, నిర్మల్ జిల్లా
నిర్మల్ జిల్లా వైద్య శాఖ


ఉగాది శుభాకాంక్షలు
చందనపల్లి
గ్రామ ప్రజలకు
ఉగాది పండుగ
శుభాకాంక్షలు
సురిగి రమేష్ గౌడ్
సెల్: 9666541801


ప్రజాప్రతినిధులకు, అధికారులకు
శ్రీ పరాభవ నామ సంవత్సర
ఉగాది
ప్రొప్రైటర్ బచ్చు రమేష్


శ్రీ పరాభవ నామ సంవత్సర
ఉగాది
ప్రజాప్రతినిధులకు, అధికారులకు
శ్రేయోభిలాషులకు, ఉగాది శుభాకాంక్షలు


ఉగాది శుభాకాంక్షలు
పట్టణ ప్రజలు,
కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు,
అధికారులు, వ్యాపారవేత్తలు,
మిత్రులు, శ్రేయోభిలాషులకు
శ్రీ పరాభవ నామ
ఉగాది
శుభాకాంక్షలు
ముదిరెడ్డి నర్సిరెడ్డి


ఉగాది శుభాకాంక్షలు
నీరుడి తుల్జమ్మ బిక్షపతి సర్పంచ్ - అచ్చంపేట్


ఉగాది శుభాకాంక్షలు
ఉగాది శుభాకాంక్షలు
ఎలుక రాజు
ప్రధాన కార్యదర్శి


ఉగాది శుభాకాంక్షలు
మద్దెల మాధవి రమేష్


ఉగాది శుభాకాంక్షలు
ప్రజలకు, ప్రజాప్రతినిధులకు,
నాయకులకు, కార్యకర్తలకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
శ్రీ పరాభవ నామ
ఉగాది శుభాకాంక్షలు
భుక్య రమేష్
ఎస్ ఎస్ రెడ్డి
శ్రీనివాసాచారి
నిర్మల్


మండల ప్రజలకు,నాయకులకు,అధికారులకు
శ్రీ పరాభవ నామ సంవత్సర
ఉగాది
శుభాకాంక్షలు
క్రాంతి కుమార్
మెదక్ జిల్లా


ఉగాది
శుభాకాంక్షలు


మా ఖాతాదారులకు, సూర్యాపేట జిల్లా ప్రజలకు
ఉగాది శుభాకాంక్షలు
అద్భుతమైన పనితీరుకు...
అత్యుత్తమ పురస్కారం!
దక్షిణ భారతదేశంలో
5 Star Quality Rating
కలిగిన ఏకైక అర్బన్ బ్యాంక్
సుధా బ్యాంక్
సుధా కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్
H.O: సూర్యాపేట.


పరాభవ నామ సంవత్సర
ఉగాది శుభాకాంక్షలు
కొత్తగూడెం
నియోజకవర్గ ప్రజలు
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.


పరాభవ నామ సంవత్సర
ఉగాది శుభాకాంక్షలు
రెవెన్యూ శాఖ
ఖమ్మం రూరల్ మం॥
ఖమ్మం జిల్లా


పరాభవ నామ సంవత్సర
ఉగాది శుభాకాంక్షలు
దుమ్ముగూడెం
మండల ప్రజలు
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

## అసెంబ్లీ మీడియా పాయింట్

### కెటిఆర్ పెయిడ్ ఆర్టిస్టులా మాట్లాడారు

ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



ప్రజాపక్షం/హైదరాబాద్: బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు అసెంబ్లీలో స్క్రిప్ట్ రాసుకొచ్చి పెయిడ్ ఆర్టిస్టులా మాట్లాడారని కాంగ్రెస్ ఎంఎల్‌ఎ నాయిని రాజేందర్‌రెడ్డి ఆరోపించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంగళవారం ఆయన మాట్లాడుతూ మహిళలకు వడ్డీలేని రుణాల విషయంలో ఆడిట్ ఉన్నప్పటికీ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, అబద్ధాలు, అహంకారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వి మర్శించారు. అసెంబ్లీలో కెటిఆర్ చేస్తున్న ఆరోపణలపై డ్రగ్ టెస్ట్ చేస్తే నిజాలు బయటపడతాయన్నారు. అసెంబ్లీ నుంచి కెటిఆర్‌ను బహిష్కరించాలని, లేదంటే క్యాన్సర్‌లా వ్యాపిస్తారని అన్నారు. కెటిఆర్ జాతీయ గీతంపై గౌరవం చూపలేదని అన్నారు. మహిళా సంఘాలకు రూ.4,000 కోట్ల నిధులు ఎగ్గొట్టారని, కెటిఆర్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని నాయిని రాజేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.

### కరీంనగర్ సిపి ఫైరింగ్‌పై విచారణ చేయిస్తామన్నారు : కౌశిక్‌రెడ్డి



కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌస్ ఆలం ఫైరింగ్‌పై విచారణ చేపడతామని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చెప్పారని బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎ పాడి కౌశిక్‌రెడ్డి తెలిపారు.సిపి ఫైరింగ్‌పై అసెంబ్లీ వేదికగా వాస్తవాలు చెప్పడంతో రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరుగుతున్నదని, దీంతో సిపి మీడియా సమావేశం ఏర్పాటు చేసి, ఆయన ఆ రోజు సెలవులో ఉన్నానని, అందుకు సంబంధించిన లెటర్ రిలీజ్ చేశారని చెప్పారు. రాజ్యాంగాన్ని, భద్రతను కాపాడాల్సిన పోలీసులు ఇలా ప్రవర్తిస్తే ఎలా? అని ప్రశ్నించారు. 'ఫైరింగ్ జరిగిన ప్రదేశంలో ప్యాచ్ వర్క్ కూడా చేశారని, ఇది నిజం కాదా? అని అన్నారు.

# త్వరలో డిజిటల్ మీడియా పాలసీ

**జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు, ఇళ్ల స్థలాలు : రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**



ప్రజాపక్షం/హైదరాబాద్: రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, వచ్చే మూడు నెలల్లో డిజిటల్ మీడియా పాలసీని తీసుకురానున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. జర్నలిస్టుల భద్రత విషయంలో ప్రభుత్వం రాజీ పడబోదని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు జారీ చేస్తామని, డెస్క్, ఫీల్డ్ జర్నలిస్టుల మధ్య ఎలాంటి తేడా చూపబోమని స్పష్టం చేశారు. శాసనమండలిలో బుధవారం ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు తక్కళ్లపల్లి రవీందర్ రావు, నెల్లికంటి సత్యం, సిహెచ్.నవీన్ (తీన్మార్ మల్లన్న) అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పంపిణీ అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని, న్యాయపరమైన ఇబ్బందులు లేకుండా ఈ ప్రక్రియను అమలు చేసే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నామని మంత్రి పునరుద్ఘాటించారు. గతంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పంపిణీ విషయంపై కొన్ని ఆటంకాలు ఎదురైనా, ప్రస్తుతం సానుకూల నిర్ణయం తీసుకునే దిశగా ముందుకు వెళుతున్నామని చెప్పారు. అంతకు ముందు రవీందర్ రావు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రతి నిమిషం అప్రమత్తంగా ఉంటూ, ఎప్పటికప్పుడు వార్తలు అందిస్తూ అనారోగ్యానికి గురవుతున్నారని, అలాంటి వారికి అక్రిడిటేషన్, హెల్త్ కార్డులు అందక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. జర్నలిస్టుల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, చిన్న చిన్న అనారోగ్య సమస్యలతో జర్నలిస్టులు చనిపోతున్నారని, జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు కేవలం గుర్తింపునకే పరిమితం కాకుండా, హెల్త్ కార్డులు కూడా ఇవ్వాలని నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని కోరారు. హెల్త్ కార్డులు ఇచ్చి, నెట్‌వర్క్ ఆస్పత్రులలో కార్డులు పనిచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తీన్మార్ మల్లన్న అన్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా డిజిటల్ మీడియా పాలసీని తీసుకురావాలని కోరారు.

**ఏప్రిల్ నుంచి రెండో విడత ఇండ్లు : పొంగులేటి**

వచ్చే ఏప్రిల్, మే నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. పేదవాడి ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కేవలం ఒక సారి చేసే కార్యక్రమం కాదని, ఇది ప్రతి ఏటా కొనసాగే నిరంతర శాశ్వత ప్రక్రియ అని చెప్పారు. శాసనమండలిలో బుధవారం ప్రశ్నోత్తరాల సమయంలో ఇందిరమ్మ ఇళ్ల పురోగతి, మంజూరుపై బిఆర్‌ఎస్ సభ్యులు ఎస్.మధుసూదనచారి, ఎల్.రమణ, కాంగ్రెస్ సభ్యులు అద్దంకి దయాకర్, డాక్టర్ వెంకట్ నర్సింగ్ రావు బల్మూర్ అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. మొదటి విడతలో 3,24,593 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, మిగిలిన మూడు విడతలను కూడా దశల వారీగా పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి లేవనెత్తిన అంశాలపై మంత్రి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ, కిరాయి వాహనాలు (టాటా ఏస్ వంటివి) నడుపుకునే వారిని అనర్హులుగా భావించవద్దని, ఇప్పటికే బేస్‌మెంట్‌లు కట్టుకున్న వారికి కూడా ఇందిరమ్మ ఇళ్లలో అవకాశం కల్పిస్తామని మంత్రి తెలిపారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా యూరియా

మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు



ప్రజాపక్షం/హైదరాబాద్: ప్రస్తుత యాసంగి సీజన్‌లో రైతులకు ఎరువుల కొరత లేకుండా, యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శాసనమండలిలో బుధవారం ప్రశ్నోత్తరాల సమయంలో సిపిఐ సభ్యులు నెల్లికంటి సత్యం, బిఆర్‌ఎస్ సభ్యులు తక్కెళ్ళపల్లి రవీందర్ రావు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. గత యాసంగి సీజన్‌తో పోలిస్తే ఈసారి యూరియా వినియోగం గణనీయంగా పెరిగిందని మంత్రి తెలిపారు. గత యాసంగిలో 10.24 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా విక్రయం కాగా, ఈ సీజన్‌లో మార్చి 18 నాటికే అది 10.73 లక్షల మెట్రిక్ టన్నులకు చేరిందన్నారు. అంటే గత ఏడాది కంటే దాదాపు 30 వేల టన్నులు అధికంగా రైతులకు సరఫరా చేశామని తెలిపారు. రైతులు ఎరువుల కోసం గంటల తరబడి క్యూలైన్‌లలో నిలబడే పరిస్థితిని దూరం చేసేందుకు ప్రభుత్వం ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ అద్భుత ఫలితాలిస్తోందని మంత్రి అన్నారు. ఈ విధానాన్ని అవలంభిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనని అన్నారు.



**ఎరువుల యాప్ వ్యవస్థను రద్దు చేయాలి : నెల్లికంటి సత్యం**

ఎరువుల కోసం రైతులు రాత్రింబవళ్లు పడిగాపులు కాస్తున్నారని, ఎరువుల పంపిణీలో యాప్ వ్యవస్థను రద్దు చేయాలని నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల యూరియా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. రవీందర్ రావు మాట్లాడుతూ ఇప్పుడున్నంత ఎరువుల కొరత గతంలో ఎప్పుడు రాలేదన్నారు.

## ఇరాన్‌పై, అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ 29న భారీ ర్యాలీ

వామపక్షాలు, ప్రజా సంఘాల సమావేశంలో
ప్రొఫెసర్ కోదండరామ్ అధ్యక్షతన
'యుద్ధ వ్యతిరేక కమిటీ' ఏర్పాటు



ప్రజాపక్షం/హైదరాబాద్: ఇరాన్‌పై, అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 29న హైదరాబాద్‌లోని చార్మినార్ నుండి ఎగ్జిబిషన్ గ్రౌండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించాలని 'యుద్ధ వ్యతిరేక కమిటీ' నిర్ణయించింది. 'ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ యుద్ధాన్ని ఆపాలని' డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని మఖ్దూం భవన్‌లో బుధవారం జరిగిన వామపక్షాలు, ప్రజా సంఘాల సమావేశంలో ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ అధ్యక్షతన 'యుద్ధ వ్యతిరేక కమిటీ' ఏర్పడింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె.నారాయణ, ఇస్కఫ్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ అజీజ్ పాషా, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటి.నరసింహ, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిజాం, వామపక్షాల నాయకులు డి.జి.నర్సింహరావు (సిపిఐ(ఎం), చలపతిరావు, కె.గోవర్ధన్ (సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ), కె.రమా, హన్వేష్ (సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ), విజయ్ (సిపిఐ (ఎంఎల్ న్యూడెమోక్రసీ), ఆప్ నాయకులు జావిద్ షరీఫ్, యుద్ధ వ్యతిరేక కమిటీ నాయకులు, సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్, ప్రొఫెసర్ పి.ఎల్ విశ్వేశ్వర్ రావు, షహబాజ్, హుస్సేన్, సారా మాథ్యూస్, లుబ్న సర్వత్, ఎస్.ఎ.రాహుఫ్, రవి చందర్, రజా హుస్సేన్, ప్రబోద సుమేరు, మునీర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు. పశ్చిమాసియా, మధ్య ప్రాచ్యంలో యుద్ధం వల్ల తీవ్ర స్థాయిలో ప్రాణ నష్టం, ఆస్తుల విధ్వంసం కొనసాగుతుందని, వాటి ఫలితంగా భారతదేశంలో తీవ్రమైన ఆయిల్ సంక్షోభాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. వంట గ్యాస్ ధరలు, డీజిల్, పెట్రోల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, ఇప్పటికే దేశంలోని అనేక నగరాలు పట్టణాల్లో గ్యాస్ కోసం భారీ క్యూలు ఏర్పడుతున్నాయని నాయకులు సమావేశంలో వివరించారు.

# విద్యారంగ సమస్యలపై చట్టసభల్లో మాట్లాడాలి









- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంకు ఏఐఎస్‌ఎఫ్ వినతి
- బడ్జెట్ లో 30 శాతం నిధులు ఇవ్వకుంటే అసెంబ్లీ ముట్టడిస్తాం
- ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్: రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను అసెంబ్లీలో, శాసనమండలిలో ప్రస్తావించి, రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి అధిక నిధులు కెటాయించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంకి ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలన్నారు. విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించడంతో పాటు ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు ఖాళీగా వున్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. ముఖ్యంగా ఉన్నత విద్యారంగంలో ప్రభుత్వ యూనివర్సిటీలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయనీ, యూనివర్సిటీల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కెటాయించాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలలకు శాశ్వత భవనాలు నిర్మించడంతో పాటు రూ.9,300 కోట్లు పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చిందని కానీ, ఇప్పటివరకు ఆ హామీల అమలుపై ఊసేత్తడం లేదని విమర్శించారు. విద్యార్థులకు ఇస్తామన్న ఎలక్ట్రిక్ స్కూటీలు, ల్యాప్‌టాప్‌లు, ఉచిత ఇంటర్నెట్, రూ.5 లక్షల భరోసా కార్డు ఇంకెప్పుడు ఇస్తారని, ఈ బడ్జెట్‌లో హామీల మేరకు నిధులు కేటాయించి అమలు చేయాలని, లేనిపక్షంలో ఎఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడిస్తామని మణికంఠ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ రెహమాన్, గ్యార నరేష్, హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి అనిల్, చైతన్య యాదవ్, ఓయు అధ్యక్షుడు ఉప్పల ఉదయ్ కుమార్, నాయకులు జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎసిబి వలలో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్, టీచర్



ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్/ జగిత్యాల: కరీంనగర్ అర్బన్ ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ గుండేటి రాము, అతనికి సహకరించిన టీచర్ జక్కని వేణులను మంగళవారం రాత్రి ఏసిబి అధికారులు అదుపులోకి తీసుకున్నారు. కరీంనగర్ అర్బన్ ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ గుండేటి రాము, జక్కని వేణులు గతంలో సెకండరీ గ్రేడ్ టీచర్‌లుగా కలిసి పనిచేశారు. ఆ తరువాత రాము ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్‌గా ఉద్యోగం సాధించాడు. ఉపాధ్యాయులుగా కలిసి పనిచేసినప్పటి స్నేహాన్ని ఆసరాగా తీసుకున్న రాము , జక్కని వేణు అకౌంట్ ద్వారా తన మామూళ్లు వసూలు చేసుకోవడం మొదలు పెట్టాడు. దీనికి వేణు సమ్మతించాడు. గుండేటి రాము గతంలో వేములవాడ ఎస్‌హెచ్ఒగా పనిచేస్తున్నప్పుడు బెల్లం వ్యాపారుల నుంచి ప్రతి నెల లంచం తీసుకునేవాడు. అయితే మా మూళ్లు నేరుగా తీసుకోకుండా అతని స్నేహితుడు ఒబులాపూర్‌లో ఎస్‌జిటిగా పనిచేస్తున్న జక్కని వేణు అకౌంట్‌కు యుపిఐ పేమెంట్ వేయించుకున్నారు. సమగ్రంగా విచారణ చేసిన ఏసిబి అధికారులు రాముతో పాటు అతనికి సహకరించిన టీచర్ వేణును అరెస్టు చేశారు. గుండేటి రాము ఇంట్లో సోదాలు చేయగా లెక్కలు లేని రూ.20 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గుండేటి రామును, టీచర్ జక్కని వేణులను అరెస్టు చేసి కరీంనగర్ ఎసిబి ప్రత్యేక కోర్టులో హాజరుపరిచినట్లు ఎసిబి అధికారులు వెల్లడించారు.

### గత ప్రభుత్వంలో భారంగా మారిన ఆర్‌టిసి 'మహాలక్ష్మి'తో లాభాల్లోకి

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



ప్రజాపక్షం/హైదరాబాద్ : గత ప్రభుత్వ హయాంలో భారంగా మారిన ఆర్‌టిసి ప్రస్తుత ప్రజాపాలనలో మహాలక్ష్మి పథకం వల్ల లాభాల బాట పట్టిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శాసనమండలిలో బుధవారం ప్రశ్నోత్తరాల సమయంలో ఎంఎల్‌సిలు అద్దంకి దయాకర్, సిహెచ్.నవీన్ కుమార్ అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. దాదాపు 279.97 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారని, 2024–25లో రూ. 3,866.30 కోట్లను, 2025–26లో రూ. 2,913.82 కోట్లను ప్రభుత్వం ఆర్‌టిసికి రీయింబర్స్ చేసిందని, బస్సుల్లో ఆక్యుపెన్సీ శాతం 69 నుండి 98 శాతానికి పెరిగిందన్నారు. 'మహిళలు ఉచిత ప్రయాణాన్ని వినియోగించుకుంటూ ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు. ఆటో కార్మికుల సంక్షేమానికి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది. వారి కోసం త్వరలోనే ప్రత్యేక పథకం తెస్తాం' అని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా రవాణా శాఖలో 37 ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్‌లను పూర్తిగా ప్రభుత్వ యాజమాన్యంలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొదటి దశలో15, రెండో దశలో 22 కేంద్రాలు రానున్నాయని తెలిపారు. ఈ నెల 23 నుండి వాహన్ సేవలు కూడా అందుబాటులోకి వస్తాయని మంత్రి వెల్లడించారు. పాత వాహనాలను తొలగించేందుకు పన్ను రాయితీలు, లయబిలిటీల మాఫీని అమలు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు.

### బిఆర్‌ఎస్ నిర్మించిన కలెక్టరేట్, ఎమ్మెల్యేల ఆఫీసులకు కాంగ్రెస్ బిల్లులు చెల్లిస్తుంది

2028 జూన్ నాటికి రహదారుల నిర్మాణం : వెంకట్ రెడ్డి



రాష్ట్రంలో '2028 జూన్' నాటికి రహదారుల నిర్మాణాలన్నీ పూర్తి చేస్తామని, దేశంలోనే రహదారుల అంశం ప్రస్తావనకు వస్తే తెలంగాణ రాష్ట్రం వైపు చూసేలా నిర్మిస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్మించిన కలెక్టరేట్ కార్యాలయాలు, ఎంఎల్‌ఎల క్యాంప్ ఆఫీసులకు కాంగ్రెస్ ప్రభుత్వం బకాయిలను చెల్లిస్తున్నదని, వారు చేసిన పనులకు తాము బిల్లులను చెల్లిస్తున్నామని చెప్పారు. శాసనసభలో బుధవారం ప్రశ్నోత్తరాల సమయంలో రహదారుల సమస్యలపై బిఆర్‌ఎస్ సభ్యులు తన్నీరు హరీశ్‌రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, బిజెపి సభ్యులు పాల్వాయి హరీశ్ బాబు అడిగిన ప్రశ్నకు మంత్రి వెంకట్ రెడ్డి సమాధానమిచ్చారు. తమ సాధారణ బడ్జెట్ తక్కువగా ఉన్నదని, దీనికి తోడు గత ప్రభుత్వం చేసిన అప్పుల వల్ల రూ.4,600 కోట్ల బకాయిలను కొద్ది కొద్దిగా చెల్లిస్తూ వస్తున్నామన్నారు. కొంచెం ఆలస్యమైనా సరే కానీ ఎవరూ ఊహించనంత నాణ్యమైన రోడ్లను నిర్మించి తీరుతామన్నారు. సిద్ధిపేట రింగు రోడ్డు, గజ్వేల్ రింగు రోడ్లు పూర్తి చేస్తామన్నారు. ఈ రహదారులను గత ప్రభుత్వంలో నిర్లక్ష్యం చేసినప్పటికీ తాము వాటిని పూర్తి చేస్తామన్నారు. హ్యామ్ మోడల్ గైడ్ లైన్స్‌తోనే అధునాతన రోడ్లు నిర్మిస్తున్నామని మంత్రి చెప్పారు.

### పారాక్వాట్ గడ్డి మందును తక్షణమే నిషేధించాలి

ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ డిమాండ్



రాష్ట్రంలో విచ్చలవిడిగా లభిస్తూ, వేలాది మంది ప్రాణాలను బలితీసుకుంటున్న పారాక్వాట్ గడ్డి మందును తక్షణమే నిషేధించాలని ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం శాసనమండలిలో స్పెషల్ మెన్షన్‌లో ఆయన మాట్లాడుతూ కొండగట్టు ప్రాంతానికి చెందిన వైద్యులు ఈ మందు వల్ల జరుగుతున్న అనర్థాలపై తనకు లేఖ రాశారని వెంకట్ తెలిపారు. ఈ మందు ఎంత ప్రమాదకరమంటే, దీనికి ఇప్పటివరకు ఎలాంటి విరుగుడు లేదన్నారు. ఇది సేవించిన 100 మందిలో 98 మంది మరణించే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో ఏడాదికి సుమారు 5,000 మంది ఈ మందు ప్రభావంతో ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. పారాక్వాట్ కేవలం ప్రాణాలు తీయడమే కాకుండా, వినియోగించే సమయంలోనూ తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 70కి పైగా దేశాల్లో ఈ రసాయనాన్ని నిషేధించారని, కానీ మన దేశంలో ఆన్‌లైన్ ఈకామర్స్ సైట్లలో సైతం ఇది సులభంగా దొరుకుతోందన్నారు. తెలంగాణలో పారాక్వాట్ విక్రయాలను వెంటనే అరికట్టాలని కోరారు. దేశవ్యాప్తంగా ఈ మందుపై నిషేధం విధించేలా కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు.

### అంతర్జాతీయ డ్రగ్ పెడ్లర్ 'పైలట్ రోహిత్ రెడ్డి'

తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి



ప్రజాపక్షం/హైదరాబాద్: మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి మొయినాబాద్ ఫామ్ హౌజ్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ వ్యవహారం సభ్యసమాజం తలదించుకునేలా ఉందని తాండూరు ఎంఎల్‌వ మనోహర్‌రెడ్డి అన్నారు. శాసనసభలో బుధవారం జీరో అవర్‌లో ఆయన ఈ విషయమాన్ని ప్రస్తావిస్తూ రోహిత్‌రెడ్డి డ్రగ్ వినియోగదారుడు మాత్రమే కాదని, డ్రగ్ సప్లయర్ అని అన్నారు. అంతర్జాతీయ డ్రగ్ ముఠాలతో రోహిత్‌రెడ్డికి సంబంధాలున్నాయని ఆరోపించారు. వ్యాపారవేత్త కేదార్ దుబాయ్‌లో మరణించినప్పుడు రోహిత్‌రెడ్డి కూడా అక్కడే ఉన్నారని చెప్పారు. రోహిత్ రెడ్డి వెనుక పెద్ద నాయకులు ఉన్నారని, నిష్పక్షపాతంగా విచారణ జరిపి, వాళ్లందరినీ కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### బాసర ట్రిపుల్ ఐటిలో అవినీతిపై విజిలెన్స్ ఎంక్వయిరీ జరిపించాలి

ముథోల్ ఎమ్మెల్యే రామారావు పవార్



బాసర ట్రిపుల్ ఐటిలో 2014 నుండి 2025 వరకు కాలేజికి మంజూరు చేసిన నిధులు, ఖర్చులతో పాటు కాంట్రాక్టర్లపై విజిలెన్స్ ఎంక్వయిరీ చేయించాలని ముథోల్ ఎంఎల్‌ఎ రామారావు పవార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శాసనసభలో బుధవారం జీరో అవర్‌లో ఆయన ఈ విషయాన్ని ప్రసావిస్తూ కాలేజీలో మెడికల్ సదుపాయాలు సరిగా లేకపోవడంతోనే తేజస్వి అనే విద్యార్థిని ఈ నెల 16వ తేదీన మరణించిందన్నారు. ట్రిపుల్ ఐటిలో ఆసుపత్రితో పాటు అనేక సమస్యలు విద్యార్థులను వేధిస్తున్నాయని తెలిపారు. గత ఆరేళ్లగా విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు కూడా మంజూరు చేయడం లేదని, ఫలితంగా అనేక మంది విద్యార్థులు పరీక్షల్లో ఫెయిల్ అవుతున్నారని చెప్పారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ట్రిపుల్ ఐటిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని రామారావు కోరారు.

### బిసిల ఆత్మగౌరవ భవనాలకు నిధులు మంజూరు చేయండి

గంగుల కమలాకర్



బిసిల ఆత్మగౌరవ భవనాలకు నిధులు మంజూరు చేయాలని బిఆర్‌ఎస్ కరీంనగర్ ఎంఎల్‌ఎ గంగుల కమలాకర్ ప్రభుత్వాన్ని కోరారు. శాసనసభలో బుధవారం జీరో అవర్‌లో ఆయన మాట్లాడుతూ గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం బిసిల ఆత్మగౌరవ భవనాల కోసం నియోపోలీస్ ప్రాంతంలో 89 ఎకరాలు కేటాయించి, ప్రభుత్వమే ఆ భవనాలను నిర్మించి ఇస్తామని చెప్పిందని గుర్తు చేశారు. కానీ, ప్రస్తుత ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో ఆ భూములు కనుమరుగయ్యే పరిస్థితి ఉందని, నిధులు మంజూరు చేస్తే కనీసం వాటికి కాంపౌండ్ వాల్ అయిన కట్టుకుంటారని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

### ఉపాధి సృష్టి కోసం తక్షణ చర్యలు చేపట్టాలి

యువత కోసం ప్రత్యేక ఉద్యోగ పథకాలు ప్రవేశపెట్టాలి

ఎఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డా. సయ్యద్ వాలి ఉల్లా ఖాద్రి, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కె.ధర్మేంద్ర

ప్రజాపక్షం/హైదరాబాద్: దేశంలో నిరుద్యోగం రోజురోజుకీ పెరుగుతున్నప్పటికీ, యువత ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి కాంక్రీట్ చర్యలు తీసుకోవడం లేదని ఎఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డా. సయ్యద్ వాలి ఉల్లా ఖాద్రి, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర పేర్కొన్నారు. ఇటీవల సర్వే వివరాల ప్రకారం భారతదేశంలో నిరుద్యోగం నాలుగు నెలల గరిష్ట స్థాయికి చేరుకుందని వివరించారు. 15 నుండి 29 సంవత్సరాల వయస్సు గల యువతలో నిరుద్యోగం ఫిబ్రవరిలో 14.8 శాతానికి పెరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా నిరుద్యోగం నాలుగు నెలల గరిష్ట స్థాయికి చేరుకోవడం తీవ్ర ఆందోళనకరమని పేర్కొన్నారు. గ్రామీణ యువతతో పాటు కార్మికుల జీవనోపాధి మరింత క్షీణిస్తున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉపాధి సృష్టిపై పూర్తిగా నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. ఉద్యోగాల కల్పనపై దృష్టి పెట్టాల్సిన సమయంలో, ప్రభుత్వం దృష్టి మళ్లిస్తూ ప్రపంచ వ్యాప్తంగా యుద్ధ వాతావరణానికి పరోక్ష మద్దతు ఇస్తోందని, దీని ప్రభావం భారత ఆర్థిక వ్యవస్థపై పడుతోందని అన్నారు. అంతర్జాతీయ ఉద్రిక్తతల కారణంగా గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతున్నాయని, దీని వల్ల సామాన్య ప్రజల జీవన వ్యయం పెరిగి భారంగా మారుతోందని తెలిపారు. నిరుద్యోగ సమస్యను ప్రభుత్వం పట్టించుకోకపోతే భవిష్యత్తులో తీవ్రమైన సామాజిక, ఆర్థిక పరిణామాలు చోటుచేసుకుంటాయని హెచ్చరించారు. దేశ యువత ఐక్యంగా నిలబడి నిరుద్యోగం, ప్రజావ్యతిరేక విధానాలపై గళం విప్పాలని పిలుపునిచ్చారు.

# రూ.1,000 ఇపిఎఫ్ పెన్షన్ 'ఒక జోక్'

### పార్లమెంటరీ ప్యానెల్ నివేదిక తర్వాత తక్షణ చర్యలు
### కాంగ్రెస్ డిమాండ్

**న్యూఢిల్లీ :** ఉద్యోగుల పింఛన్ పథకం1995 కింద నెలకు రూ.1000 కనీస పెన్షన్‌పై తక్షణ సమీక్ష జరపాలని పార్లమెంటరీ ప్యానెల్ సిఫార్సు చేసిన నేపథ్యంలో ఈ సమస్యకు పరిష్కారం కోసం ప్రభుత్వం కచ్చితమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తూ ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించింది. కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి ఇన్‌చార్జి కమ్యునికేషన్స్ జైరాం రమేశ్ మాట్లాడుతూ దాదాపు 12 ఏళ్ల పాలనలో మోదీ ప్రభుత్వం అనేక సామాజిక భద్రతా పథకాలను క్రమంగా బలహీనపరుస్తున్నదని, ఉద్దేశపూర్వకంగానే వాటిని దెబ్బతీస్తున్నదని ఆరోపించారు. పెరిగిపోతున్న ద్రవ్యోల్బణం ఉన్నప్పటికీ పెన్షన్ వంటి ప్రాథమిక సౌకర్యం కూడా చాలాకాలంగా దాదాపు మారకుండా ఉందని బుధవారం ఆయన తన హిందీ 'ఎక్స్' పోస్ట్‌లో చెప్పారు. ఇది సమాజంలో అత్యంత బలహీనవర్గాలుగా పరిగణించబడే వృద్ధులు, ఆర్థికంగా వెనకబడిన పెన్షనర్లపై నేరుగా ప్రభావం చూపిందన్నారు. ద్రవ్యోల్బణం తీవ్ర స్థాయికి చేరుకున్న ప్రస్తుత కాలంలో ప్రభుత్వం అనుసరిస్తున్న పేలవమైన విధానాల ఫలితంగా ఆరోగ్య సంరక్షణ ఖర్చులు, నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటాయన్నారు. దీంతో రూ.1,000 కనీస ఎంప్లాయిమెంట్ ప్రావిడెంట్ ఫండ్ (ఇపిఎఫ్) పెన్షన్ 'ఒక జోక్'గా మారింది అని రమేష్ ధ్వజమెత్తారు. 1995 ఎంప్లాయిస్ పెన్షన్ కింద అందించే రూ.1,000 పింఛన్ ప్రస్తుత పరిస్థితులలో అది ఏమాత్రం సరిపోదని పార్లమెంట్ స్థాయీ కమిటీ తన నివేదికలో స్పష్టంగా పేర్కొన్నదని కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి జైరాం రమేశ్ ఎత్తి చూపారు. జీవనోపాధికి, గౌరవప్రదంగా ఉండే కనీస వేతనాన్ని పెంచాలని కమిటీ సిఫార్సు చేసిందని ఆయన తెలియజేశారు. ఇది లక్షలాది మంది పదవీవిరమణ పొందిన కార్మికుల సామాజిక భద్రత జీవన విధానానికి సంబంధించిన సమస్య అని, బిజెపి లోక్‌సభ ఎంపి అధ్యక్షతన ఏర్పాటైన కార్మిక టెక్స్‌టైల్స్, నైపుణ్యాభివృద్ధి స్టాండింగ్ కమిటీ నివేదిక తర్వాత ప్రభుత్వం మేల్కొని ఈ విషయంపై కఠిన చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నామని జైరాం రమేశ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

కార్మిక, టెక్స్‌టైల్, నైపుణ్యాభివృద్ధి వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖ తన 'గ్రాంట్ల కోసం డిమాండ్లు' (202627)అనే అంశంపై 15 వ నివేదికలో 1995 ఉద్యోగుల నెలసరి పెన్షన్ పథకం కింద ఉన్న రూ.1,000 కనీస పింఛన్‌ను పెంచేందుకు తక్షణమే, సమగ్రంగా సమీక్ష జరపాలని సిఫార్సు చేసింది. పెన్షనర్ల డిమాండ్ల దృష్ట్యా ఇది ప్రాధాన్యతను సంతరించుకుంటుందని, అయితే రూ.1,000 కనీస పెన్షన్ ఏమాత్రం సరిపోదు కాబట్టి పింఛన్‌ను నెలకు రూ.7,500కు పెంచాలనేది పెన్షనర్లు లేవనెత్తుతున్న డిమాండ్‌గా తెలిపింది. రిటైర్మెంట్ నిధి సంస్థ ఇపిఎఫ్‌ఒ ఆధ్వర్యంలో నడుస్తున్న ఉద్యోగుల పింఛన్ పథకం 1995 (ఇపిఎస్95) కింద పింఛన్‌దారులు కూడా కనీస నెలసరి పింఛన్‌ను రూ.7,500కు పెంచాలని కోరుతూ మార్చి 9నుంచి జంతర్‌మంతర్ వద్ద మూడు రోజుల నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. జీవనవ్యయం నానాటికీ పెరుగుతున్నప్పటికీ 1995 ఉద్యోగుల పింఛన్ పథకం కింద నెలకు రూ.1,000 కనీస పింఛన్ చాలా కాలంగా మారకుండా అలాగే ఉందని కమిటీ గమనించింది. ముఖ్యంగా వృద్ధులు, ఆర్థికంగా వెనకబడిన లబ్ధిదారులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను పరిగణనలోనికి తీసుకుని, కనీస పింఛన్‌ను పెంచాలని కోరుతూ పెన్షన్‌దారుల నుంచి అనేక విజ్ఞప్తులు అందుతున్నట్లు కమిటీ గమనించింది. అందువల్ల, ఉద్యోగుల పింఛన్ పథకం1995 కింద కనీస పింఛన్‌ను మరింత వాస్తవికమైన, గౌరవప్రదమైన స్థాయికి పెంచే ఉద్దేశంతో మంత్రిత్వ శాఖ ఆ పథకంపై తక్షణ, సమగ్ర సమీక్షను చేపట్టాలని కమిటీ సిఫార్సు చేస్తోంది.

### ముంబయిలోని ముంద్రా పోర్టుకు చేరుకున్న...
# 80,866 టన్నుల ముడిచమురు నౌక 'జగ్‌లాడ్కీ'

### దీంతో, నాలుగుకు చేరిన ఘర్షణ ప్రభావిత ప్రాంతం గుండా ప్రయాణించిన ఓడల సంఖ్య

**న్యూఢిల్లీ :** టెర్మినల్‌పై దాడి జరిగినప్పటికీ భారత జెండా కలిగిన ముడిచమురు నౌక 'జగ్ లాడ్కీ' బుధవారం ముంబయిలోని ముంద్రా పోర్టుకు చేరుకుంది. ఇరాన్ యుద్ధం వేళ యుఎఇలోని ఫ్యుజైరా నుంచి జగ్‌లాడ్కీ సురక్షితంగా ప్రయాణించి ముంద్రా పోర్టుకు చేరుకుంది.
దీంతో ఈ ఘర్షణ ప్రభావిత ప్రాంతం గుండా ప్రయాణించిన ఓడల సంఖ్య 4కు చేరింది. షిప్పింగ్ వర్గాల సమాచారం ప్రకారం.. జగ్‌లాడ్కీ ముడిచమురు నౌక 80,866 టన్నుల క్రూడ్ ఆయిల్‌తో ఫ్యుజైరా నుంచి బయల్దేరి సురక్షిత ప్రయాణం కొనసాగించడం ద్వారా ముంబయి పోర్ట్‌కు చేరుకుంది. భారతదేశపు కీలక ఇంధన మార్గాలను పరిరక్షించడంలో అదానీకి చెందిన ముంద్రా పోర్టు నౌకకు సురక్షితంగా లంగరు వేయడంతోపాటు, సముద్ర సమన్వయాన్ని అందించినట్లు వారు తెలిపారు. యుద్ధ ప్రాంతం నుంచి అదానీ గ్రూప్‌కు చెందిన ముంద్రా పోర్టుకు చేరుకున్న రెండవ నౌక జగ్ లాడ్కీ. అంతకుముందు సోమవారం నాడు ఎల్‌పిజి ట్యాంకర్ శివాలిక్ ఈ ఓడరేవుకు చేరుకుంది. ఓడలో ఉన్న 22మంది భారతీయ నావికులు అందరూ క్షేమంగా ఉన్నట్లు సమాచారం. ఇరాన్‌పై అమెరికాఇజ్రాయెల్ దాడుల తర్వాత పశ్చిమాసియాలో యుద్ధ ం చెలరేగినప్పుడు వాస్తవానికి దక్షిణ హోర్ముజ్‌లో 28భారత జెండా నౌకలు ఉండేవి. వీటిలో 24నౌకలు జలసంధికి పశ్చిమవైపున, 4 నౌకలు అవతలివైపునా ఉన్నాయి. గతవారంలో ఇరువైపుల నుంచి రెండేసి నౌకలు సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నాయి. ఎల్‌పిజి కేరియర్ శివాలిక్ సోమవారం ముంద్రాకు చేరుకోగా, ఎల్‌పిజి ట్యాంకర్ నందాదేవి మంగళవారం తెల్లవారుజామున గుజరాత్‌లోని కాండ్లా ఓడరేవుకు చేరుకుంది.
ఈ రెండు నౌకలు దేశంలో ఒక రోజు వంట గ్యాస్ అవసరానికి సమానమైన సుమారు 92,712 టన్నుల ఎల్‌పిజిని తీసుకువచ్చాయి. రెండు ఎల్‌పిజి నౌకలు మార్చి 13న వాటి ప్రయాణాన్ని ప్రారంభించగా, మార్చి 14 తెల్లవారుజామున హోర్ముజ్ జలసంధిని దాటాయి. ఒమన్ నుంచి ఆఫ్రికాకు గ్యాసోలిన్‌ను తీసుకువెళుతున్న 'జగ్‌ప్రకాష్' అనే మరో ట్యాంకర్ అంతకుముందే జలసంధిని సురక్షితంగా దాటి టాంజానియా మార్గం వైపు వెళ్తోంది. దీంతో యుద్ధ ప్రాంతం గుండా సురక్షితంగా ప్రయాణించిన భారతీయ జెండా కలిగిన నౌకల సంఖ్య నాలుగుకు చేరింది. భారత జెండా కలిగిన 24 నౌకలలో, 22 నౌకలు 611మంది నావికులతో జలసంధికి పశ్చిమవైపున ఉండగా, రెండు తూర్పు వైపున ఉన్నాయి. హోర్ముజ్ జలసంధికి పశ్చిమవైపున మిగిలి ఉన్న 22 భారత జెండా నౌకలలో 6 ఎల్‌పిజి రవాణా నౌకలు, ఒకటి ద్రవీకృత సహజ వాయువు (ఎల్‌ఎన్‌జి) ట్యాంకర్ , నాలుగు ముడి చమురు ట్యాంకర్లు, ఒకటి రసాయనిక ఉత్పత్తులను రవాణా చేస్తున్నది కాగా, మూడు కంటైనర్ ఓడలు, రెండు బల్క్ క్యారియర్స్ ఉన్నాయి. అదనంగా ఒక నౌక డ్రెడ్జర్, మరొకటి సరుకులేకుండా ఖాళీగా ఉంది.
మూడు సాధారణ నిర్వహణ పనుల కోసం డ్రైడాక్‌లో ఉన్నాయి. భారతదేశం తన ముడి చమురులో సుమారు 88శాతం, సహజ వాయువు 50శాతం, ఎల్‌పిజి 60శాతం దిగుమతులను చేసుకుంటోంది. యుద్ధం ప్రారంభం కావడానికి ముందు భారతదేశం దిగుమతి చేసుకున్న ముడి చమురులో సగానికి పైగా సౌదీ అరేబియా, ఇరాక్, యుఎఇ వంటి దేశాల నుంచి వచ్చేది. ఈ దేశాలు రవాణా కోసం ఈ జలసంధిని ఉపయోగిస్తాయి.

## 28, 29న కూడా పార్లమెంట్

**న్యూఢిల్లీ :** వచ్చేవారం వారాంత కూడా పార్లమెంట్ సమావేశాలు జరగనున్నాయి. ఈనెల 19, 20 తేదీల్లో సెలువు దినాలు కావడంతో వాటికి ప్రత్యామ్నాయంగా పార్లమెంటు వచ్చే వారాంతంలో సమావేశం కానుంది. అయితే గురు, శుక్రవారాల్లో సభ సమావేశం కాదని సభాధ్యక్షుడు బుధవారం లోక్‌సభకు తెలియజేశారు. గురువారం ఉగాది పండుగ జరుపుకోనుండగా, శుక్రవారం ఈద్ పండుగ సెలవు దినంగా ప్రభుత్వం ప్రకటించింది. చంద్ర దర్శనాన్ని బట్టి, ఈద్ పండుగ శుక్రవారం లేదా శనివారం నాడు జరుపుకునే అవకాశం ఉంది. 19, 20 తేదీలలో చర్చకు రావలసి ఉన్న వివిధ మంత్రిత్వ శాఖలకు సంబంధించిన ప్రశ్నలు సోమవారం నాడు లోక్‌సభలో ప్రస్తావించబడతాయి. వరుస సెలవుల దృష్ట్యా, సభ వచ్చే శనివారం, ఆదివారాలైన మార్చి 28, 29 తేదీలలో పనిచేయనుంది. అయితే, ఆ రోజుల్లో ఎటువంటి ప్రశ్నలూ చర్చకు తీసుకోబడవు. రాజ్యసభలో కూడా ఇలాంటి ప్రకటన చేశారు. గత సందర్భాలలో కూడా సభ వారాంతాల్లో పనిచేసిన దాఖలాలు ఉన్నాయి. ఇటీవలే, కేంద్ర బడ్జెట్ సమర్పణ నిమిత్తం పార్లమెంటు ఫిబ్రవరి 1వ తేదీన, అంటే ఒక ఆదివారం నాడు సమావేశమైంది.

## జమిలీ ఎన్నికలు పార్లమెంటరీ కమిటీ గడువు పొడిగింపు

**న్యూఢిల్లీ :** లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఉద్దేశించిన బిల్లులను పరిశీలిస్తున్న పార్లమెంటరీ కమిటీ గడువు వర్షాకాల సమావేశాల వరకు లోక్‌సభ బుధవారం పొడిగించింది. లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఉద్దేశించిన బిల్లులను పరిశీలిస్తున్న పార్లమెంట్ సంయుక్త కమిటీ చైర్మన్ పి.పి. చౌదరి, గడువును పొడిగించాలని కోరుతూ ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు, 2024, కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు, 2024పై ఏర్పాటైన సంయుక్త కమిటీ పదవీకాలాన్ని 2026 వర్షాకాల సమావేశాల చివరి వారం మొదటి రోజు వరకు పొడిగించాలని ఆయన కోరారు.
లోక్‌సభ ఈ తీర్మానాన్ని మూజువాణి ఓటుతో ఆమోదించింది. డిసెంబర్ 2024లో ఏర్పాటైనప్పటి నుండి ఈ కమిటీ రాజ్యాంగ నిపుణులు, ఆర్థికవేత్తలు, లా కమిషన్ సభ్యులు, గులాం నబీ ఆజాద్ సహా పలువురు రాజకీయ నాయకులతో సమావేశమైంది. ఈ బిల్లులను డిసెంబర్ 17, 2024న లోక్‌సభలో ప్రవేశపెట్టి, తదుపరి పరిశీలన కోసం సంయుక్త కమిటీకి పంపారు. 39 మంది సభ్యులు గల ఈ బహుళ పార్టీల కమిటీ తన మొదటి సమావేశాన్ని జనవరి 8, 2025న నిర్వహించింది. ఐఎంఎఫ్ మాజీ మొదటి డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గీతా గోపీనాథ్ కూడా ఈ కమిటీ ముందు హాజరయ్యారు. భారత మాజీ ప్రధాన న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, యు.యు. లలిత్, డి.వై. చంద్రచూడ్ జె.ఎస్. ఖేహర్ కూడా ఈ కమిటీ ముందు హాజరయ్యారు.

## 2018 నుంచి లేటరల్ ఎంట్రీ ద్వారా 63 నియామకాలు

**న్యూఢిల్లీ :** వివిధ ప్రభుత్వ శాఖలలో 2018 నుంచి లేటరల్ ఎంట్రీ ద్వారా 63 నియామకాలు జరిగాయని బుధవారం లోక్‌సభకు ప్రభుత్వం తెలిపింది. ప్రభుత్వ శాఖలలో ప్రైవేట్ రంగంతో సహా నిపుణులను నియమించడాన్నే లాటరల్ ఎంట్రీ అంటారు. '2018 నుంచి ఇప్పటివరకు వివిధ ప్రభుత్వ శాఖలలో లాటరల్ ఎంట్రీ ద్వారా జాయింట్ సెక్రటరీ/డైరెక్టర్/డిప్యూటీ సెక్రటరీ స్థాయిలలో కాంట్రాక్ట్/డిప్యుటేషన్ పద్ధతిలో 63 నియామకాలు జరిగాయి' అని కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ లోక్‌సభలో ఒక లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు. ఈ మొత్తం నియామకాలలో 2019లో ఎనిమిది, 2021లో 30, 2023లో 25 జరిగాయి. ఆయా రంగాలలో వారికున్న ప్రత్యేక పరిజ్ఞానం, నైపుణ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్దిష్ట బాధ్యతల కోసం ఈ నియామకాలు జరిగాయని సింగ్ తెలిపారు.
ఈ నియామకాలన్నీ ఒకే పోస్ట్ కేడర్‌కు చెందినవి కావడం వల్ల, పిజిఐఎంఇఆర్ చండీగఢ్ వర్సెస్ ఫ్యాకల్టీ అసోసియేషన్ అండ్ అదర్స్ కేసులో సుప్రీంకోర్టు తీర్పు దృష్ట్యా, నియమితులైన అధికారుల కేటగిరీ వారీ డేటాను నిర్వహించలేదని మంత్రి తెలిపారు.
లేటరల్ ఎంట్రీ ప్రక్రియ కింద నియమితులైన షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, మైనారిటీ వర్గాలకు చెందిన వ్యక్తుల సంఖ్య వివరాలను కోరిన ప్రశ్నకు సింగ్ సమాధానమిచ్చారు.

# ఢిల్లీ, ఇండోర్‌లో అగ్నిప్రమాదాలు

### మొత్తం 17మంది మత్యువాత
### మృతులంతా ఒకే కుటుంబాలకు చెందినవారు




**న్యూఢిల్లీ/ ఇండోర్ :** ఢిల్లీ, మహారాష్ట్రలో విషాద ఘటనలు చోటుచేసుకున్నాయి. బహుళ అంతస్థుల భవనాల్లో భారీ అగ్నిప్రమాదాలు సంభవించాయి. ఈ ఘటనల్లో మొత్తం 17మంది ప్రాణాలు కోల్పోయారు. నైరుతి ఢిల్లీలోని పాలెం ప్రాంతంలో ఉన్న బహుళ అంతస్థుల నివాస భవనంలో బుధవారం ఉదయం పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. ఈ ప్రమాదంలో 70 ఏళ్ల వృద్ధురాలు, ఆమె మనుమరాళ్లు, మూడేళ్ల చిన్నారి సహా ఓ కుటుంబానికి చెందిన 9 మంది మృత్యువాత పడినట్లు అధికారులు తెలిపారు. మరో ముగ్గురు గాయపడ్డారు. అందులో ఇద్దరు మంటలను నుంచి తప్పించుకునే క్రమంలో పాలం మెట్రో స్టేషన్ సమీపంలోని రామ్ చౌక్ మార్కెట్ వద్ద భవనం నుంచి దూకినట్లు అధికారులు వెల్లడించారు. ఈ భవనం బేస్‌మెంట్, గ్రౌండ్, మొదటి అంతస్తులలో వస్త్రాలు, సౌందర్య సాధనాల షోరూమ్ నడుస్తోంది. కాగా, భవన యజమాని రాజేందర్ కశ్యప్ తన కుటుంబంతో కలిసి రెండవ, మూడవ అంతస్తులలో నివసించేవారు. అగ్నిప్రమాదం మొదట మొదటి అంతస్తులో చెలరేగిందని, అయితే దుకాణంలో ఉన్న పెర్ఫ్యూమ్‌లు, ఇతర సౌందర్య ఉత్పత్తులు అత్యంత త్వరగా మంటలను వ్యాపింపజేసే స్వభావం కలిగి ఉండటంతో, మంటలు వేగంగా విస్తరించాయని ఇరుగుపొరుగు వారు తెలిపారు.
స్థానిక మార్కెట్ సంఘం అధ్యక్షుడైన రాజేందర్, తన భార్య, ఐదుగురు కుమారులు, ఒక కుమార్తె, నలుగురు కోడళ్లు, ఏడుగురు మనవళ్లతో కలిసి ఈ భవనంలో నివసించేవారు. ఘటన జరిగిన సమయంలో కుటుంబ సభ్యులలో చాలామంది ఇంట్లో లేకపోవడంతో మృతుల సంఖ్య చాలా మేరకు తగ్గింది. రాజేందర్ కశ్యప్ గోవాలో ఉండగా, ఆయన కుమారులలో ఒకరు తన కుటుంబంతో కలిసి విహార యాత్రకు వెళ్లారని అధికారులు తెలిపారు. ఈ అగ్నిప్రమాదంలో రాజేందర్ భార్య లాడో (70), ఆమె కుమారులు ప్రవేశ్ (33), కమల్ (39), కమల్ భార్య ఆషు (35), వారి ముగ్గురు కుమార్తెలు (వయసులు 15, 6, 3) మరణించారు. లాడో కుమార్తె హిమాన్షి (22), కోడలు దీపిక (28) కూడా ఈ అగ్నిప్రమాదంలో మరణించారని పోలీసులు తెలిపారు. ఈ అగ్నిప్రమాదానికి సంబంధించిన సమాచారం ఉదయం 7:04 గంటలకు పాలం విలేజ్ పోలీస్ స్టేషన్‌కు అందగా, వెంటనే పోలీసు బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. భారీ అగ్నిమాపక, సహాయక చర్యల్లో భాగంగా, పోలీసులు, బిఎస్ఇఎస్, వైమానిక దళ పోలీసులు, ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బందితో పాటు సుమారు 30 అగ్నిమాపక వాహనాలు, 11 అంబులెన్సులను రంగంలోకి దించారు. అగ్నిప్రమాదానికి ఖచ్చితమైన కారణం తెలియరాలేదని పోలీసులు తెలిపారు.
**ఇండోర్‌లో..** మరో ఘటనలో మధ్యప్రదేశ్‌లో ఇండోర్‌లో ఓ భవనం వెలుపల ఉన్న ఎలక్ట్రానిక్ వెహికిల్ చార్జింగ్ పాయింట్ వద్ద పేలుడు సంభవించడంతో మంటలు భవనాన్ని చుట్టుముట్టాయి. ఈ ముదుంతస్థుల భవనంలో నివసిస్తున్న ఒకే కేటుంబానికి చెందిన 8మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు, ముగ్గురు మహిళలు ఉన్నారన్నారు. ఈ ఘటన పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన మధ్యప్రదేశ్ ప్రభుత్వం, నిపుణుల కమిటీ ద్వారా దీనిపై సమగ్ర విచారణ జరిపిస్తామని, అలాగే ఇవి చార్జింగ్‌కు సంబంధించి ఒక ప్రామాణిక నిర్వహణ విధానాన్ని (ఎస్‌ఒపి) రూపొందిస్తామని ప్రకటించింది. ఈ దుర్ఘటన పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.2లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50,000 చొప్పున ఎక్స్‌గ్రేషియా (ఆర్థిక సహాయం) ప్రకటించారు. బ్రిజేష్వరి అనెక్స్ కాలనీలోని ఆ ఇంట్లో తెల్లవారుజామున 3:30 నుండి 4:30 గంటల మధ్య మంటలు చెలరేగాయని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కుందన్ మండలోయ్ పిటిఐ వార్తా సంస్థకు తెలిపారు. ఆ మూడు అంతస్తుల ఇంటి వెలుపల ఒక కారు ఛార్జింగ్ అవుతోంది. ఛార్జింగ్ పాయింట్ వద్ద పేలుడు సంభవించింది, ఆ తర్వాత కారులో చెలరేగిన మంటలు ఇంటిని చుట్టుముట్టాయి అని పోలీస్ కమిషనర్ సంతోష్ కుమార్ సింగ్ తెలిపారు. ఆ ఇంటి తలుపులకు ఎలక్ట్రానిక్ తాళాలు అమర్చి ఉండటంతో, వాటిని పగులగొట్టి లోపలికి వెళ్లడం పోలీసులకు కష్టంగా మారిందని ఆయన చెప్పారు. ఇంటి లోపల ఉన్న వంట గ్యాస్ సిలిండర్లు కూడా పేలిపోవడంతో మంటల తీవ్రత మరింత పెరిగిందని సింగ్ పేర్కొన్నారు.
మృతులను తన్మయ్ (6), రాశి సేథియా (12), సిమ్రాన్ (30), టిను (35), సుమన్ సేథియా (60), విజయ్ సేథియా (65), చోటు సేథియా (22), మనోజ్ (65)గా గుర్తించినట్లు ఆయన చెప్పారు. ఈ ఘటన అత్యంత హృదయ విదారకమని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ అన్నారు. ఆయన మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించడంతో పాటు, గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



## తమిళనాడులో ఐదు స్థానాల్లో సిపిఐ పోటీ

### డిఎంకె అధినేత, సిఎం స్టాలిన్ విజ్ఞప్తి మేరకు అంగీకరించాం
### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వీరపాండియన్ వెల్లడి

చెన్నై : తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల వేళ అధికార డిఎంకె పార్టీ బుధవారం తన మిత్రపక్షమైన సిపిఐకి ఐదు స్థానాలను కేటాయించింది. తద్వారా ఇరు పార్టీల మధ్య పలు దఫాలుగా జరిగిన చర్చలకు తెరపడింది. బుధవారం చెన్నైలోని పార్టీ ప్రధాన కార్యాలయం 'అన్నా అరివాలయం'లో జరిగిన చర్చల అనంతరం, భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఐదు అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయాలని నిర్ణయించినట్లు డిఎంకె బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. టిఆర్ బాలు నేతృత్వంలోని సీట్ల పంపకం కమిటీతో జరిగిన చర్చల సందర్భంగా కూటమిలో కొత్త పార్టీలు చేరడం దృష్ట్యా తాము తక్కువ సంఖ్యలో సీట్లలో పోటీ చేయాలని డిఎంకె తమను కోరిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎం. వీరపాండియన్ తెలిపారు. 'వారు మమ్మల్ని సహకరించమని కోరారు... మొత్తం సీట్ల సంఖ్య విషయంలో డిఎంకె అధినేత ( స్టాలిన్) కూడా మా సహకారాన్ని అభ్యర్థించారు' అని ఐదు సీట్లలో పోటీ చేయడానికి అంగీకరించడం వెనుక గల కారణాలను వివరిస్తూ ఆయన పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో బిజెపి, దాని కూటమిని ఓడించడమే సిపిఐ ప్రధాన లక్ష్యమన్నారు. గతంలో కంటే మరింత ఐకమత్యంతో నిలబడి, మన ప్రత్యర్థులను ఓడించాలే సిఎం స్టాలిన్‌తో చర్చలు జరిపామని అని వీరపాండియన్ స్పష్టం చేశారు. 2021 ఎన్నికల్లో సిపిఐ ఆరు స్థానాల్లో పోటీ చేసి రెండింటిలో విజయం సాధించింది. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23న జరగనున్నాయి.



## ట్రక్కు, బస్సు బాడీ తయారీదారుల సమస్యలు పరిష్కరించండి

### మంత్రి నితిన్ గడ్కరీకి రాహుల్, ప్రియాంకా గాంధీ విజ్ఞప్తి

**న్యూఢిల్లీ :** చిన్న ట్రక్కు, బస్సు బాడీ తయారీదారుల సమస్యలను పరిష్కరించాలని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ఎంపి ప్రియాంకా గాంధీ కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి విజ్ఞప్తి చేశారు. రాజస్థాన్‌కు చెందిన చిన్న ట్రక్కు, బస్సు బాడీ తయారీదారుల ప్రతినిధి బృందంతో కలిసి వారు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. మంత్రిని కలవడానికి ముందు ఈ ప్రతినిధి బృందం రాహుల్ గాంధీని కలిసి, ప్రభుత్వ కొత్త ప్రమాణాలు, అధిక రుసుముల వల్ల అనేక చిన్న తయారీదారులు వ్యాపారం నుండి వైదొలగాల్సి వస్తుందని, తద్వారా లక్షలాది కుటుంబాల జీవనోపాధికి ముప్పు వాటిల్లుతుందని ఆరోపించింది. గడ్కరీతో సమావేశం అనంతరం ప్రియాంక గాంధీ విలేకరులతో మాట్లాడుతూ 'లైసెన్సులు పొందడానికి ట్రక్కు, బస్సు బాడీ తయారీదారులు భారీ ఖర్చులు భరించాల్సి వస్తోందని, ఈ ప్రక్రియ కూడా చాలా సమయం తీసుకుంటోందని చెప్పామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని గడ్కరీ తమకు తమకు హామీ ఇచ్చారు' అని తెలిపారు.

# రాజకీయాల్లో విరమణ అంటూ ఉండదు

### ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

**న్యూఢిల్లీ :** రాజకీయాల్లో విరమణ అంటూ ఏమి ఉండదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. రాజ్యసభలో పదవీకాలం ముగిసిన సభ్యులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో ప్రసంగించిన మోదీ, పదవీవిరమణ చేసిన సభ్యులు సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. సభ నుంచి వెళ్లేవారు కొత్తగా వచ్చేవారికి స్ఫూర్తిగా నిలుస్తారని పేర్కొన్నారు. సభలో చర్చలు జరిగేటప్పుడు ఎన్నో రకాలు వాదనలు జరుగుతాయన్న మోదీ, ప్రజా ప్రయోజనాల పరిరక్షణే వాటి అంతిమ లక్ష్యమన్నారు. హెచ్‌డి దేవెగౌడ, మల్లిఖార్జున ఖర్గే, శరద్ పవార్ వంటి సీనియర్ నాయకుల నుంచి కొత్తగా ఎన్నికైన ఎంపిలు పాఠాలు నేర్చుకోవాలని ప్రధాని మోదీ సూచించారు. వీరంతా తమ జీవితంలో సగానికి పైగా పార్లమెంటరీ సేవలోనే గడిపారని గుర్తు చేశారు. రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్‌కు వీడ్కోలు తెలిపారు. సౌమ్యుడు, మృదుభాషి అయినా కఠిన నిర్ణయాలు తీసుకునే వ్యక్తిగా ఆయనను ప్రశంసించారు.
**ప్రేమ మాతో... పెళ్లి మోదీతోనా? : ఖర్గే**
మరోవైపు రాజ్యసభలో ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో ప్రసంగించిన కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లిఖార్జున ఖర్గే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాజకీయాలు, ప్రజా జీవితంలో ఉన్నవారు దేశానికి సేవ చేయాలనే తపనతో అలసిపోకుండా, పదవీ విరమణ చేయకుండా ఉంటారన్నారు. ఈ క్రమంలోనే మాజీ ప్రధాని హెచ్‌డి దేవెగౌడతో తనకు 54 ఏళ్లకు పైగా ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.
'రాజకీయాల్లో, ప్రజా జీవితంలో ఉన్నవారు దేశానికి సేవ చేయాలనే తపనతో అలసిపోరు, విరమించుకోరు. నాకు దేవెగౌడ 54 ఏళ్ల ముందు నుంచి తెలుసు. నేను ఆయనతో చాలా కాలం పనిచేశాను. ఆ తర్వాత ఏమైందో నాకు తెలియదు. ఆయన మమ్మల్ని ప్రేమించి, మోదీని పెళ్లి చేసుకున్నారు' అంటూ చమత్కరించారు.

మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ :: సరూర్‌నగర్ సర్కిల్-12
NIT No. 35/EE12/SRNR/MMC/2025-26 తేదీ: 17.03.2026
పని పేరు: కొరకు (1) పనుల సంఖ్య ''సరఫరా మరియు ఎలివేటర్ స్థాపన, అంచనా మొత్తం: రూ.15.80 లక్షలు, బిడ్ల స్వీకరణకు చివరి తేదీ & సమయం: 25.03.2026 @ 03.10 పి.ఎం., అధికారి పేరు & చిరునామా: శ్రీ.వి.కార్తీక్, కార్యనిర్వహణా ఇంజనీరు, సరూర్‌నగర్ సర్కిల్-12, ఎంఎంసి, సెల్ నెం.: 9701365519, ఇతర వివరాల కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ @ http://www.eprocurement.telangana.gov.in/లో చూడగలరు.
సం/- కార్యనిర్వహణా ఇంజనీరు, సరూర్‌నగర్ సర్కిల్-12, ఎంఎంసి
DIPR R.O. No. : 17282-PP/CL/ADVT/1/2025-26, Date: 18-03-2026

# బెంగాల్లో మళ్లీ బదిలీలు

### 13 మంది ఐఎఎస్ అధికారులను బదిలీ చేసిన ఎన్నికల సంఘం

**కోల్‌కతా :** అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న పశ్చిమ బెంగాల్‌లో ప్రభుత్వ యంత్రాంగంలో బదిలీలు కొనసాగుతున్నాయి. తాజాగా ఎన్నికల సంఘం బుధవారం నాడు 13 మంది ఐఎఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఇందులో భాగంగా పలువురు జిల్లా కలెక్టర్లను (డిఎంలు) నియమించడంతో పాటు, వారిని జిల్లా ఎన్నికల అధికారులుగా (డిఇఒలు) కూడా నియమించి, ఎన్నికల పరిశీలకులుగా కీలక బాధ్యతలను అప్పగించింది. ఎన్నికల సంఘం జారీ చేసిన అధికారిక ప్రకటన ప్రకారం.... జితిన్ యాదవ్ (కూచ్ బెహార్), సందీప్ ఘోష్ (జల్‌పైగురి), వివేక్ కుమార్ (ఉత్తర దినాజ్‌పూర్), రాజన్‌వీర్ సింగ్ కపూర్ (మాల్దా), ఆర్ అర్జున్ (ముర్షిదాబాద్) తదితర అధికారులను డిఎం కమ్‌డిఇఒలుగా నియమించారు. అదేవిధంగా, శ్రీకాంత్ పల్లిని నాదియాకు, శ్వేతా అగర్వాల్‌ను పూర్వ బర్ధమాన్‌కు, శిల్పా గోరిసారియాను ఉత్తర 24 పరగణాలకు, అభిషేక్ కుమార్ తివారీని దక్షిణ 24 పరగణాలకు, హరిశంకర్ పణికర్‌ను డార్జిలింగ్‌కు, టి. బాలసుబ్రమణియన్‌ను అలీపుర్‌ద్వార్‌కు డిఎం కమ్ డిఇఒలుగా నియమించారు. స్మితా పాండేను కోల్‌కతా మున్సిపల్ కార్పొరేషన్ మున్సిపల్ కమిషనర్‌గా, కోల్‌కతా ఉత్తర ప్రాంత డిఇఒగా నియమించగా, రణధీర్ కుమార్ కోల్‌కతా దక్షిణ ప్రాంత డిఇఒగా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. 'స్వేచ్ఛాయుతమైన, నిష్పక్షపాతమైన, పారదర్శకమైన ఎన్నికల నిర్వహణలో ఈ అధికారులు కీలక పాత్ర పోషిస్తారు. వీరిలో చాలామంది జిల్లా స్థాయిలో ఎన్నికల సన్నద్ధతను, నిర్వహణను నిశితంగా పర్యవేక్షించే పరిశీలక హోదాల్లో కూడా పనిచేస్తారు' అని ఎన్నికల సంఘానికి చెందిన ఒక సీనియర్ అధికారి తెలిపారు. ఈ ఆదేశాలను తక్షణమే అమలు చేయాలని, అధికారులు విధుల్లో చేరినట్లు తెలిపే నివేదికను మార్చి 19వ తేదీ మధ్యాహ్నం 3 గంటల లోపు సమర్పించాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. అంతేకాకుండా, బదిలీ అయిన అధికారులు ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎన్నికలకు సంబంధించిన ఏ ఇతర బాధ్యతల్లోనూ నియమించబడకూడదని కూడా ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

MISS MATCH OF NAME
I. ENISHETTI SANTHOSH S/O ENISHETTI KRISHNAMURTHY R/o. H.No.15-98, RAMAYAMPET, RAMAYAMPET MANDAL, MEDAK DISTRICT. My name and my wife's name is wrongly entered in the School Records as ENISHETTY SANTHOSH KUMAR and ENISHETTY GEETHA Correct names are ENISHETTI SANTHOSH and ENISHETTI GEETHA respectively. This is for information to concerned people and Authorities

కోరుట్ల పురపాలక సంఘం
టెండరు నోటీసు
ఎ. ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం
(1) NIT No. E1/Tenders/150/2026, తేదీ: 18.03.2026, (2) పనుల సంఖ్య : 7 పనులు, (3) మొత్తం ఇ.సి.వి. : రూ. 29,40,000/-, (4) బిడ్ పత్రాలను డౌన్‌లోడ్ చేసుకునే ప్రారంభ తేదీ: 19.03.2026 @ 11.00 ఎం.ఎం., (5) 4 పనులు బిడ్లు సమర్పించడానికి చివరి తేదీ : 23.03.2026, 3.00 పి.ఎం., (6) 3 పనులు బిడ్లు సమర్పించడానికి చివరి తేదీ : 25.03.2026 3.00 పి.ఎం., (7) 4 పనులు బిడ్లు తెరచి చూసే తేదీ మరియు సమయం తేదీ: 23.03.2026, 3.30 పి.ఎం తర్వాత, (8) 3 పనులు బిడ్లు తెరచి చూసే తేదీ మరియు సమయం తేదీ: 25.03.2026, 3.30 పి.ఎం తర్వాత, తదుపరి వివరాలకోసం సంప్రదించాల్సిన ఫోన్ నెం: 9849922177 మరియు http://tender.eprocurement.gov.in లో చూడగలరు.
బి. రేట్లకు ఉద్దేశించిన కొటేషన్
1. పంపు హౌస్ నిర్వహణకు: 1 జాబ్, 2. ప్రైవేటు ట్యాంకర్ల నియామకానికి: 1 ట్రిప్, 3.ఆఫీసు ఫర్నేచర్: 1 జాబ్, 4.ప్లాంట్స్: 1 వంతున, 5.బ్లీచింగ్ పౌడర్,లైమ్ పౌడర్, రసాయనాలు మరియు పిపిఇ కిట్స్: 1 వంతున, 6.ఆటోల సేకరణ: 1 వంతున, 7. హైడ్రాలిక్ లేడర్ సేకరణ: 1 వంతున, 8.పెద్ద పరిమాణంలో ఉండే భారతదేశ జెండా : 1 వంతున, 9.పిట్టింగ్ మెషీన్ బుల్లెట్స్ & బోల్టు సెట్స్, గన్నీ త్రెడ్స్, జిఐ వైర్,సెంట్రింగ్ వైర్: 1 వంతున, 10. బోర్‌వెల్స్ ఫ్లషింగ్ : 1 జాబ్, సమర్పించేందుకు చివరి తేదీ : 23.03.2026, 3.00 పి.ఎం.,
సం/- కమిషనర్, కోరుట్ల మున్సిపాలిటీ.
DIPR R.O. No. : 17235-PP/CL/ADVT/1/2025-26, Date: 18-03-2026

# ప్రజాస్వామ్యానికి గ్రహణం!

ప్రజాస్వామ్య విలువలు మంటగలుస్తున్నాయి. స్ఫూర్తి ఆవిరవుతున్నది. 'ప్రజల చేత.. ప్రజల కోసం.. ప్రజల యొక్క ప్రభుత్వం' అంటూ పుస్తకాల్లో చదువుకున్న ప్రజాస్వామ్య నిర్వచనం అపహాస్యమవుతున్నది. 'వి–డెమ్' ఇన్‌స్టిట్యూట్ విడుదల తాజా నివేదిక ముంచుకొస్తున్న ప్రమాదానికి సంకేతం. ఇది ఒక సాధారణ గణాంక సమాహారంగాకాక, ప్రపంచ రాజకీయ వ్యవస్థల గుండె చప్పుడుగా ఆవిష్కృతమవుతున్నది. భారత్‌సహా ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ప్రస్తుత పరిణామాలను ఈ నివేదిక వివరిస్తున్నది. సరైన దిశగా చర్యలు లేకపోతే, ప్రజాస్వామ్య భవిష్యత్తుపై హెచ్చరికలు చేస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యం ఎలా నెమ్మదిగా క్షీణిస్తున్నదో, నిరంకుశ పాలనలు ఎలా విస్తరిస్తున్నాయో వివరిస్తున్నది. నివేదికను అనుసరించి, 2025 చివరి నాటికి ప్రపంచంలో 92 దేశాలు నిరంకుశ పాలనలో ఉన్నాయి. ప్రజాస్వామ్య దేశాల సంఖ్య 87కు పరిమితమైంది. ఇది ఒక చిన్న మార్పు కాదు. ఇది తేలిగ్గా తీసుకోవాల్సిన అంశం కాదు. ఇది చరిత్రలో ఒక పెద్ద మలుపు. నిజానికి, ప్రజాస్వామ్యం కేవలం దేశాల సంఖ్యతో కొలవలేం. అది ప్రజల జీవితాల్లో ఎంతవరకు అమలవుతోందో చూడాలి. ఆ కోణంలో, పరిస్థితి మరింత భయంకరం. ప్రపంచ జనాభాలో 74 శాతం మంది నిరంకుశ పాలనలో జీవిస్తున్నారు. ఈ గణాంకం... కోట్లాది మంది జీవితాల వాస్తవ పరిస్థితులకు దర్పణం. వారి స్వేచ్ఛలు, హక్కులు, స్వరాలు ఎలా అణచివేతకు గురవుతున్నాయో చెప్పడానికి సూచికలు.

1974లో, పోర్చుగల్‌లో ప్రారంభమైన మూడవ దశ ప్రజాస్వామ్యీకరణ ప్రపంచానికి ఒక కొత్త ఆశను ఇచ్చింది. దశాబ్దాల పాటు అనేక దేశాలు ప్రజాస్వామ్యాన్ని స్వీకరించాయి. స్వేచ్ఛలు పెరిగాయి. ప్రజల భాగస్వామ్యం పెరిగింది. కానీ ఇప్పుడు ఆ ప్రయాణం తిరిగి వెనక్కు వెళుతున్నట్టు కనిపిస్తున్నది. 'వి–డెమ్' నివేదిక ప్రకారం, ప్రపంచ పౌరుడికి ప్రజాస్వామ్య సూచీల సగటు 1978 నాటి స్థాయికి పడిపోయింది. అంటే, నాలుగు దశాబ్దాల కృషి, పోరాటం, ఉద్యమాలు అన్నీ ఒక్కసారిగా చెరిగిపోయాయి. ప్రపంచానికి ప్రజాస్వామ్యానికి ఒక ప్రతీకగా నిలిచిన అమెరికా కూడా ఇప్పుడు అదే పలాయనవాదాన్ని పఠిస్తున్నది. నివేదిక ప్రకారం, గత 50 ఏళ్లలో తొలిసారిగా అమెరికా ఉదార ప్రజాస్వామ్య దేశంగా తన ఉనికిని కోల్పోతున్నది. ప్రపంచం మొత్తం ఒకప్పుడు అమెరికాను ప్రజాస్వామ్యానికి మార్గదర్శిగా భావించే రోజులకు తెరపడింది. అక్కడే ఇలాంటి దుస్థితి నెలకొనడం ఆషామాషీ విషయం కాదు. అగ్ర రాజ్యం కూడా నిరంకుశత్వ దిశగా కదులుతోందని, ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు ఈ మార్పు వేగాన్ని పెంచాయని నివేదిక స్పష్టం చేస్తున్నది.

ఇక, ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన భారత్‌లో, పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. 2017 నుండి భారతదేశం ఎన్నికల నిరంకుశత్వం అనే వర్గంలోకి చేరిందని నివేదిక స్పష్టం చేస్తోంది. ఇది ఒక విచిత్రమైన పరిస్థితి. ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రజలు ఓటు వేస్తున్నారు. కానీ, ఆ వ్యవస్థలో నిజమైన ప్రజాస్వామ్య ఆత్మ ఉందా? అన్నది ప్రశ్న. ప్రజాస్వామ్య సూచికలోని 179 దేశాలలో భారత్‌ది 105వ స్థానం. ఇది గత ఏడాది 100వ స్థానంతో పోలిస్తే మరింత దిగజారిన వైనం. ఎన్నికల ప్రజాస్వామ్య సూచికలో 106వ.. సమానత్వ సూచికలో 138వ.. చర్చా సూచికలో 100వ స్థానం. ఈ సూచీలు దేశంలో ప్రజాస్వామ్యం బలహీనపడుతున్నదనే వాస్తవా న్ని కళ్లకు కడుతున్నాయి. ప్రపంచంలో ఎక్కడైనా, నిరంకుశత్వం ఒక్కసారిగా రాదు. అది నెమ్మదిగా, క్రమపద్ధతిలో వ్యాపిస్తుంది. దశల వారీగా విస్తరిస్తుంది. మొదట మీడియాపై నియంత్రణ... తర్వాత విమర్శలను అణచివేత... తర్వాత పౌర సమాజంపై దాడులు.. ఇలా ఒక్కో అడుగు ముందుకు వేస్తూ, ఒక్కో వ్యవస్థను ధ్వంసం చేస్తూ, అధికార కేంద్రీకరణ ఒక నియంతృత్వ వ్యవస్థగా రూపాంతరం చెందుతుంది.

నేడు మన దేశంలో భావప్రకటనా స్వేచ్ఛ క్షీణిస్తోంది. మీడియా స్వాతంత్ర్యం తగ్గుతోంది. ప్రభుత్వాన్ని విమర్శించే పాత్రికేయులు వేధింపులకు గురవుతున్నారు. పౌర సమాజం బలహీనపడుతోంది. ప్రతిపక్షాలపై ఒత్తిడి పెరుగుతోంది. ఇది ఒక్కరోజులో జరిగిన మార్పు కాదు. ఇది 2009 నుండి క్రమంగా సాగుతున్న ప్రక్రియ. ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర అత్యంత కీలకం. మీడియా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంది. మీడియా ప్రజలకు సమాచారం అందిస్తుంది. మీడియా నిజాన్ని బయటపెడుతుంది. అదే మీడియా నేడు తీవ్రమైన ఒత్తిడిలో ఉంది. నివేదికను అనుసరించి 22 దేశాలలో మీడియాలో విభిన్న అభిప్రాయాలు కనుమరుగవుతున్నాయి. 21 దేశాలలో విమర్శనాత్మక విశ్లేషణ తగ్గిపోతున్నది. 44 దేశాలలో భావప్రకటనా స్వేచ్ఛ క్షీణించింది. 32 దేశాలలో ప్రభుత్వాలు సెన్సార్‌షిప్‌ను ఉపయోగిస్తున్నాయి. మీడియా లేకుండా ప్రజాస్వామ్యం నిలబడదు కాబట్టి, దీనిని ఒక ప్రమాదకర ధోరణిగా భావించాలి.

దక్షిణ, మధ్య ఆసియాలో పరిస్థితి మరింత క్లిష్టంగా ఉంది. కేవలం 2 శాతం మంది ప్రజలు మాత్రమే నిజమైన ప్రజాస్వామ్యాన్ని అనుభవిస్తున్నారు. 13 శాతం ప్రజలు ప్రత్యక్ష నిరంకుశ పాలనలో అల్లాడుతున్నారు. అత్యధికంగా, 85 శాతం మంది ఎన్నికల నిరంకుశత్వాన్ని అనుభవిస్తున్నారు. అధికారం కేంద్రీకరణ, జాతీయవాద రాజకీయాలు, మీడియాపై నియంత్రణ, పౌర సమాజ బలహీనత, న్యాయవ్యవస్థపై ఒత్తిడి వంటి అనేకానేక అంశాలు ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీస్తున్నాయి... స్ఫూర్తిని బలహీనపరుస్తున్నాయి. స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, పారదర్శక విలువలు లేకపోతే, ఎన్నికలు ఉన్నా ప్రజాస్వామ్యం ఉండదు. ఈ పరిస్థితుల్లో ప్రజల ముందు రెండే రెండు మార్గాలు ఉన్నాయి. ఒకటి ఈ మార్పును మౌనంగా అంగీకరించడం. రెండోది ప్రజాస్వామ్యాన్ని తిరిగి బలపరచడం. ఏ మార్గాన్ని ఎంచుకోవాలో ప్రజలే నిర్ణయించుకోవాలి. ప్రజాస్వామ్యం అనేది ప్రభుత్వాల హక్కు కాదు... ప్రజల సొత్తు. ప్రజలు నిశ్శబ్దంగా ఉంటే, ప్రజాస్వామ్యం బలహీనమవుతుంది. నిర్వీర్యమవుతుంది. అంపశయ్యపైకి చేరుతుంది. ప్రజాస్వామ్యం భవిష్యత్తు ప్రభుత్వాల చేతిలోకాదు... ప్రజల చేష్టల్లోనే ఉంది.



## మరో సిఎం జోక్యం చేసుకుంటే పరిస్థితేంటి?

**కోల్‌కతాలోని ఐప్యాక్ కార్యాలయంలో జనవరి 8న కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) సోదాలను బెంగాల్ సిఎం మమత అడ్డుకొని, అంతరాయం కలిగించడం హర్షించదగిన పరిణామం కాదు. ఈ విధమైన అసాధారణ పరిస్థితుల్లో ఇడి సోదాలకు, విధి నిర్వహణకు ఆటంకం కలిగితే, దానికి ఒక రాజ్యాంగపరమైన పరిష్కారం అనేది లేని పరిస్థితి ఉండకూడదు. ఒకవేళ భవిష్యత్తులో ఇడి సోదాలకు వేరొక ముఖ్యమంత్రి అడ్డు తగిలితే పరిస్థితేంటి? ఇది ఎలాంటి రాజ్యాంగపరమైన పరిష్కారానికి నోచుకోకుండానే ఉండిపోవాలా?**

– సుప్రీంకోర్టు



# ఉషస్సుల ఉగాది... నవ్యతకు నాంది

కాలాన్ని ఎవరూ ఆపలేరు... దానికి ఎదురెళ్లడం ఎవరికీ సాధ్యపడే విషయం కాదు. పురాణాల ప్రకారం తెలుగు సంవత్సరాలు 60.. తెలుగు మాసాలు 12.. మాసము అంటే నెల అని అర్థం.. తెలుగు నెలల్లో మొదటిది.. చైత్రమాసం.. చైత్రమాసం మొదటి రోజున అంటే పాడ్యమి రోజున కృత యుగం ప్రారంభమైందని పురాణాల ద్వారా తెలుస్తుంది. కాలానికి తగ్గట్టుగా కర్మలు నెరవేర్చడంతోనే మనిషి 'జ్ఞాన ప్రయాణం' మొదలైంది. అదే ఈ యుగానికి.. 'ఆది' అయింది. కాల మహిమను గుర్తు చేసుకుంటూ తెలుగు వారు చేసుకునే మొదటి పండుగే ఉగాది! స్వస్తి శ్రీచాంద్రమానేన పరాభవ నామ సంవత్సరం.. చైత్రమాసం...ఉత్తరాయణం.. వసంత రుతువు.. శుక్ల పక్షం.. ప్యాడ్యమి తిథి.. ఉగాది పండుగ ఈ ఏడాది (2026) మార్చి 19న వచ్చింది. అనాదిగా వస్తున్న ఈ ఉగాది.. 'యుగాది' అన్న సంస్కృత పదంనుంచి పుట్టింది. మన వేదాలకు మంత్ర సృష్టి జరిగిన రోజు. సూర్యుడు మేషరాశిలో ప్రవేశించే రోజు. కాలం వసంతంలోకి అడుగు పెట్టిన రోజునే ఉగాది పండుగగా, కొత్తసంవత్సరాదిగా తెలుగువాళ్లు జరుపుకుంటున్నారు. మన సంప్రదాయంలో ఏ పండుగను చూసినా అది ప్రకృతితో ముడిపడి ఉంటుంది. అందులో నూ ఉగాది అయితే దాన్ని ఏకోణంలో చూసినా ప్రకృతి ఆధారంగానే కనిపిస్తుంది. వసంత రుతువు వచ్చిందని తెలియజేసే పండుగ ఉగాది. ఉగాది నాటికి చుట్టు పక్కల ఏ చెట్టును చూసినా లేత ఆకులతో పచ్చగా కనువిందు చేస్తుంటుంది. ఆ సంతోషం కోయిల పాటల్లో, నెమలి నాట్యాల్లో కనిపిస్తుంది. వసంతుడి ఆటల్ని చూసి మనసు పరవశించి పోకుండా ఉండగలరా!

శిశిర ఋతువు ఆకురాలు కాలం. శిశిరం తరువాత వసంతం వస్తుంది. చెట్లు చిగుర్చి ప్రకృతి శోభాయమానంగా మారుతుంది. కోయిలలు కుహూకుహూ.. అని పాడుతాయి. ఉగాది రోజు నుండే తెలుగు సంవత్సరం మొదలవుతుంది. కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగ. ఉగాది రోజున కొత్తగా పనులు ప్రారంభించుట పరిపాటి. ఆ రోజున ప్రాతః కాలమున లేచి ఇళ్లు, వాకిళ్లు, శుభ్ర పరచుకుంటారు. ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలు కట్టి అలంకరిస్తారు. తలంటి స్నానం చేసి, కొత్త బట్టలు ధరించి, ఉగాది పచ్చడితో దినచర్య ప్రారంభిస్తారు. ఉగాది పచ్చడి ఈ పండుగకు ప్రత్యేకమైంది. షడుచుల సమ్మేళనం తీపి (మధురం), పులుపు (ఆమ్లం), ఉప్పు (లవణం), కారం (కటు), చేదు (తిక్త), వగరు (కషాయం) అనే ఆరు రుచులు కలసిన ఉగాది పచ్చడి తెలుగువారికి మహా ప్రసాదం. సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్టసుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుంది..

ఈ ఏడాది పరాభవ నామ సంవత్సరం పరిచయం కాబోతోందని.. పరాభవ అంటే అవమానాలు ఎదురవుతాయని చాలామంది అనుకుంటున్నారు. పేరులోనే పరాభవం ఉండటంతో.. పరాభవ నామ సంవత్సరంలో పరాభవాలు అధికంగా ఉంటాయిని దాని అర్థం కాదన్నారు పండితులు. 'పరాభవలో పరా అంటే పరా భట్టారిక(లలితా దేవి) భవ అంటే సాక్షాత్తు భవుడు, పరమశివుడు. అంటే ఈ సంవత్సరం ఆదిదంపతులైన పార్వతీ పరమేశ్వరులు, సామరస్య స్వరూపముతో, తమ బిడ్డలను రక్షిస్తారని అర్థం'. ఈ తెలుగు సంవత్సరంలో జన్మించేవారు, ఏవైనా పనులు చేసేవారు అహంకారాన్ని వదిలేసి, వినయంతో ఉంటారని, ఒక్కమాటలో చెప్పాలంటే అహంకారానికి ఓటమి, జ్ఞానం విజయం సాధించడమే అసలైన పరాభవం. ఈ పరాభవ నామ సంవత్సరం 1966–67 మధ్య వచ్చింది.. మళ్లీ ఇప్పుడు 2026లో రావడం గమనించవచ్చు.

సుధాకర్ ఏ.వి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు
స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ (STUTS)
9000674747

# పర్యావరణ ముప్పు : మానవాళికి తుది హెచ్చరికా?



డా.సూర్యదేవర రామకృష్ణ
9490754169

ఒకప్పుడు శీతాకాలం అంటే మురిపించే మంచు కురిసేది, వేసవి సాయంత్రాలు చల్లని పిల్లగాలులతో సేదతీర్చేవి. కానీ, కాలచక్రం గతి తప్పింది. ఋతువుల క్రమం తలకిందులైంది. నిప్పులు కురిపించే ఎండలు, ముంచెత్తే అకాల వర్షాలు, గజగజ వణికించే అసాధారణ చలి ఇవన్నీ ఏదో యాదృచ్ఛికంగా జరుగుతున్నవి కావు. ప్రకృతి తల్లి ఆగ్రహానికి, వాతావరణ మార్పు (Climate Change) అనే నిర్దాక్షిణ్యమైన వాస్తవానికి ఇవి నిలువెత్తు సాక్ష్యాలు. శాస్త్రవేత్తలు దశాబ్దాలుగా చేస్తున్న హెచ్చరికలు ఇప్పుడు కేవలం పుస్తకాల్లోని సిద్ధాంతాలు కావు అవి మన ఇంటి ముంగిట పొంచి ఉన్న పెను ముప్పులు. సరళంగా చెప్పాలంటే, భూమి వాతావరణంలో సంభవిస్తున్న దీర్ఘకాలిక మార్పులనే వాతావరణ మార్పు అంటారు. భూగోళం వేడెక్కడం (Global Warming), సముద్ర మట్టాలు పెరగడం, మంచు పర్వతాలు కరిగిపోవడం వంటివన్నీ ఇందులో భాగమే. 18వ శతాబ్దపు పారిశ్రామిక విప్లవం తర్వాత, మనిషి తన విలాసాల కోసం బొగ్గు, చమురు వంటి శిలాజ ఇంధనాలను విచ్చలవిడిగా వాడటం మొదలు పెట్టాడు. దీనివల్ల వెలువడిన కార్బన్ డయాక్సైడ్ ($CO_2$), మీథేన్ ($CH_4$) వంటి గ్రీన్‌హౌస్ వాయువులు వాతావరణంలో ఒక దుప్పటిలా పేరుకుపోయి, భూమిని ఒక కొలిమిలా మారుస్తున్నాయి. 2023లో ప్రపంచ వాతావరణ సంస్థ (WMO) వెల్లడించిన గణాంకాలు వెన్నులో వణుకు పుట్టిస్తున్నాయి. గత 150 ఏళ్లలో భూమి సగటు ఉష్ణోగ్రత 1.2 డిగ్రీల సెల్సియస్ పెరిగింది. ఈ సంఖ్య చిన్నదిగా అనిపించవచ్చు, కానీ ప్రకృతి సమతుల్యత దెబ్బతినడానికి ఇది చాలు. ఇది గనుక 2 డిగ్రీలకు చేరుకుంటే, భూమిపై జీవరాశి ఉనికి ప్రశ్నార్థకమవుతుందని నిపుణులు ఘోషిస్తున్నారు. ఈ పర్యావరణ విధ్వంసానికి ప్రధాన నిందితుడు మనిషే. అడవుల నరికివేత (Defore– station) ఈ ముప్పును మరింత తీవ్రం చేసింది. అడవులు భూమికి ఊపిరితిత్తులు వంటివి. అవి గాలిలో ని విషాన్ని పీల్చుకుని మనకు ప్రాణవాయువునిస్తాయి. కానీ, అభివృద్ధి పేరుతో ఏటా కోట్ల ఎకరాల అరణ్యాలను మనం సమాధి చేస్తున్నాం. భారతదేశంలోనే గత దశాబ్దకాలంలో వేలాది ఎకరాల పచ్చదనం మాయమై కాంక్రీట్ జంగిల్‌గా మారిపోయింది. మరోవైపు రవాణా రంగం కక్కుతున్న విషం అంతా ఇంతా కాదు. ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల వాహనాలు నిత్యం వాతావరణంలోకి లక్షల టన్నుల కార్బన్ ఉద్గారాలను వదులుతున్నాయి. విలాసవంతమైన జీవనశైలి, ఏసిల వినియోగం, రసాయన ఎరువులతో కూడిన వ్యవసాయం.. ఇవన్నీ కలిసి ప్రకృతిని ఊపిరాడకుండా చేస్తున్నాయి. పారిశ్రామిక కర్మాగారాల నుండి వచ్చే పొగ, వ్యర్థాలు భూమి ఉష్ణోగ్రతను పెంచే అగ్నిపర్వతాల్లా మారాయి. ప్రకృతి ఏమీ మౌనంగా భరించడం లేదు, అది తన ప్రతాపాన్ని చూపిస్తోంది. ఆర్కిటిక్ మంచుకొండలు కరిగిపోతుండటంతో సముద్ర మట్టాలు ప్రమాదకరంగా పెరుగుతున్నాయి.

2050 నాటికి మాల్దీవులు, బంగ్లాదేశ్ వంటి దేశాలు సముద్ర గర్భంలో కలిసిపోయే ప్రమా దం ఉందని అంచనా. మన దేశంలో విశాఖపట్నం, చెన్నై, ముంబై వంటి తీరప్రాంత నగరాలు కూడా ఈ ముప్పు నుండి తప్పించుకోలేవని హెచ్చరికలు వస్తున్నాయి. 2023లో లిబియాలో వచ్చిన భీకర వరదలు, 2024లో భారతదేశంలోని పలు రాష్ట్రాల్లో సంభవించిన జలప్రళయాలు దీనికి నిదర్శనం. ఒకప్పుడు కరువుతో అల్లాడిన ప్రాంతాలు ఇప్పుడు వరదలతో మునిగిపోతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, నంద్యాల వంటి నగరాలు ఇటీవ ల అనుభవించిన విపత్తులే ఇందుకు నిదర్శనం. మరోవైపు తెలంగాణ, రాజస్థాన్ వంటి చోట్ల ఎండల తీవ్రత 48–50 డిగ్రీల సెల్సియస్‌ను తాకుతూ హీట్ ఐలాండ్ ప్రభావాన్ని చూపిస్తోంది. కేవలం మనుషులకే కాదు, మూగజీవాలకు కూడా ఇది మరణశాసనమే. సముద్ర గర్భంలోని పగడపు దిబ్బలు (Coral Reefs) అంతరించి పోతున్నాయి. వేలాది జీవజాలం తన ఉనికిని కోల్పోతోంది. హిమాలయాల్లోని హిమానీనదాలు కరిగిపోతే, కోట్లాది మందికి తాగునీరు అందించే గంగ, యమున వంటి నదులు భవిష్యత్తులో ఎండిపోయే ప్రమాదం ఉంది. భారతదేశం వాతావరణ మార్పుల వల్ల అత్యధికంగా నష్టపోయే దేశాల జాబితాలో ఉంది. ముఖ్యంగా వ్యవసాయంపై ఆధారపడిన మన దేశంలో, వర్షపాతం హెచ్చుతగ్గులు నేరుగా ఆహార భద్రతను దెబ్బతీస్తాయి. ఆంధ్రప్రదేశ్ వంటి తీర ప్రాంత రాష్ట్రాలకు ఈ ముప్పు మరీ ఎక్కువ. బంగాళాఖాతం లో తరచూ ఏర్పడే తుఫానుల తీవ్రత పెరగడం, తీరం కోతకు గురికావడం వల్ల మత్స్యకారులు, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

రాయలసీమ వంటి ప్రాంతాల్లో నీటి కొరత ఒక జటిలమైన సమస్యగా మారుతోంది. ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల చెరువులు, నదులు త్వరగా ఎండిపోతున్నాయి. పట్టణాల్లో పెరిగిపోతున్న కాలుష్యం, వేడి గాలి సామాన్యుల ఆరోగ్యాన్ని హరించివేస్తోంది. పచ్చదనం మాయమైపోతుండటంతో మన పల్లెలు కూడా ఇప్పుడు మండుతున్న కొలిమిల్లా కనిపిస్తున్నాయి. 2015 పారిస్ ఒప్పందం ప్రకారం భూమి ఉష్ణోగ్రత పెరుగుదలను 1.5 డిగ్రీల వద్దే కట్టడి చేయాలని ప్రపంచ దేశాలు ప్రతిజ్ఞ చేశాయి. కానీ ఆచరణలో అడుగులు మందగిస్తున్నాయి.

2023లో జరిగిన COP28 సదస్సు లో శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించాలని నిర్ణయించుకున్నా, అభివృద్ధి చెందిన దేశాలు ఇంకా బొగ్గుపైనే ఆధారపడుతున్నాయి. భారతదేశం మాత్రం ఈ విషయంలో ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోంది. 2070 నాటికి నెట్ జీరో (కార్బన్ ఉద్గారాలు సున్నా చేయడం) సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

సౌరశక్తి, పవన శక్తి ఉత్పత్తి లో మనం అగ్రగామిగా ఉన్నాం. ఆంధ్రప్రదేశ్ కూడా సోలార్ ఎనర్జీ రంగంలో దేశంలోనే ముందంజలో ఉండటం గర్వకార ణం. కానీ, కేవలం ప్రభుత్వాల ప్రయత్నం సరిపోదు. వాతావరణ మార్పు అనేది ఒక మహమ్మారి అయితే, దానికి మందు సమిష్టి చర్య. ప్రతి వ్యక్తి తన జీవనశైలిలో చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా ఈ మహాయజ్ఞంలో భాగస్వామి కావచ్చు. ఇంట్లో సోలార్ ప్యానెల్స్ వాడటం, విద్యుత్ ఆదా చేయడం అలవాటు చేసుకోవాలి. చిన్నతనం నుండే పిల్లలకు పర్యావరణ విలువలపై అవగాహన కల్పించాలి. పాఠశాలల్లో మొక్కలు నాటడం, ప్రకృతిని ప్రేమించడం నేర్పాలి. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నియంత్రించాలి. పునర్వినియోగం (Recycle) చేయగలిగే వస్తువులకే ప్రాధాన్యత ఇవ్వా లి. వ్యక్తిగత వాహనాల కన్నా బస్సులు, రైళ్లు లేదా సైకిళ్లను వాడటం వల్ల కార్బన్ ఉద్గారాలను తగ్గించవచ్చు. డ్రిప్ ఇరిగేషన్, సేంద్రియ వ్యవసాయం ద్వారా నీటిని, నేలని కాపాడుకోవాలి. వాతావరణ న్యాయం (Climate Justice) అనేది ఇప్పుడు ప్రపంచం ముందున్న నినాదం. ఈ కాలుష్యానికి సంబంధం లేని పేద దేశాలు, సామాన్య ప్రజలు దీనివల్ల బలి కాకూడదు. బాధ్యతాయుతమైన దేశాలు బాధితులకు అండగా నిలవాలి.

గ్రేటా థన్‌బర్గ్ వంటి యువతీ యువకులు 'ఫ్రైడేస్ ఫర్ ఫ్యూచర్' ఉద్యమంతో ప్రపంచ నాయకులను నిలదీస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో కూడా విద్యార్థులు, యువత పర్యావరణ రక్షణ కోసం స్వచ్ఛంద సంస్థల ద్వారా నడుం బిగించడం ఆశాజనక పరిణామం. ఒక మొక్క నాటడం చిన్న విషయమే కావచ్చు, కానీ కోట్ల మంది నాటే ఆ మొక్కలే రేపటి ఆక్సిజన్ బ్యాంకులు.

వాతావరణ మార్పు అనేది మన ముగింపు కావాలా లేక మన పరివర్తన కు నాంది కావాలా అనేది మనమే తేల్చుకోవాలి. మనం ప్రకృతి నుండి విడదీయలేని భాగం. మన పండుగలు, సంప్రదాయాలు అన్నీ ప్రకృతిని పూజించేవే. ఆ మూలాలకు మనం తిరిగి వెళ్లాల్సిన సమయం ఆసన్నమైంది.

ఈ భూమి మన పూర్వీకుల నుండి మనకు వచ్చిన ఆస్తి కాదు, మన పిల్లల దగ్గర మనం తీసుకున్న అప్పు. ఆ అప్పును మనం తీర్చాలి అంటే పచ్చని ప్రకృతిని వారికి కానుకగా ఇవ్వాలి. గుర్తుంచుకోండి. ఈ పోరాటంలో మనకు రెండో భూమి (Plan B) లేదు. ఉన్నది ఈ ఒక్కటే పుడమి తల్లి. ఆమె ను రక్షించుకుందాం. భవిష్యత్తును కాపాడుకుందాం. నేనేం చేయగలను అని ఆలోచించకండి, నేను మాత్రమే చేయగలను అని మొదలుపెట్టండి!



# కాగితాల మాయాజాలం.. ఆయుధానికి తుప్పు పట్టిందా?

సమాచార హక్కు చట్టం2005 ప్రజాస్వామ్యంలో పారదర్శకతను బలోపేతం చేయడానికి రూపొందించిన కీలక సాధనం. ప్రారంభ సంవత్సరాల్లో ఈ చట్టం ద్వారా అనేక అవినీతి అంశాలు వెలుగులోకి వచ్చి పరిపాలనా వ్యవస్థలో బాధ్యతను పెంచాయి. అయితే తాజా గణాంకాలు పరిస్థితి మారుతున్నట్లు సూచిస్తున్నాయి. కేంద్ర సమాచార కమిషన్ వార్షిక నివేదిక (2022–23) ప్రకారం దేశవ్యాప్తంగా లక్షలాది ఆర్టీఐ దరఖాస్తులు పెండింగ్‌లోనే ఉన్నాయి. ముఖ్యంగా కొన్ని పెద్ద రాష్ట్రాల్లో కేసుల పెండింగ్ సంఖ్య గణనీయంగా ఉంది. చట్టం ప్రకారం 30 రోజులలోగా సమాధానం ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, అనేక సందర్భాల్లో ఆలస్యం జరుగుతున్నట్లు ఫిర్యాదులు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ప్రతి దరఖాస్తుపై ఖర్చు చేస్తున్నప్పటికీ, పౌరులకు పూర్తి సమాచారం అందడంలో లోపాలు ఉన్నాయని విశ్లేషణలు సూచిస్తున్నాయి. ఈ పరిస్థితి పారదర్శకత లక్ష్యాల సాధనలో సవాళ్లను చూపుతోంది.

సమాచారం అందించడంలో చట్టంలోని కొన్ని మినహాయింపు నిబంధనల వినియోగంపై తరచూ చర్చ జరుగుతోంది. ముఖ్యంగా సెక్షన్ 8(1)(జే) కింద వ్యక్తిగత సమాచారంగా పేర్కొంటూ కొన్ని వివరాలను నిరాకరించే ధోరణి కనిపిస్తోందని ఆర్టీఐ కార్యకర్తలు చెబుతున్నారు. అలాగే సెక్షన్ 8(1)(హెచ్) కింద విచారణకు ఆటంకం కలుగుతుందని పేర్కొనడం కూడా అనేక కేసుల్లో కనిపిస్తోంది. అయితే సుప్రీంకోర్టు (గిరీష్ రామచంద్ర దేశ్‌పాండే వర్సెస్ సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషన్, 2012) తీర్పులో ప్రజా సేవకుల సేవా వివరాలు కొన్ని సందర్భాల్లో ప్రజా ప్రయోజనానికి చెందుతాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో చట్ట నిబంధనల వినియోగంలో సమతుల్యత అవసరమనే అభిప్రాయం నిపుణుల్లో వ్యక్తమవుతోంది. సరైన మార్గదర్శకాలు క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలైతే పారదర్శకత మరింత బలోపేతం అవుతుందని విశ్లేషకులు సూచిస్తున్నారు.

**డిజిటల్ వ్యవస్థలో 'సర్వర్ డౌన్' సంస్కృతి!**

డిజిటల్ ఇండియా కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సేవలను ఆన్లైన్‌లో అందుబాటులోకి తేవడం లక్ష్యం. అయినప్పటికీ ఆర్టీఐ అమలులో మార్పులు సమానంగా ప్రతిబింబించడం లేదని అనుభవాలు సూచిస్తున్నాయి. సెక్షన్ 7(9) ప్రకారం సమాచారం అందుబాటులో ఉన్న రూపంలో ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, కొన్ని కార్యాలయాల్లో సాంకేతిక పరిమితులు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. సర్వర్ సమస్యలు, స్కానింగ్ సదుపాయాల కొరత వంటి కారణాలు అప్పుడప్పుడు వినిపిస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర స్థాయిలో డిజిటలైజేషన్‌కు మార్గదర్శకాలు ఉన్నప్పటికీ, వాటి అమలులో ప్రాంతాలవారీగా తేడాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఫలితంగా పౌరులు డిజిటల్ మార్గాల్లో సమాచారం పొందడంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాంకేతిక వనరుల సమర్థ వినియోగం పెరిగితే సమస్యలు తగ్గే అవకాశముంది.

**ఫీజుల అంశంపై ఆందోళనలు**

ఆర్టీఐ చట్టం ప్రకారం సమాచారం కోసం సాధారణంగా తక్కువ ఫీజులు మాత్రమే వసూలు చేయాలి. అయితే కొన్ని సందర్భాల్లో అవసరమైనదానికంటే ఎక్కువ పేజీలు చూపించి ఫీజులు పెరిగినట్లు ఫిర్యాదులు ఉన్నాయి. ముఖ్యంగా చిన్న పరిమాణంలోని సమాచారం కోసం కూడా అధిక మొత్తాలు సూచించబడుతున్నాయని కార్యకర్తలు చెబుతున్నారు. డిజిటల్ కాపీల రూపంలో సమాచారం అందించడం సాధ్యమైనప్పటికీ, కొన్ని సందర్భాల్లో సాంకేతిక కారణాలతో ఆలస్యం జరుగుతోందని తెలుస్తోంది. ఈ పరిస్థితి సామాన్య పౌరులకు ఆర్థిక భారంగా మారే అవకాశముందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. సమాచారం అందుబాటులో ఉండాలి కానీ అది భారంగా మారకూడదనే అభిప్రాయం బలపడుతోంది. ఫీజుల వ్యవస్థ పారదర్శకంగా, సమంజసంగా అమలవడం అవసరం.

సెక్షన్ 6(3) ప్రకారం అవసరమైతే దరఖాస్తులను సంబంధిత శాఖలకు బదిలీ చేయవచ్చు. అయితే ఈ ప్రక్రియలో ఆలస్యం జరుగుతున్నట్లు పౌరుల అనుభవాలు సూచిస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో ఒక దరఖాస్తు పలుమార్లు విభాగాల మధ్య మారుతూ సమాధానం ఆలస్యమవుతోందని ఫిర్యాదులు ఉన్నాయి.

చట్టం నిర్దేశించిన గడువులో సమాధానం అందకపోవడం వల్ల పౌరులు ఇబ్బందులు పడుతున్నారు. బాధ్యత స్పష్టంగా నిర్ణయించకపోవడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రక్రియను మరింత పారదర్శకంగా, సమయపాలనతో అమలు చేస్తే పౌరుల నమ్మకం పెరుగుతుంది. బాధ్యతాయుత విధానాలు అవసరం.

**అప్పీళ్ల వ్యవస్థలో ఆలస్యం**

సమాచారం అందకపోతే అప్పీల్ చేసే అవకాశం ఉన్నప్పటికీ, ఆ ప్రక్రియలో కూడా ఆలస్యం ఉన్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర సమాచార కమిషన్ల వద్ద గణనీయ సంఖ్యలో కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. కొన్ని నివేదికల ప్రకారం కేసుల పరిష్కారానికి నెలల నుండి సంవత్సరాల వరకు సమయం పడుతోంది. సెక్షన్ 20 ప్రకారం గడువు లోగా సమాచారం ఇవ్వని అధికారులపై రోజుకు రూ. 250 చొప్పున జరిమానా విధించే అధికారం ఉన్నా, అది కేవలం 2% కేసుల్లో మాత్రమే అమలవుతోంది. ఫలితంగా అధికారులు చట్టాన్ని ఉల్లంఘించినా తమకేమీ కాదనే పోకడతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. 'ఆలస్యమైన న్యాయం అంటే న్యాయం కానట్లే' అనే భావన ఆర్టీఐ కార్యకర్తల్లో బలంగా నాటుకుపోతోంది. ఈ పరిస్థితి చట్టం యొక్క ప్రభావాన్ని తగ్గించడమే కాకుండా పౌరులను నిరుత్సాహానికి గురిచేస్తోంది.

సమాచార హక్కు చట్టం ప్రభావవంతంగా కొనసాగాలంటే కొన్ని కీలక చర్యలు అవసరం. సమాచార కమిషన్లలో ఖాళీలను భర్తీ చేసి కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేయడం ముఖ్యమైన అంశం. సెక్షన్ 4(1)(బి) ప్రకారం ప్రభుత్వ శాఖలు కీలక సమాచారాన్ని స్వయంచాలకంగా ప్రజలకు అందుబాటులో ఉంచాలి. డిజిటలైజేషన్‌ను వేగవంతం చేసి పౌరులకు సులభంగా సమాచారం అందే విధంగా చర్యలు తీసుకోవాలి. ఫీజుల వ్యవస్థ పారదర్శకంగా అమలు కావాలి. పౌరులు కూడా చట్టబద్ధమైన మార్గాల్లో తమ హక్కులను వినియోగించుకోవాలి. ఈ విధంగా సమష్టి కృషితో పారదర్శకతను బలోపేతం చేయడం సాధ్యమవుతుంది.

ఫిరోజ్ ఖాన్,
9640466464

## పాముకాటుకు చిన్నారి బలి



**ప్రజాపక్షం/నెక్కొండ :** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం లావడియా వ్యాగ్యనాయక్ తండా శివారు బాక్య తండా పరిధిలో హృదయ విదారక ఘటన చోటు చేసుకుంది. ఇంటి బయట ఆడుకుంటున్న చిన్నారి కుట్టి(3) అనుకోకుండా పాము కాటుకు గురైంది. అయితే ఈ విషయాన్ని గమనించిన తల్లిదండ్రులు తిరుపతి సుజాతలు కాలి వద్ద కనిపించిన గాయాన్ని సాధారణ ముల్లు గుచ్చినట్లుగా భావించారు. రక్తం వచ్చిన చోట పసుపు పెట్టి వదిలేశారు. కొంత సేపటికే చిన్నారి అస్వస్థతకు గురికావడంతో పరిస్థితి విషమించింది. అప్పటికే పాము విషం శరీరమంతా వ్యాపించడంతో చిన్నారి ప్రాణాలు కోల్పోయింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ ఘటన గ్రామంలో విషాదాన్ని మిగిల్చగా, పిల్లలు బయట ఆడేటప్పుడు తల్లిదండ్రులు మరింత జాగ్రత్తగా ఉండాలని స్థానికులు సూచిస్తున్నారు.



## ఓరుగల్లులో బాంబు కలకలం.. కోర్టులో ముమ్మర తనిఖీలు

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** వరంగల్ నగరంలో 5 చోట్ల బాంబు మధ్యాహ్నం 2 గంటలకు పేలుళ్లు జరుగుతాయంటూ వచ్చిన ఒక అజ్ఞాత ఈమెయిల్ పోలీసు యంత్రాంగాన్ని ఉరుకులు,పరుగులు పెట్టించింది.ఈ క్రమంలో ముఖ్యంగా వరంగల్ కోర్టు పరిసరాల్లో డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టీమ్స్ జల్లెడ పట్టారు. గతంలోనూ ఇలాంటి నకిలీ బెదిరింపులు రావడంతో పోలీసులు కీలక ప్రాంతాలను తనిఖీ చేశారు. చివరకు ఎక్కడా ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## వినియోగదారులు హక్కులు, బాధ్యతలపై అవగాహన ఉండాలి



అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** వినియోగదారులు తమ హక్కులు, బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా సురక్షితమైన ఉత్పత్తులు నమ్మకమైన వినియోగదారులు" అనే నినాదంతో జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఐడిఓసి కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, నాణ్యత లేని వస్తువులు కొనుగోలు చేయకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కొనుగోలు సమయంలో బిల్లులు తప్పనిసరిగా తీసుకుని భద్రపరచాలని తెలిపారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. సమస్యలు ఎదురైనప్పుడు సంబంధిత వినియోగదారుల ఫోరంను సంప్రదించి న్యాయం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, బిసి సంక్షేమ అధికారి ఇందిర, ఎల్డియం తిరుపతి, వ్యవసాయ అధికారి బాబూరావు, ఫుడ్ ఇన్స్ పెక్టర్ వరుణ్ రెడ్డి, డ్రగ్ ఇన్స్పెక్టర్ పావని వినియోగదారుల హక్కులు, బాధ్యతలు, ఫిర్యాదు నమోదు విధానం వంటి అంశాలపై వివరించారు.

## గ్యాస్ ఏజెన్సీలు, గోదాముల ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** మహబూబాబాద్ పట్టణంలోని రైల్వే గేట్ ప్రాంతం హెచ్పీ గ్యాస్ ఏజెన్సీ, మల్యాలలోని శ్రీధర ఇండియన్ గ్యాస్ ఏజెన్సీలను ఆయన ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోదాములోని నిలువ ఉన్న గ్యాస్ వివరాల రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్స్, ఆన్లైన్లో వచ్చిన వారి జాబితా వివరాలను తనిఖీ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలో పకడ్బందీగా గ్యాస్ సరఫరా చేయాలని, డబుల్ సిలిండర్లు తీసుకున్న వారిని గుర్తించాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సరఫరాను కొనసాగించాలని, విజిలెన్స్ కమిటీ సభ్యులు నిత్యం జిల్లా వ్యాప్తంగా ఏజెన్సీలలో పంపిణీ జరుగుతున్నటువంటి ప్రక్రియలు పరిశీలించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా సరఫరా చేస్తున్నటువంటి గ్యాస్ సిలిండర్ లను గుర్తించి కేసముద్రం మండలం ఉప్పరపల్లి లో డొమెస్టిక్ గ్యాస్, హెచ్పి, భారత్, ఇండియన్, తదితరులపై నాలుగు కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు. గవర్నమెంట్ సూచించిన ప్రకారం 25 రోజుల తర్వాతనే గృహ అవసరాల నిమిత్తం గ్యాస్ బుక్ చేసుకోవాలని తెలిపారు. గ్యాస్ కొరత ఉందని తప్పుడు ప్రచారాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కోరారు. అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి రమేష్ నాయక్, స్థానిక తహసిల్దార్ రాజేశ్వర్, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

## వేతనాలు చెల్లించాలని నిరసన

**ప్రజాపక్షం/వరంగల్ :** వరంగల్ జిల్లాలోని 32 డివిజన్ ప్రాంతంలో ఎస్.ఆర్. ఆర్.తోట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు లంచ్ సమయంలో నల్ల రిబ్బన్లు ధరించి వేతనాలు తక్షణమే వేతనాలు విడుదల చేయాలని ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ నెలల తరబడి జీతాలు అందక ఉద్యోగులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రతి నెల 5వ తేదీలోపు వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్ఆర్ఆర్ తోట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నర్సింగ్ ఆఫీసర్లు గుడికందుల వాణి, మేకల మంజుల, ఫార్మసీ ఆఫీసర్ నూకల అంజి యాదవ్, ల్యాబ్ టెక్నీషియన్ జూకంటి మౌనిక, ఏఎన్ఎంలు దాసరి నర్మద, కే.సంధ్య, ఆశా కార్యకర్త సులోచన, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్‌లో వరంగల్‌కు ప్రాధాన్యతనివ్వాలి

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు



**ప్రజాపక్షం/వరంగల్ :** రాష్ట్ర బడ్జెట్‌లో వరంగల్‌కు అధిక ప్రాధాన్యత ఇచ్చి నిధులు కేటాయించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ వరంగల్ జిల్లా సమితి సమావేశం గన్నారపు రమేష్ అధ్యక్షతన సిపిఐ జిల్లా కార్యాలయం శివనగర్ తమ్మెర భవన్‌లో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తరువాత రాష్ట్ర రెండవ రాజధానిగా పేరుగాంచిన వరంగల్ అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో వరంగల్ అభివృద్ధికి ఆమడ దూరంగా నిలిచిపోయిందని అన్నారు. ఈ నెల 20న అసెంబ్లీలో ప్రవేశ పెట్టనున్న రాష్ట్ర బడ్జెట్‌లో వరంగల్‌కు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలన్నారు. ఎన్నో ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలు ఉన్న వరంగల్‌లో ప్రతి ఏటా వేలాది మంది విద్యార్థులు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళుతున్నారని, సిఎం, మంత్రులు ప్రత్యేక చొరవ చూపి వరంగల్‌కు ఐటీ కంపెనీలను తీసుకురావాలని కోరారు. వరంగల్ మెగా టెక్స్‌టైల్ పరిశ్రమ పనులన్నీ పూర్తి చేసి ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఉత్తర తెలంగాణాకు వైద్యం పరంగా పెద్ద దిక్కుగా ఉన్న ఎంజీఎంను మరింత అభివృద్ధి చేయాలని, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని సకాలంలో పూర్తి జూన్ నాటికి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఇందుకోసం రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం వెయ్యి కోట్లు కేటాయించి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా, రాష్ట్ర సమితి సభ్యులు మేకల రవి, పంజాల రవి, జిల్లా సహాయ కార్యదర్శులు పనాస ప్రసాద్, దండు లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గుండె బద్రి, అక్కపెల్లి రమేష్, బుస్సా రవీందర్, సంగి ఎలేందర్, చెన్నకేశవులు, జిల్లా సమితి సభ్యులు గుంపల్లి మునీశ్వరుడు యాకాంబ్ర చారి, రహేలా, జన్ను రవి, చింతకింది కుమారస్వామి అనంత రెడ్డి జాన్ పాల్, పరికిరాల రమేష్ మస్క సుదీర్ పార్థసారధి సువర్ణ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తండ్రీ, కూతురు సజీవ దహనం



**ప్రజాపక్షం/కాజీపేట:** కాజీపేట మండలం కడిపికొండ గ్రామంలో జరిగిన తండ్రి కూతుళ్ళ సజీవ దహన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. హైదరాబాదులో ఉండే రాజశ్రీ–ప్రవీణ్ దంపతులు.. రెండు రోజుల క్రితమే కడిపికొండకు వచ్చినట్లు తెలిసింది. వీరికి ఇద్దరు సంతానం కాగా కూతురి అన్నప్రాసన కార్యక్రమం కోసం వచ్చినట్లు సమాచారం. మంగళవారం కార్యక్రమం పూర్తి అయిన తర్వాత.. ఏమైందో ఏమో కానీ తెల్లవారుజామున.. ఇంట్లో నుంచి మంటలు వచ్చాయి. గమనించిన స్థానికులు.. పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు వచ్చేలోపే తండ్రి రాజశేఖర్, కూతురు రాజశ్రీ మంటల్లో కాలిపోయారు. కాగా కుటుంబ కలహాల నేపథ్యంలో అల్లుడు ప్రవీణ్ ఈ దారుణానికి ఒడిగట్టి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సుత్తితో మామను, భార్యను హత్య చేసిన అనంతరం, దానిని అగ్నిప్రమాదంగా చిత్రీకరించేందుకు నిందితుడు పెట్రోల్ పోసి నిప్పంటించినట్లు తెలుస్తోంది. సీఐ కిషన్ ఆధ్వర్యంలో పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. క్లూస్ టీం సభ్యులు సంఘటనా స్థలంలో కీలక ఆధారాలను సేకరించారు.



## నాటు సారా దందాపై దాడులు

**ప్రజాపక్షం/నెక్కొండ :** నెక్కొండ మండలంలోని హరిచంద్ తండాలో నాటు సారా తయారీ, విక్రయాలు బహిరంగంగా కొనసాగుతున్నామన్న సమాచారంతో నర్సంపేట ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ సిఐ నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నెక్కొండ సిఐ సన్నాయిల శ్రీనివాస్, ఎస్ఐ మహేందర్ వారి బృందం సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు 2000వేల లీటర్ల గుడుంబా పానకం, 50 కిలోల బెల్లం, 10 కిలోల పట్టిక, 20 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. ఈ వ్యవహారంలో రాజావత్ రాము, జాటోతు కిట్టయ్య, జాటోతు బిక్షపతి అనే ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. స్వాధీనం చేసుకున్న సారా, ఇతర సామాగ్రిని నర్సంపేట ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పోలీసులు స్పష్టం చేస్తూ గ్రామాల్లో నాటు సారా తయారీ విక్రయాలు చేపట్టే సంఘ వ్యతిరేక శక్తులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ



**ప్రజాపక్షం/వరంగల్ :** మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అభిప్రాయపడ్డారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధిలో బుధవారం క్రిస్టల్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన "ఈద్ కా తోఫా" కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై పేద ముస్లింలకు దుస్తులను బహుమతులుగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రంజాన్ పర్వదినం పరస్పర ప్రేమ, దయ, త్యాగానికి ప్రతీక అని సమాజంలో ఐక్యత, సోదరభావం మరింత బలపడేలా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని, పండుగల సందర్భంగా అవసరమైన సహాయాన్ని అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, ముఖ్యమంత్రి మైనారిటీల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను కొనియాడిన మంత్రి మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలకు 3500 "ఈద్ కా తోఫా"లను అందజేస్తున్నందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్ డా. సత్య శారద మాట్లాడుతూ, రంజాన్ మనుషుల్లో మనస్పూర్తి, కరుణ, పరస్పర గౌరవాన్ని పెంపొందించే పవిత్రమైన పర్వదినమన్నారు. సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందాలంటే పరస్పర సహకారం అవసరమని, ప్రభుత్వ పథకాలు అందరికీ చేరేలా అధికారులు కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఫుర్ఖాన్, సోమిశెట్టి ప్రవీణ్ కుమార్, చింతాకుల అనిల్ కుమార్ బస్వరాజు కుమార స్వామి ఆర్ డి వో సుమ, డిఎండబ్ల్యూ ఓ రమేష్, బల్దియా డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, తహసిల్దార్లు ఇక్బాల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పిన పల్లా



**ప్రజాపక్షం/జనగామ :** జనగామలోని పలు సమస్యలపై అసెంబ్లీలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి గళం విప్పారు. 2023 డిసెంబర్ నుండి ఇప్పటి వరకు రోడ్లపై గంపెడు మట్టికూడా పోయలేదని మండిపడ్డారు. ఎంత ర్‌ఆర్, సిఆర్‌ఆర్, పంచాయితీరాజ్, హ్యామ్, ఆర్అండ్‌బి రోడ్ల పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉందని, నియోజకవర్గంలో 131 గ్రామాలు, 2 పట్టణాలు, 42 వార్డులు ఉండగా ఎక్కడా సమస్యలు పరిష్కరించలేదన్నారు. జనగామలో బస్సుల సమస్య తీవ్రంగా ఉందని, రోజుకు కేవలం రెండు ట్రిప్పులు మాత్రమే నడుస్తున్నాయన్నారు. జనగామ, హుస్నాబాద్, హైదరాబాద్‌కు పలు బస్సులు కోరితే రోడ్లు బాగులేవని చెప్పి నిరాకరిస్తున్నారని, హుస్నాబాద్ వైపు వెళ్లే రోడ్డు వద్ద బ్రిడ్జి మరమ్మత్తుకు 90 లక్షలు కావాలని కోరగా ఆలస్యం చేశారని, చిటకోడూరు గ్రామానికి వెళ్లే రోడ్డు దయనీయ స్థితిలో ఉందని, ఎంఆర్‌ఆర్ కింద మంజూరు చేసి పనులు ప్రారంభించాలన్నారు. నాగిరెడ్డిపల్లి ప్రాంతానికి బస్సులు లేక విద్యార్థులు ఇతర జిల్లాలకు వెళ్లి చదువుకోవాల్సి వస్తుందని, గజ్వేల్ నుండి బచ్చన్నపేట మీదుగా హైదరాబాద్ మార్గంలో బస్సులు తగ్గించారని, మద్దూర్ సాలక్‌పూర్, దూల్మిట్ట ప్రాంతాల్లో బస్సు పెంచాలన్నారు. రోడ్డు పనుల్ని వెంటనే ప్రారంభించి పూర్తి చేయానలి హైవేలు మరమ్మత్తు చేయాలని, కోరారు.

**'వీర బైరాన్‌పల్లి'గా నామకరణం చేయాలని వినతి**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో విరోచిత పోరాటం చేసిన బైరాన్‌పల్లి పేరును వీర బైరాన్‌పల్లిగా నామకరణం చేయాలని, బైరాన్‌పల్లి, కూటిగల్, లింగాపూర్‌లోని చారిత్రికతను గుర్తించి అమరుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలని మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను భవిష్యత్తు తరాలకు తెలియజేసేలా పాఠ్యపుస్తకాల్లో బైరాన్‌పల్లి చరిత్రను చేర్చాలని, అమరవీరుల కుటుంబాలు, ప్రాణాలతో బయటపడిన వారికి ఆర్థిక సహాయం అందించాలన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించి పర్యాటకంగా అభివృద్ధి చేస్తే చరిత్రకు గుర్తింపుతో పాటు ఉపాధి అవకాశాలు పెరుగతాయన్నారు.

# ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు ఉండొద్దు



ధాన్యం కొనుగోలుపై అధికారులకు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి దిశా నిర్దేశం

**ప్రజాపక్షం/హనుమకొండ :** యాసంగి వరి ధాన్యం సేకరణలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులు ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో యాసంగి వరి ధాన్యం సేకరణపై వ్యవసాయ శాఖ. సివిల్ సప్లై మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ రైతులు యాసంగి వరి ధాన్యాన్ని విక్రయించే నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో ధాన్యం డబ్బులను చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలులో గన్నీ సంచులు కొరత లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. గ్రామ సమాఖ్య సంఘాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని నేరుగా మిల్లర్ల వద్దకు గాని ఎఫ్‌సిఐ కొనుగోలు కేంద్రం వద్ద గాని సకాలంలో డంపింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సొసైటీ గ్రామ సెక్రెటరీ, సెంటర్ ఇన్చార్జిలు, నోడల్ ఆఫీసర్, స్పెషల్ ఆఫీసర్ సమన్వయంతో పనిచేసి సరియైన రీతిలో రైతుల వద్ద వివరాలు సేకరించి ఆయా రైతులు ధాన్యాన్ని ఎక్కడికి తరలించాలో టోకెన్ పద్ధతి ద్వారా ముందుగానే తెలియజేయాలని అన్నారు. రైతుల ఆధార్ నెంబర్ ఆధారంగా ధాన్యం వివరాలు, వెహికల్ నెంబర్, సాగు చేసిన విస్తీర్ణం అమ్మకానికి వచ్చిన ధాన్యం వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి సక్రమంగా నమోదు చేయడం ద్వారా రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం విక్రయించడం జరుగుతుందని ఆమె తెలిపారు మిల్లర్లకు పోయే ధాన్యం తిరిగి పంపించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా హమాలీల కొరత లేకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. జిల్లా మొత్తంలో హమాలీలకు రేటును నిర్ధారించి రైతులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం సేకరణలో సంబంధిత శాఖలు సమన్వయంతో ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బంది కలగకుండా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, డీఆర్డీవో మేన శ్రీను, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వాజిద్ అలీ, సివిల్ సప్లై కార్పొరేషన్ జిల్లా మేనేజర్ మహేందర్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి అనురాధ, ఇతర శాఖల అధికారులు, ఐకెపి కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.


# వెంకటాపూర్‌లో భూ ఆక్రమణదారులపై చర్యలు

సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి డిమాండ్



**ప్రజాపక్షం/అయినవోలు :** హనుమకొండ జిల్లా అయినవోలు మండలం వెంకటాపురం గ్రామంలో ఆక్రమణకు గురైన 138 ఎకరంలో ప్రభుత్వ సీలింగ్ భూమిని రక్షించాల్సిన బాధ్యతల్లో ఉండి అట్టి బాధ్యతలు నెరవేర్చకుండా ఆక్రమణదారులకు సహకరిస్తున్నవారి పైన చర్యలు తీసుకోవాలని భారతక మ్యూనిస్టు పార్టీ సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. బుధవారం ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని పార్టీ నాయకత్వ బృందంతో కలిసి సందర్శించారు. అనంతరం అయినవోలు తహసిల్దార్‌ను కలిసి సమస్య తీవ్రతను, ఇప్పటివరకు అధికారులు చేసిన విచారణను తెలుసుకున్నారు. వారం రోజుల్లో ఆక్రమణదారులపై చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఎమ్మార్వో సిపిఐ బృందానికి తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి భిక్షపతి మాట్లాడుతూ కోట్లాది రూపాయల విలువచేసే సారవంతమైన భూమిని పేదలకు దక్కకుండా పలుకుబడి కలిగిన రాజకీయ నాయకులు, కొంతమంది రెవెన్యూ అధికారులు కూడబలుక్కొని అన్యాయం చేశారని అన్నారు. ఇది తీవ్రమైన నేరమని, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత 20 ఏళ్లుగా గ్రామ దళితులు, ఇతర పేదలు అనేక రూపాల్లో ఈ భూమి కోసం ఆందోళనలు చేస్తున్నారని, గత ఆరు నెలలుగా సిపిఐ ఆధ్వర్యంలో అధికారుల దృష్టికి సమస్య తీవ్రతను తీసుకెళ్లడం జరిగుతుందని విచారణ జరుగుతున్నామని చెప్తున్నారు తప్ప ఇప్పటివరకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం కబ్జాదారుల కొమ్ము కాయడమేనని అన్నారు. గ్రామానికి చెందిన పలుకుబడి కలిగిన ఒక కుటుంబం సుమారు 100 ఎకరాలకు సొంతదారుడుగా చలామణి అవుతున్నాడని, వీరికి ఇట్టి ప్రభుత్వ సీలింగ్ అసైన్డ్ భూమి ఎలా వచ్చిందో చెప్పడానికి స్థానిక రెవెన్యూ కార్యాలయంలో రికార్డులు కూడా లేవని, అత్యంత తప్పుడు పద్ధతుల్లో ఆక్రమణదారులు ఇట్టి భూమిని పొందారు అని అన్నారు. నిలువ నీడలేని నిరుపేద 50 గజాల ప్రభుత్వ భూమిలో గుడిసె వేసుకుంటే బుల్డోజర్లతో అట్టి గుడిసెను కూలగొట్టి కేసులు పెట్టి జైల్లో పాలు చేసే అధికార యంత్రాంగం వందల ఎకరాలు ఆక్రమించుకున్న వ్యక్తులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏమిటి అని ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఇట్టి భూమి పేదలకు దక్కేంతవరకు వివిధ రూపాల్లో పోరాటం కొనసాగుతుందని, ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో పార్టీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లి చర్చిస్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఎదునూరి వెంకటరాజం, కొట్టెపాక రవి,అల్వాల రాజు, మాదాసు యాకూబ్, శ్రీనివాసు, వెంకటయ్య పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/జనగామ :** మొక్కజొన్న రైతులకు మద్దతు ధర లభించక తీవ్రంగా నష్టపోతున్నందున తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర అందేలా చూసి మనోధైర్యం కల్పించాలని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ప్రభుత్వాన్ని కోరారు. అసెంబ్లీలో ఆయన మొక్కజొన్న రైతులు పడుతున్న ఇబ్బందులపై మాట్లాడారు. గతంతో పోలిస్తే తెలంగాణలో మొక్కజొన్న సాగు పెరిగిందని, రాష్ట్ర వ్యాప్తంగా 11లక్షల 72వేల ఎకరాల్లో సాగవుతుండగా 10లక్షల మంది రైతులు మొక్కజొన్న సాగు చేస్తున్నారన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే 3లక్షల 50వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగవుతుందని, అయితే రైతులకు మద్దతు ధర లభించక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మద్దతు ధర రూ.2400 కాగా రూ.1600 నుండి 1700కే కొనుగోలు చేస్తున్నారని, దీనితో రైతులు క్వింటాలుకు ఏడు నుండి ఎనిమిది వందల రూపాయలు నష్టపోతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే మొక్కజొన్న కొనుగోలు కోసం కేంద్రాలు ఏర్పాటు చేయడం వలన రైతులకు మేలు జరిగే అవకాశం ఉందన్నారు. కడియం శ్రీహరి విజ్ఞప్తిపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పందించి ఇది అత్యంత కీలకమైన అంశమని, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఆవష్యకతను ప్రభుత్వం పరశీలిస్తుందన్నారు. తప్పక మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు న్యాయం కలిగస్తామన్నారు.

## రీ సర్వేకు రైతులు సహకరించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ప్రజాపక్షం/ములుగు :** మల్లంపల్లి మండల పరిధిలోని రామచంద్రపురం భూసమస్యల శాశ్వత పరిష్కారం కోసం రీ సర్వేకు రైతులు సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. గురువారం మల్లంపల్లి మండలం రామచంద్రాపూర్ గ్రామంలోని రైతు వేదికలో రామచంద్రపురం గ్రామంలోని 10500 ఎకరాల వ్యవసాయ భూమి రీ సర్వే, హద్దులు గుర్తించుటకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గ్రామ ప్రజలతో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రామచంద్రపూర్ భూములను రీ సర్వే నిర్వహించే భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు. గతంలో అనేక కారణాల వలన చాలా మంది రైతులకు పట్టా పాస్ బుక్కులు రాకపోవడంతో అనేక ఇబ్బందులు పడ్డారని వాటన్నిటికీ శాశ్వత పరిష్కారం చూపించే విధంగా 10వేల 500 ఎకరాల వ్యవసాయ భూమిని 9 బ్లాక్‌లుగా ఏర్పాటు చేసి 9 సర్వే బృందాలను ఏర్పాటు చేసి ఒక రోజు 50 నుండి 75 మంది పట్టాదారుల భూములను రీ సర్వే చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని సూచించారు. రీ సర్వే నిర్వహించడానికి గ్రామస్తులు రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, ఆర్‌డిఓ వెంకటేష్, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, రామచంద్రపూర్, దేవనగర్, భూపాల్‌నగర్, గుర్తుర్ తండా, శివ తండా సర్పంచ్‌లు దొంతి స్వరూప, సంతోష్, రమణారెడ్డి, రాజు నాయక్, భాస్కర్, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ



**ప్రజాపక్షం/లింగాలఘణపురం :** మండలంలోని నెల్లుట్ల గ్రామంలోని గల జెడ్‌పిహెచ్‌ఎస్, పాఠశాలలో జరిగే పదవ తరగతి, వార్షిక పరీక్ష కేంద్రాలను జనగామ జిల్లా కలెక్టర్, సురేష్ కుమార్ ఝా బుధవారం అకస్మాత్తుగా తనిఖీ చేశారు. అనంతరం, పరీక్షల నిర్వహణ హాజరు వివరాలు విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు ప్రశ్నాపత్రాల పంపిణీ విధానం పర్యవేక్షణ ఏర్పాటును సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పరీక్ష కేంద్రాల్లో, ప్రశ్నపత్రాల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. పరీక్ష కేంద్రాలలో విద్యుత్ సరఫరా సక్రమంగా ఉండేలా చూసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగుమట్లపై యథాతథ స్థితి

### తీర్పును వెలువరించిన హైకోర్టు

**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఖమ్మం జిల్లా వెలుగుమట్ల రెవెన్యూ పరిధిలోని భూదాన్ భూముల్లో ఇండ్ల కూల్చివేతలకు సంబంధించి ప్రభుత్వ తీరుపై రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం అసహనాన్ని వ్యక్తం చేసింది. బాధితులందరికీ న్యాయం చేయాలని కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్లకు స్పష్టమైన దిశా నిర్దేశం చేసింది. ఈ భూములపై యథాతథస్థితిని కొనసాగించాలని కోర్టు ఆదేశించింది. 311 మందికే కాకుండా లబ్ధిదారులందరికీ న్యాయం చేయాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. వెలుగుమట్లలోని పేదల ఇండ్ల కూల్చివేత జాతీయ స్థాయిలో చర్చనీయాంశమైంది. ఫిబ్రవరి 24న వెలుగుమట్ల రెవెన్యూలోని భూదాన్ భూముల్లో యుద్ధాన్ని మైమరిపించే రీతిలో పోలీసులు మోహరించి దాదాపు 700 ఇండ్లను కూల్చివేశారు. దీనికి సంబంధించి పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రభుత్వం విమర్శలను ఎదుర్కొంది. కోర్టు తీర్పు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి వైఖరిని అవలంభించనుందో తేలాల్సి ఉంది.

## మధిరలో వడగండ్ల వాన



**ప్రజాపక్షం/ మధిర :** మధిర పట్టణం, మండలంలో బుధవారం సాయంత్రం భారీ వడగండ్ల వాన కురిసింది. ఒక్కసారిగా ఉరుములు, గాలిదుమారంతో కూడిన వడగండ్ల వాన కురిసి వాతావరణం చల్లబడటంతో పట్టణవాసులు ఉక్కపోత నుండి కొంత ఉపసమనం పొందారు. భారీ వడగండ్ల వాన కురవడంతో పెద్దలు, పిల్లలు వడగండ్లను చూసి కేరింతలు కొట్టారు. అయితే మధిర మండలంలో కురిసిన అకాల వర్షానికి మొక్కజొన్న పంటకు కొంత నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈదురుగాలులు, ఉరుములు వడగండ్లతో కురిసిన అకాల వర్షం వలన చేతికొచ్చిన మొక్కజొన్న పంటకు తీవ్ర నష్టం ఏర్పడిందని రైతులు లబోదిబోమంటున్నారు. అకాల వర్షంతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## జాతీయ రహదారి 930పి భూసేకరణపై రైతుల ఆవేదన

### అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి

**ప్రజాపక్షం/కారేపల్లి :** హైదరాబాద్– వలిగొండ నుండి కొత్తగూడెం వరకు మంజూరైన జాతీయ రహదారి 930పి నేషనల్ హైవే పనుల్లో భాగంగా భూసేకరణ ప్రారంభమైంది. ఈ క్రమంలో కారేపల్లి మండల పరిధిలోని రైతుల భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటోంది. అయితే ప్రస్తుత మార్కెట్ ధర ఎకరానికి సుమారు 30లక్షల రూపాయలు ఉన్నప్పటికీ, అధికారులు కేవలం 11లక్షల రూపాయలు మాత్రమే నిర్ణయించడం వల్ల గిరిజన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై పోలంపల్లి సర్పంచ్ దారావత్ హేమలత, మాజీ సర్పంచ్ ధారావత్ భద్రు నాయక్ ఆధ్వర్యంలో బుధవారం రైతులు ఖమ్మం ఆర్డీవో, అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. రైతులకు న్యాయం చేయాలని కోరగా, అదనపు కలెక్టర్ స్పందిస్తూ గిరిజన రైతులకు తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో రైతులు మల్చూర్, సుదీప్, సోమల, రాందాస్, జరపల వీరన్న, రమేష్, రాజేష్, దేవా, బానోత్ హౌసింగ్, పులి వీరన్న, లాల్‌సింగ్, భద్రు దేవులాల్, వీరు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పఠన సామర్థ్యంపై దృష్టి సారించాలి: కలెక్టర్



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** విద్యార్థులు పఠన సామర్థ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. బుధవారం ఆయన మండలంలో పర్యటించారు. ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న మౌలిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల భవనాల పై పెచ్చు ఊడిపోవడం, పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం కోయగూడెం ప్రాథమిక బాలుర ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన 9వ తరగతి విద్యార్థులతో ఇంగ్లీష్, తెలుగు పాఠ్యపుస్తకాలను చదివించి సామర్థ్యాన్ని పరిశీలించారు. పాఠ్యాంశాలు చదివే క్రమంలో విద్యార్థులు తడబడుతుండటంతో ఆయన ఉపాధ్యాయులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల చదువుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. అవసరమైన వారిని ఆస్పత్రులకు రిఫర్ చేయాలని వైద్యులకు సూచించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన వెంట మండల ప్రత్యేకాధికారి శ్రీరామ్, తహసీల్దార్, ఎంపిడిఒ, హెచ్‌ఎం పాల్గొన్నారు.

## అటవీ, రెవెన్యూ భూ వివాదాల పరిష్కారానికి చర్యలు

### అధికారులతో సమీక్షించిన కలెక్టర్



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** అటవీ, రెవెన్యూ భూ వివాదాలు పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల డిఎఫ్‌వోలతో కలిసి అటవీ, రెవెన్యూ భూముల సరిహద్దులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ, అటవీ భూమి సరిహద్దుల్లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం తగు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కనకగిరి ఘాట్ అటవీ ప్రాంతం సంబంధించి కొంత భాగం భూమి రికార్డ్ సరిహద్దులు సరిగ్గా నమోదు కాలేదని తెలిపారు. ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల్లో సమాంతరంగా సర్వే నిర్వహించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అటవీ, రెవెన్యూ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ సిబ్బందితో కూడిన బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. వీరు 15 రోజుల్లో సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కోర్టు కేసులు మినహాయించి రెవెన్యూ, అటవీ శాఖల మధ్య ఉన్న భూ వివాదాల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పరిష్కారమయ్యే సర్వే నెంబర్ వివాదాలను రెవెన్యూ, అటవీ అధికారులు మండలాల వారిగా ఎంపిక చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఖమ్మం డిఎఫ్‌వో సిద్దార్థ్ విక్రం సింగ్, కొత్తగూడెం డిఎఫ్‌వో కృష్ణా గౌడ్, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'ఎండైనా...నీళ్లు నిండుగా'

# చిన్న జాగ్రత్తతో పదిలంగా భూగర్భజలాలు

### నీటి వృథాపై సిపిఐ నిర్ణయంతో జలకళ

### తూములను సైతం పటిష్టపరిచిన ఇరిగేషన్

### చేపల కోసం నీరొదిలితే కరువు కష్టాలే

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఎండకాలం వస్తే నీటి సమస్య తీవ్రంగా మారుతోంది.చెరువులు ఎండిపోయి భూగర్భజలాలు అడుగంటి నీటి సమస్య ఏర్పడుతుంది. కానీ ఏదులాపురం మునిసిపాలిటీలో మిని ట్యాంక్‌బండ్‌గా పేరుగాంచుతున్న ఏదులాపురం చెరువు జల కళను సంతరించుకొని ఎర్రటి ఎండలోనూ నిండుకుండలా ఉంది. ఇందుకు ఇక్కడి సిపిఐ నీటి వృథాపై తీసుకున్న నిర్ణయం నీటి నిల్వకు దోహదపడిందనే చెప్పాలి. చెరువులోని చేపలు పట్టేందుకు తూముల ద్వారా నీటిని వదలకుండా తీసుకున్న జాగ్రత్తలు భూగర్భజలాలు పదిలంగా ఉండేలా చేశాయి. అలాగే వర్షపు నీటి నిల్వ, కాలువల శుభ్రపరిచిన పనులు ముందుగానే చేపట్టడంతో నీటి నిల్వలు నిలిచాయి. కానీ చెరువు చుట్టూ ఉన్న ఆక్రమణలతో నీటి నిల్వలకు ఆటంకంగా మారింది.

**సిపిఐ నిర్ణయంతో నీటి వృథాకు చెక్...**

గత ఎండాకాలంలో చెరువు ఎండిపోయి ఏర్పడిన నీటి కటకటపై ఇక్కడ



సిపిఐ తీసుకున్న నిర్ణయం నీటి నిల్వలు ఉండేందుకు దోహదపడింది. తూముల ద్వారా నీటిని బైటికి వదలకుండా తీసుకున్న కట్టుదిట్టమైన కృషి ఫలించింది. అలాగే ఏదులాపుం మునిసిపాలిటీ కౌన్సిల్ సమావేశంలో సిపిఐ కౌన్సిలర్లు గళమెత్తిన నేపథ్యంలో అధికారులు చొరవ చూపారు. ప్రధానంగా సిపిఐ 28వ వార్డు కౌన్సిలర్ దండి రంగారావు కృషితో ఇరిగేషన్ అధికారులు పాడైపోయిన తూమును పటిష్టంగా మరలా నిర్మాణం చేశారు. ఈ నేపథ్యంలో ఏదులాపురంతో పాటు చెరువు చుట్టు ఉన్న వార్డులలో భూగర్భ జలాలు సమృద్ధిగా ఉన్నాయి. అలాగే చెరువు కిందివైపు ఉన్న వరంగల్‌క్రాస్ రోడ్, పెద్దతండాతో పాటు వాటి పరిధిలలోని కాలనీలలోని బోర్లలో నీరు పుష్కలంగా ఉన్నాయి. అంతేకాకుండా మంచినీటి సౌకర్యం అందిచేందుకు ఏర్పాటు చేసిన రక్షిత మంచినీటి పథకానికి నీరు అందుతోంది. దీంతో 35గ్రామాలకు స్వచ్ఛమైన మంచినీరు సరఫరా అవుతోంది.

**చేపల కోసం నీరొదిలితే కష్టాలే...**

కొద్దిమంది లాభం కోసం చెరువు నుంచి నీరొదిలితే కరువు కష్టాలు ఏర్పడి భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని, ఆవేదన వ్యక్తమవుతోంది. అలాగే ఇదే విషయాన్ని నీటి వనరుల శాఖ అధికారులు నొక్కి చెబుతున్నారు. ఈ విషయం చెరువు భాగస్తులకు కొంచెం కష్టంగా అనిపించినా అదే నిజమనే చెప్పాలి. అయితే ఇటీవల చేపల వ్యాపారం ప్రాధాన్యం పెరగడంతో చెరువుల్లో వాటి పెంపకం పెరిగింది. వాస్తవానికి చెరువులో చేపలు పోసుకున్న వారికి, నీరు తగ్గాలని చూస్తుంటారు. వారి వైపు నుంచి ఇది బాగానే ఉన్నా ప్రజలకు మాత్రం ఇబ్బందికరమైన అంశమే. ఏది ఏమైనప్పటికీ భూగర్భజలాల ముప్పును తెచ్చుకోవడం మాత్రం సరైన విషయం కాదనే చెప్పాలి. ఈ నేపథ్యంలో చేపలా?, నీరా? అని చూస్తే నీరు అనే డిమాండ్ వ్యక్తమవుతోంది.

## రైతులకు జరగబోతున్న మేలు

### 'ప్రజాపక్షం' కథనంతో కదిలిన డొంక

ప్రజాపక్షం ఎఫెక్ట్

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఖమ్మంరూరల్ మండలం గూడూరుపాడులోని పిట్టలవారిగూడెం రైతులకు తెలీకుండా చేసిన భూ బదలాయింపు, లోన్ పొందిన వ్యహారంపై 'ప్రజాపక్షం' దినపత్రిక పతాకస్థాయిలో డిసిసిబి బ్యాంక్‌లో లోన్ స్కాం అనే కథనాన్ని ప్రచురించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో వెలుగులోకి తెచ్చిన ఘటనతో తీగలాగితే డొంక కదిలింది. సదరు రైతులకు భూమి చేసేందుకు చేపించుకున్న వ్యక్తి ఒప్పుకున్నట్లు సమాచారం. ఇందులో బ్యాంక్ నిర్వాహకులను తప్పుదారి పట్టించినట్లుగా గుర్తించారు. ఇదిలా ఉండగా ఈ విషయంపై సదరు బాధితులు తహసీల్దార్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. కాగా అక్షరాలుగా మలిచి పరిష్కార మార్గం చూపిన 'ప్రజాపక్షానికి' బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. 'ప్రజాపక్షం అక్షరసత్యాలపై సైతం పలువురు అభినందనలు తెలిపారు.

## పండుగ వేళ ప్రజలకు అసౌకర్యాలు కలగకుండా చూడాలి

### పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలి

### అధికారులు సమన్వయంతో పండుగల ఏర్పాట్లు చేయాలి

### ఎమ్మెల్యే కూనంనేని



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ఉగాది, రంజాన్ పర్వదినాలను పురస్కరించుకుని నియోజవర్గ పరిధిలోని దేవాలయాలు, మసీదులు, ఈద్గాల వద్ద పారిశుధ్య పనులు చేయాలని కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాల్లో ఉన్న ఆయన బుధవారం ఫోన్ ద్వారా కార్పొరేషన్, పంచాయితీరాజ్, విద్యుత్, పోలీస్ శాఖల అధికారులతో మాట్లాడారు. పండుగ రోజుల్లో భక్తులకు, ముస్లీం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రార్థనా స్థలాల వద్ద ప్రత్యేక విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరాలో అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మునిసిపల్, పంచాయితీ అధికారులకు సూచించారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా శాంతిభద్రతల పరిరక్షణ కోసం పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను ఆదేశించారు. నియోజకవర్గ ప్రజలంతా పండుగలను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని, ఈ మేరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. ఉగాది పండుగ ప్రజలందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. బుధవారం ఆయన భద్రాద్రి ప్రజలకు, నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ప్రకృతి పులకించే ఈ వసంత కాలంలో ప్రారంభమయ్యే శ్రీ పరాభవ నామ సంవత్సరం రాష్ట్ర ప్రజలందరికీ పాడిపంటలతో పాటు సుఖ సంతోషాలను అందించాలని కోరారు. షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడి జీవితంలోని కష్ట సుఖాలను సమానంగా స్వీకరించాలని నేర్పుతుందని, అదే స్ఫూర్తితో నియోజకవర్గాభివృద్ధికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా తాను నిరంతరం శ్రమిస్తానని, తెలంగాణ సంస్కృతి అద్దం పట్టేలా పండుగను జరుపుకోవాలని సూచించారు. కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నట్లు ఆయన వివరించారు.

## మహిళా సాధికారత కోసం కృషి

### పురుషులతో మహిళలు సమానంగా రాణించాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** మహిళలు విద్యా, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో రాణించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా అన్నారు. ప్రగతి గ్రామసమాఖ్య ఆధ్వర్యంలో గౌతంపూర్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ సమాజంలో మహిళలకు మరింత గౌరవం పెరగాలని, మహిళల పట్ల వివక్షను రూపుమాపాలని, మహిళలపై లింగ వివక్ష చూపుతున్న హీన సంస్కృతిని పారద్రోలేందుకు కలిసికట్టుగా పోరాడి మహిళా సాధికారతకు సహకరించాలన్నారు. ఏడు సార్లు లోక్‌సభ సభ్యురాలిగా గెలుపొందిన గీతా చటర్జీ లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలు రెండింటిలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కోసం చేసిన పోరాటం స్ఫూర్తితో చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించినప్పుడే వివక్ష రూపుమాప బడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. విఒఎ పద్మ, రత్నకుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఎఐటియూసి బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లిఖార్జున రావు, గౌతంపూర్ సర్పంచ్ కల్యాణి, విద్యానగర్ సర్పంచ్ భూగ్యా శాంతి, వసుంధర సుమంగళి షాపింగ్ మాల్ తాటిపల్లి శంకర్ బాబు దంపతులు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, విద్యానగర్ ఎస్‌కేటి జ్యూయలరీ దోసపాటి క్రాంతి, డాక్టర్లు సాగరిక, నేహా పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లు సంఘటితం కావాలి

### రాష్ట్ర కన్వీనర్ కవిత పిలుపు



**ప్రజాపక్షం/ ఖమ్మం :** ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడానికి, హక్కుల సాధనకు ఆశా వర్కర్లు సంఘటితమై పోరాటాలు చేయాలని రాష్ట్ర ఆశా వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర కన్వీనర్ నకిరేకంటి కవిత పిలుపునిచ్చారు. ఏదులాపురంలోని సిపిఐ కార్యాలయంలో ఆశా వర్కర్ల సమావేశం బుధవారం జరిగింది. 2023 ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆశా వర్కర్లకు నెలకు రూ. 18వేలు ఇస్తామని హామీ ఇవ్వడంతో పాటు ఇతరత్రా సౌకర్యాలు కల్పిస్తామని తెలిపిన ఇంత వరకు ఏ ఒక్క హామీని అమలు చేయలేదని కవిత తెలిపారు. పాలకులకు ఎన్నికలప్పుడు మాత్రమే ఆశా వర్కర్లు గుర్తుకు వస్తున్నారని మిగిలిన సమయాల్లో సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీసం కాంట్రాక్ట్ వర్కర్లుగానైనా గుర్తించి కనీస వేతనాన్ని అమలు చేయడంతో పాటు హెల్త్ ఇన్సూరెన్స్, జీవిత బీమాను అమలు చేయాలని కవిత డిమాండ్ చేశారు. అర్హతను బట్టి ప్రభుత్వ ఉద్యోగాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. సమావేశంలో ఓరుగంటి శ్రావణి ని జిల్లా అధ్యక్షురాలిగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఝాన్సీ, కోశాధికారిగా జానకమ్మను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకురాలు హుసేని తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్‌దారులు....ఉద్యమాలకు సిద్ధం కండి

### రాష్ట్ర కార్యదర్శి మేరీ ఏసుపాదం పిలుపు

### 25న నిరసన, ఆందోళన




**ప్రజాపక్షం/ ఖమ్మం :** పెన్షనర్ల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరితో పాటు కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన చట్టాల రద్దు కోరుతూ పింఛన్‌దారులు ఆందోళనకు సిద్ధం కావాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్‌జిపిఏటి) రాష్ట్ర కార్యదర్శి మేరీ ఏసుపాదం పిలుపునిచ్చారు. గతేడాది పార్లమెంటులో ఆమోదించిన పెన్షన్ వ్యాలిడేషన్ యాక్ట్ పెన్షనర్ల పాలిట మృత్యుపాశం లాంటిదని ఈ చట్టానికి వ్యతిరేకంగా మార్చి 25న దేశ వ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు చేయాలని అఖిల భారత పెన్షనర్ల సంఘం పిలుపునిచ్చిందని ఆమె తెలిపారు. బుధవారం ఖమ్మం కృషి భవన్‌లో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘ సమావేశం జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశంలో మేరీ ఏసుపాదం మాట్లాడుతూ ఉద్యోగ విరమణ బకాయిలను సత్వరమే చెల్లించాలని పెండింగ్ డిఏను మంజూరు చేసి ఏక కాలంలో చెల్లింపు జరిగేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. హెల్త్ స్కిమ్‌ను ఇహెచ్‌ఎస్‌గా మార్చి పెన్షనర్ల సంఘాల నుండి ఆరుగురికి ప్రాతినిధ్యం కల్పించాలని పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేయాలని పిఆర్‌సిని తక్షణం ఆమోదించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షనర్లకు ట్రెజరీ ద్వారా మార్కెట్ కమిటీ, గ్రంథాలయ ఉద్యోగులకు చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి రాయల రవికుమార్, ఆర్థిక కార్యదర్శి గుర్రాల శ్రీను, నాయకులు పెదమాళ్ల సత్యనారాయణ, ఊడుగు వెంకటేశ్వర్లు, తాడి అంజలి, వెంకటేశ్వర్లు, కనపర్తి నాగప్రసాద్, ఊడుగు సుధాకర్, వీరభద్రరావు, వెంకటేశ్వరరావు, మెచ్చా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్‌లో చిత్ర పటాల ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ప్రముఖ పాత్రికేయుల, సంపాదకుల ఫోటోలను ఆవిష్కరించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి నగర కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి హాజరయ్యారు. ఈ సందర్భంగా దీపక్ చౌదరి మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకమైందన్నారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో పాత్రికేయుల చిత్ర పటాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజెఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, నాయకులు అంతోటి శ్రీను, అర్వపల్లి నగేష్, వి. సామ్రాట్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రిలో నేటి నుండి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలు

### కొనసాగుతున్న శ్రీరామ నవమి ఏర్పాట్లు

### పట్టణంలో స్వాగత ద్వారాలు ఏర్పాటు

### 27న శ్రీరామ నవమి, 28న పట్టాభిషేకం

### ఉత్సవాలకు రానున్న ముఖ్యమంత్రి, గవర్నర్

### భక్తులకోసం సకల సౌకర్యాలు

**ప్రజాపక్షం/భద్రాచలం :** దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాచల శ్రీ సీతారామ చంద్ర స్వామివారి ఆలయంలో నేటి నుండి వసంత పక్ష ప్రయుక్త, నవాహ్నిక బ్రహ్మోత్సవాలు ప్రారంభంకానున్నాయి. దీంతో భద్రాచలం పట్టణంలో పండుగశోభ సంతరించుకుంది. పట్టణాన్ని సర్వంగా సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఇంజనీరింగ్ పనులు ఇప్పటికే పూర్తికాగా మిథిలా స్టేడియం, ఆలయ చుట్టు ప్రకారాల వద్ద పనులు కొనసాగుతున్నాయి. వేసవిని దృష్టిలో పెట్టుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఛాందినీ వస్త్రాలతో చూడ ముచ్చటగా పందిళ్లు ఏర్పాటు చేస్తున్నారు. గాలిగోపురంతోపాటు చుట్టూ ప్రాకారాలకు విద్యుత్ దీపాలు అలంకరించారు. దీంతో ఆ ప్రాంతమంతా దేదీప్యమానంగా వెలుగులు విరజిమ్ముతోంది. పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద స్వాగత ద్వారాలు ఏర్పాటు చేశారు. అంతే కాకుండా శ్రీరామనవమి వేడుక తెలిసే విధంగా రాష్ట్రవ్యాప్తంగా వాల్ పోస్టర్లు అంటించడంతో పాటు బ్యానర్లు, హోర్డింగ్‌లు






ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్సవాల తొలిరోజు పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయమే వేపపూత ప్రసాద వినియోగం, శ్రీ సీతారామచంద్ర స్వామివార్ల మూల వరులకు ప్రంచామృతాభిషేకం నిర్వహించనున్నారు. సాయంత్ర వేళ నూతన పంచాగ శ్రవణం చేస్తారు. వసంత పక్ష బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో నిత్యకల్యాణాలను రద్దు చేశారు.

**27న రామ నవమి :** ఈ నెల 27వ తేది శ్రీరామ నవమి, 28న పట్టాభిషేక మహోత్సవాలు నిర్వహించనున్నారు. మార్చి 23న మండల లేఖ యాగశాల, అలంకరణలు, 24న గరుడ ధ్వజ పట లేఖనం, ఆవిష్కరణ, 25న అగ్ని ప్రతిష్ట, ధ్వజారోహణం, 26న ఎదుర్కోలు ఉత్సవం జరిపిస్తారు. 27న రామ నవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరగనుండగా,రామదీక్ష ప్రారంభిస్తారు. 27న పట్టాభిషేకం జరిపిస్తారు. 29న సదస్యం, 30 తెప్పోత్సవం, చోరోత్సవం, 31న ఊంజల్ సేవ, ఏప్రిల్ 1 వసంతోత్సవం, 2న చక్రతీర్థం ద్వాదశ ప్రదిక్షణలు, ఆరాధనలు శ్రీ పుష్పయాగంతో బ్రహ్మోత్సవాలకు పరిసమాప్తి పలుకుతారు.

**ముఖ్యమంత్రి, గవర్నర్ రాక :** భద్రాద్రిలో అంగరంగవైభవంగా జరిగే శ్రీరామ నవమికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పట్టాభిషేక మహోత్సవానికి గవర్నర్ శివప్రతాప్ శుక్ల రానున్నారు. ఈ మేరకు వారిరువురికి నేడు దేవస్థానం వైదిక సిబ్బంది వేదాశీర్వచనాలు అందించి ఇఓ దామోదరావు ఆధ్వర్యంలో వేడుకలకు రావాల్సిందిగా రాజపత్రాలను అందిస్తారు.

# ఐపిఎల్ సందడి షురూ..

**ముంబై:** ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపిఎల్) సందడి మొదలైంది. మరో పది రోజుల్లో మొదలు కానున్న 19వ సీజన్ కోసం జట్లన్నీ అస్త్రశస్త్రాలతో సిద్ధమవుతున్నాయి. ఈనెల 28 నుంచి ప్రారంభ మయ్యే ఐపిఎల్ కోసం ఆయా జట్ల క్రికెటర్‌లు సన్నాహాలు షురూ చేశారు. దేశవాళీ క్రికెటర్లు ఇప్పటికే ప్రాక్టీస్‌లో చెమటోడుస్తుండగా, అంతర్జాతీయ క్రికెటర్లు తమ తమ ఫ్రాంచైజీలతో చేరుతున్నారు. సీజన్‌కు ముందు డిఫెండింగ్ చాంపియన్ ఆర్‌సిబికి హాజిల్‌వుడ్ రూపంలో ఎదురుదెబ్బ తాకగా, ఎస్‌ఆర్‌హెచ్ కొన్ని మ్యాచ్లకు ప్యాట్ కమిన్స్ అందుబాటులో లేని పరిస్థితి ఏర్పడింది. గత సీజన్‌ల లాగే చెన్నై ఐకాన్ ధోనీ రిటైర్మెంట్ ఊహాగానాలు వెలువడుతుండగా, 'ముంబై చా రాజా' రోహిత్‌శర్మ ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. రాజస్థాన్ రాయల్స్‌తో తన బంధాన్ని తెంచుకున్న చెటా సంజూ శాంసన్..ఈసారి చెన్నై తరఫున అదరగొట్టేందుకు సై అంటున్నాడు.



### ఆరంభ మ్యాచ్‌లకు ఆసీస్ పేస్ జోడీ దూరం



మరో పదిరోజుల్లో మొదలుకానున్న ఐపిఎల్ –19వ సీజన్‌కు ముందు ఆరంభ మ్యాచ్ ఆడనున్న డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సిబి), సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్‌హెచ్) జట్లకు బౌలింగ్ కష్టాలు తప్పేలా లేవు. ఈ జట్లకు ఆడుతున్న ఆస్ట్రేలియా పేస్ ద్వయం పాట్ కమిన్స్, జోష్ హాజిల్‌వుడ్ ఐపిఎల్ ప్రారంభ మ్యాచ్‌లకు దూరమవనున్నారని తెలుస్తున్నది. గత రెండు సీజన్‌లుగా ఎస్‌ఆర్‌హెచ్ సారథిగా వ్యవహరిస్తున్న కమిన్స్.. వెన్ను గాయం కారణంగా నిరుటి యాషెస్ సిరీస్ నుంచి క్రికెట్‌కు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. అతడింకా పూర్తిస్థాయిలో కోలుకోలేదు. ఇక తొడ కండరాలు, కాలి మడమ గాయంతో ఐదునెలలుగా ఆటకు దూరమైన హాజిల్‌వుడ్ సైతం ఇంకా పూర్తిస్థాయి ఫిట్‌నెస్ సాధించలేదు. ఐపిఎల్ రెండో అంచెలో ఈ ఇద్దరూ ఆయా జట్లతో కలిసే అవకాశమున్నట్టు వార్తలొస్తున్నాయి.

### రాజస్థాన్‌ను అందుకే వీడా : సంజూ

తన కెరీర్ ఆరంభం నుంచి నిరుటి సీజన్ దాకా ఐపిఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడిన మాజీ సారథి సంజూ శాంసన్ ఆ జట్టును వీడటానికి గల కారణాలపై తొలిసారిగా నోరువిప్పాడు. శాంసన్ మాట్లాడుతూ.. 'రాజస్థాన్ ఆటగాళ్లు, కోచింగ్, ఇతర సహాయక సిబ్బందిలో చాలామందితో నాకు సత్సంబంధాలున్నాయి. నా కెరీర్‌లో రాయల్స్‌కు వ్యతిరేకంగా ఆడుతుండటం ఇదే మొదటిసారి. కానీ మైదానంలో భావోద్వేగాలు నా ఆటను ప్రభావితం చేయలేవు. రాయల్స్‌లో నా సమయం ముగిసిందని నేను భావించా. అందుకే ఆ జట్టు నుంచి బయటకు వచ్చా. ఇప్పుడు మేం ముఖాముఖి ఎదురుపడితే నేను మిగతా ప్రత్యర్థుల మాదిరిగానే ఆ జట్టుపై అత్యుత్తమ క్రికెట్ ఆడేందుకు ప్రయత్నిస్తా' అని తెలిపాడు. ఐపిఎల్ సీజన్ వేలానికి ముందు ట్రేడ్ డీల్ ద్వారా చెన్నైకి మారిన ఈ కేరళ స్టార్.. సూపర్ కింగ్స్ మాజీ సారథి ధోనీ నుంచి నేర్చుకునేందుకు ఇది తనకు చక్కని అవకాశమని చెప్పాడు.



# ఎస్‌ఆర్‌హెచ్ కెప్టెన్‌గా ఇషాన్ కిషన్

ఐపిఎల్ సీజన్–2026 ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎస్‌ఆర్‌హెచ్ యాజమాన్యం కీలక నిర్ణయం తీసుకుంది. జట్టు కెప్టెన్‌గా ఇషాన్ కిషన్‌ను నియమించింది. అయితే, ఈ నిర్ణయం తాత్కాలికమే. ఎస్‌ఆర్‌హెచ్ జట్టుకు కొన్ని సీజన్ల నుంచి రెగ్యులర్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న ఆస్ట్రేలియా ఆటగాడు పాట్ కమిన్స్ కొన్ని ప్రారంభ మ్యాచ్‌లకు అందుబాటులో ఉండటం లేదు. దీంతో కమిన్స్ ఎస్‌ఆర్‌హెచ్ జట్టుతో చేరేవరకు ఇషాన్ కిషన్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. ఈ విషయాన్ని జట్టు యాజమాన్యం బుధవారం అధికారికంగా వెల్లడించింది. మరోవైపు ఎస్‌ఆర్‌హెచ్ స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. ఇటీవలి టి–20 వరల్ కప్‌లో ఇషాన్ కిషన్



అద్భుతంగా రాణించిన సంగతి తెలిసిందే. ఈ టోర్నీలో 193 స్ట్రైక్‌రేట్‌తో కిషన్ 317 పరుగులు చేశాడు. ఇక అభిషేక్ శర్మ పూర్తి స్థాయిలో రాణించకపోయినా.. కొన్ని మ్యాచుల్లో తనదైన శైలిలో ఆడి ఆకట్టుకున్నాడు. ఇషాన్ కిషన్ గత ఏడాది ఝార్ఖండ్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నమెంట్ (టి–20)లో ఝార్ఖండ్‌ను విజేతగా నిలబెట్టాడు. కెప్టెన్‌గానే కాకుండా బ్యాటర్‌గానూ రాణించాడు. 10 మ్యాచుల్లో 197 స్ట్రైక్ రేట్‌తో 517 పరుగులు చేశాడు. ఫైనల్లో సెంచరీ కూడా సాధించి, జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ట్రోఫీని అందించాడు. అందుకే కెప్టెన్‌గా అతడికున్న అనుభవంతో ఈ సీజన్‌లో ఎస్‌ఆర్‌హెచ్ జట్టుకు కెప్టెన్‌గా ఇషాన్ కిషన్ మంచి విజయాల్ని అందిస్తాడని జట్టు యాజమాన్యం భావిస్తోంది.

ఒకప్పుడు జాతీయ జట్టులో స్థానం కోల్పోయిన ఇషాన్ కిషన్ ఇప్పుడు అద్భుతమైన ఆట తీరుతో ప్రామిసింగ్ ప్లేయర్‌గా మారాడు. పాట్ ప్రస్తుతం వెన్నెముక గాయంతో బాధపడుతున్నాడు. అందువల్లే ఆయన ప్రారంభ మ్యాచులకు అందుబాటులో ఉండటం లేదు. ఇటీవలి టి–20 వరల్డ్ కప్‌లో కూడా పాల్గొనలేదు. ఈనెల 28నుంచి ఐపిఎల్ –19వ సీజన్ ప్రారంభం కానుంది. తొలి మ్యాచులోనే ఎస్‌ఆర్‌హెచ్, ఆర్‌సిబి తలపడనున్నాయి.






# పురావస్తు తవ్వకాలకు అనుమతి





భారత పురావస్తు పరిశోధన సంస్థ ఆర్కియాలజికల్ సర్వేఫ్ ఇండియా (ఎఎస్ఐ) తాజాగా బిహార్ రాష్ట్రంలోని బలిరాజ్‌గఢ్ కోట వద్ద మళ్లీ శాస్త్రీయ తవ్వకాలను ప్రారంభించడానికి అనుమతి ఇచ్చింది. ఈ కోట అవశేషాలను 'రిమైన్స్ ఆఫ్ యాన్షియంట్ ఫోర్ట్ ఆఫ్ గఢ్' అనే పేరుతో అధికారికంగా గుర్తించారు. ఈ ప్రదేశం మధుబని జిల్లాలో ఉంది. ఇది భారత దేశ జాతీయ ప్రాముఖ్యత కలిగిన పురావస్తు స్మారక చిహ్నంగా రక్షణ పొందుతోంది. బిహార్‌లో ఉన్న రక్షిత స్మారక చిహ్నాలలో ఒకటిగా గుర్తింపు పొందింది. ఎఎస్ఐ ఆధ్వర్యంలోని పాట్నా సర్కిల్ పరిధిలో ఈ తవ్వకాలు జరుగుతున్నాయి. ఈ కోట చరిత్ర సుమారు క్రీస్తు పూర్వం 200 సంవత్సరాల కాలానికి చెందినదిగా భావిస్తున్నారు. ముఖ్యంగా ఇది శుంగ వంశస్థుల కాలంలో నిర్మించారన్న అభిప్రాయం బలంగా ఉంది. అయితే కొన్ని పురావస్తు ఆధారాలు ఈ ప్రాంతంలో అంతకంటే పూర్వమే, అంటే ఇనుపయుగం కాలం నుంచే మానవ నివాసం ఉండి ఉండవచ్చని సూచిస్తున్నాయి.

ఈ ప్రదేశం మిథిలా ప్రాంతపు ప్రాచీన నాగరికతను అర్థం చేసుకోవడానికి ఎంతో ముఖ్యమైనది. అలాగే ఇది హిందూ పురాణాలలో ప్రసిద్ధి చెందిన బలి చక్రవర్తితో సంబంధం ఉన్నదని కూడా స్థానిక సంప్రదాయాలు చెబుతున్నాయి. కాగా, ఈ ప్రాంతంలో ఐదు వేర్వేరు సాంస్కృతిక దశల ఆధారాలు కనిపించడం ఇక్కడ జరిగిన తవ్వకాలలో ఒక ముఖ్యమైన అంశం. మొదటగా క్రీస్తుపూర్వం 700 నుండి 200 మధ్య కాలానికి చెందిన 'నార్తన్ బ్లాక్ పాలిష్డ్ వేర్' సంస్కృతి అవశేషాలు లభించాయి. దీనికి తరువాత వరుసగా శుంగ, కుషాణులు, గుప్తులు, పాల రాజుల కాలాలకు సంబంధించినవి. ఈ క్రమం ఈ ప్రాంతంలో ప్రాచీన చరిత్ర కాలం నుండి మధ్యయుగ ప్రారంభం వరకు నిరంతర నివాసం కొనసాగిందని సూచిస్తుంది. ఇప్పటివరకు జరిగిన తవ్వకాలలో పెద్ద పరిమాణంలో గోడల అవశేషాలు, మట్టితో చేసిన పాత్రలు, ముఖ్యంగా 'నార్తన్ బ్లాక్ పాలిష్డ్ వేర్' శైలి పాత్రలు, ఇతర పురావస్తు వస్తువులు బయటపడ్డాయి. ఇవి ఈ ప్రదేశం ఒక ముఖ్యమైన పట్టణ కేంద్రంగా ఉండి ఉండవచ్చని సూచిస్తున్నాయి. కోట చుట్టూ ఉన్న భారీ గోడలు, ఎత్తైన మట్టి గుట్టలు, రక్షణ కోసం రూపొందించిన నిర్మాణాలు ఈ ప్రాంతానికి ఉన్న వ్యూహాత్మక ప్రాముఖ్యతను తెలియజేస్తాయి. ఈ ప్రదేశాన్ని జార్జి అబ్రహం గ్రీర్సన్ మొదటగా 1884 సంవత్సరంలో గుర్తించాడు. ఆ సమయంలో ఆయన మధుబనీ ఉపవిభాగ మేజిస్ట్రేట్‌గా పనిచేస్తున్నారు. తరువాత 1962–63 మరియు 1972–73 సంవత్సరాలలో వ్యవస్థాబద్ధమైన తవ్వకాలు జరిగాయి. 2013–14లో మరోసారి తవ్వకాలు ప్రారంభించినప్పటికీ, పర్యావరణ సమస్యలు, భూగర్భ జలాల అధిక స్థాయి కారణంగా అవి మధ్యలోనే నిలిచిపోయాయి. ప్రస్తుతం మళ్లీ తవ్వకాలకు అనుమతి ఇవ్వడం ద్వారా ఈ ప్రాచీన కోట చరిత్రపై మరింత స్పష్టత పొందే అవకాశాలు ఏర్పడ్డాయి.



నాసిక్ శాసనం...

**1. నాసిక్ శాసనం...** రాజు: గౌతమీపుత్ర శాతకర్ణి, వివరం: సాతవాహనుల శక్తి, శకులపై విజయం. ప్రధానాంశం: తల్లి ద్వారా చెక్కించబడిన ప్రశంస


**2. నానాఘాట్ శాసనం...** రచయిత: నాగనిక వివరం: వంశావళి, యజ్ఞాలు, ప్రధానాంశం: సాతవాహనుల ప్రారంభ చరిత్రకు ముఖ్య ఆధారం

**3. హాథిగుంఫా శాసనం...** రాజు: ఖారవేలు. వివరం: యుద్ధాలు, ప్రజా పనులు. ప్రధానాంశం: కళింగ చరిత్రకు ప్రధాన ఆధారం

**4. గిర్నార్ (జునాగఢ) శాసనం...** రాజు: రుద్రదాముడు. వివరం: సుధర్శణ సరస్సు మరమ్మత్తు ప్రధానాంశం:శుద్ధ సంస్కృతంలో మొదటి పెద్ద శాసనాల్లో ఒకటి

## వివిధ కీలక శాసనాలు..

**5. అలహాబాద్ ప్రసస్తి...** రచయిత: హరిసేనుడు. రాజు: సముద్రగుప్తుడు. వివరం: దిగ్విజయ యాత్రలు. ప్రధానాంశం: 'ఇండియన్ నెపోలియన్' అనే ఆలోచనకు ఆధారం



ఐహోలే శాసనం

**6. ఐహోలే శాసనం...**రచయిత: రవికీర్తి రాజు: పులకేశి II, వివరం: చాళుక్య విజయాలు ప్రధానాంశం:హర్ష వర్ధనునిపై విజయం

**7. అశోకుని శాసనాలు....** రాజు: అశోకుడు వివరం: ధర్మం, బౌద్ధ ప్రభావం. ప్రధానాంశం: భారతదేశంలో మొదటి విస్తృత శాసన వ్యవస్థ

**8. మెహ్రౌలి ఇనుప స్తంభ శాసనం...** రాజు: చంద్రగుప్త II. వివరం: విజయాలు, లోహ సాంకేతికత. ప్రధానాంశం: తుప్పు పట్టని ఇనుప స్తంభం

**9. గ్వాలియర్ ప్రసస్తి...** రాజు: మిహిర భోజ (ప్రతిహారులు). వివరం: వంశ ప్రతిష్ట. ప్రధానాంశం: ప్రతిహారుల శక్తి

**10. మాండసోర్ శాసనం...** రాజులు: గుప్త కాలం. వివరం: గిల్డ్ వ్యవస్థ (వాణిజ్యం). ప్రధానాంశం: సిల్క్ వీవర్స్ గిల్డ్ సమాచారం

**11. దౌలి, జౌగఢ్ శాసనాలు...** రాజు: అశోకుడు. వివరం: కళింగ యుద్ధం తర్వాత మార్పు. ప్రధానాంశం: అహింసా సిద్ధాంతం

**12. ఎర్రగుడి శాసనం...** రాజు: అశోకుడు వివరం: ధర్మ సందేశం. ప్రధానాంశం: దక్షిణ భారతంలో అశోకుని ప్రభావం



దౌలి, జౌగఢ్ శాసనాలు

# రైతాంగం సమస్యలు పరిష్కరించాలి

### తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఎఐకెఎస్)ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ డిమాండ్
### కలెక్టరేట్ ఎదుట ధర్నా

**ప్రజాపక్షం/రంగారెడ్డి:** రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం(ఎఐకెఎస్)ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ డిమాండ్ చేశారు. బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట రైతు భరోసా ఒకే దఫాలో ఇవ్వాలని, రూ. రెండు లక్షలకు పైగా ఉన్న రుణమాఫీ అమలు చేయాలని, ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీల అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతుసంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నాలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కొంతం మాధవరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.ప్రభులింగం, ఎఐటియుసి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వతాలుతో కలిసి పశ్య పద్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కజొన్న పంటను మార్క్ ఫెడ్ ద్వారా క్యింటాల్‌కు రూ.2400లకు కొనుగోలు చేయాలని, యూరియాను రైతులకు యాప్ ద్వారా అందించే విధానంలో లోపాలను సరిదిద్ది సులభతరంగా అందించాలని, కౌలు రైతులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, తుఫాన్‌తో నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలని, మహిళా రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని , సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని, భూ భారతి మార్గదర్శకాలలో సాదా బైనామాకు సంబంధించి అమ్మిన వారి అంగీకారం వంటి నిబంధనను తొలగించి, సాదా బైనామా మార్గదర్శకాలను సవరించి అమలు చేయాలని పశ్యపద్మ డిమాండ్ చేశారు. అనంతరం ఆయా డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో ఎఐకెఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుధాకర్, సుభాన్‌రెడ్డి, మొయినాబాద్, శంషాబాద్ మండల రైతు సంఘం నాయకులు యాదయ్య, శివారెడ్డి, వజ్రాల అరుణ, హరిత, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

**ఎల్కతుర్తి :** రైతు సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌కు రైతు సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరి రాములు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం



హనుమకొండలో..







రంగారెడ్డిలో...

రాష్ట్ర అధ్యక్షుడు నెట్టెం నారాయణ, రైతు సంఘం సీనియర్ నాయకులు మోతే లింగారెడ్డి, రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మనోహర్ రావు, రైతు సంఘం జిల్లా నాయకులు పొన్నగంటి అశోక్ రావు తదితరులు పాల్గొన్నారు.

### రైతాంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

**ఖమ్మం :** రైతాంగం సమస్యల పరిష్కారంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాగం హేమంతరావు ఆరోపించారు. రైతులకు ఇచ్చిన ఏ హామీని ఈ ప్రభుత్వం అమలు చేయలేదని, ప్రభుత్వ ధోరణి మారకపోతే రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. రైతాంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ బుధవారం రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఆందోళనను ఉద్దేశించి బాగం హేమంతరావు మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్‌లో పత్తి పంట దెబ్బతిన్న తర్వాత రైతులు రెండవ పంటగా మొక్కజొన్నను సాగు చేశారని రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 12 లక్షల ఎకరాల్లో మొక్కజొన్నను సాగు చేశారని ఆయన తెలిపారు. ప్రభుత్వ వైఖరి కారణంగా మొక్కజొన్నపై రైతుల ఆశలు ఆడిఆశలయ్యాయని మొక్కజొన్నకు మద్ధతు ధర రూ. 2400 ఉండగా ఎగుమతులు నిలిచిపోవడం, మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయకపోవడంతో క్వింటాకు రూ.1200 నుంచి రూ.1300లకు మాత్రమే ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించి రూ.2400 చొప్పున కొనుగోలు చేయాలన్నారు. రైతు భరోసా, రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆందోళన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, రైతు సంఘం నాయకులు మిడికంటి వెంకటరెడ్డి, కూచిపూడి రవి, పావులూరి మల్లికార్జున్, సీతారాములు, బానోత్ రాంకోటి, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, పి.వెంకట నర్సయ్య, పగిళ్ల వీరభద్రం, పుచ్చకాయల సుధాకర్, దొబ్బల వెంగళరావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**భూపాలపల్లి :** రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతుల ఖాతాల్లో రైతుబంధు పెట్టుబడి సహాయాన్ని అందజేసి, రైతు సమస్యలను పరిష్కరించాలని, జిల్లాలో రైతాంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. ధర్నా కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మామిడాల సమ్మిరెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుంటి చంద్రమౌళి, అన్నారపు రాజేందర్, సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్, లోకిని రమేష్, గంప రాజు, ధారావత్ జగ్గు నాయక్, సంతోష్, సమ్మయ్య, ఏకు రాములు తదితరులు పాల్గొనారు.

### రూ.2లక్షల రుణమాఫీ పూర్తి చేయాలి

**నల్లగొండ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడంలో విఫలమయ్యాయని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉజ్జిని యాదగిరిరావు విమర్శించారు. 2024 తర్వాత పెండింగ్‌లో ఉన్న రైతు భరోసా బకాయలు, రూ.2 లక్షల వరకు రుణమాఫీని వెంటనే అమలు చేయాలని, రాష్ట్రంలో పంటల భీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ బుధవారం నల్లగొండ కలెక్టరేట్ ఎదుట రైతుసంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉజ్జిని యాదగిరిరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గురిజ రామచంద్రం మాట్లాడుతూ వ్యవసాయానికి అవసరమైన ఎరువుల విషయంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు యూరియా సరఫరాలో అమలు చేస్తున్న యాప్ విధానాన్ని రద్దు చేసి, పాత పద్ధతిలో సబ్సిడీతో ఎరువులు అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పబ్బు వీరస్వామి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మోహినుద్దీన్, గౌరవ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు, నాయకులు బుర్ర శేఖర్, బండమీది వెంకన్న, పల్లా రంగారెడ్డి, బిల్లా కనకయ్య, బి.వెంకటేశ్వర్లు, పాండు, రాజు, బండమీది యాదయ్య, కంపె దుర్గయ్య పాల్గొన్నారు.

**సూర్యాపేట కలెక్టరేట్ :** రైతు సంఘం సూర్యాపేట జిల్లా సమితి ఆధ్వర్యంలో బుధవారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎఒ సుదర్శన్‌రెడ్డికి అందచేశారు. కార్యక్రమంలో కౌలు రైతుల రాష్ట్ర కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొడ్డ వెంకటయ్య, కంబాల శ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దూళిపాల ధనుంజయనాయుడు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లు ప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి మామిడి నరసయ్య, కత్తి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరి రూరల్ :** రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం యాదాద్రి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఎఒ అంజిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లూరు రాజయ్య, ఉపాధ్యక్షుడు ఉప్పుల కొమురయ్య, సహాయకార్యదర్శి జక్క దయాకర్‌రెడ్డి, సిపిఐ జిల్లానాయకులు ఏశాల అశోక్, కల్లేపల్లి మహేందర్, దాసరి లక్ష్మయ్య, రైతు సంఘం నాయకులు బోదాసు జగన్, మగ్గం నరసింహులు, వడ్డే గౌరయ్య, శివరాత్రి ఉప్పలయ్య, ఏనుగుల ఉపేందర్, ఇప్ప రాజయ్య, రాంపల్లి రజిత తదితరులు పాల్గొన్నారు.

**మహబూబాబాద్ :** ఉపాధి హామీ పనులను వ్యవసాయానికి అనుసంధానం చేసి రైతాంగానికి మేలు చేయాలని రైతు సంఘం జిల్లా నిర్మాణ బాధ్యులు నల్లు సుధాకర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నెల్లూరి నాగేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో రైతాంగ సమస్యల పరిష్కారం కోసం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి జిల్లా అదనపు కలెక్టర్ అనిల్‌కుమార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు సుధాకర్ రెడ్డి, నాగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా మక్కలు అధికంగా రైతులు సాగు చేశారని, వాటిని మార్క్ ఫెయిర్ ద్వారా రూ.2400 మద్దతు ధరతో కొనుగోలు చేయాలని, రెండు లక్షలకు పైనున్న రైతుల పంట రుణాలను వెంటనే మాఫీ చేయాలని, రైతు భరోసా నిధులను వారి ఖాతాలలో జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తండ సతీష్, రామగోని రవి, వెంకటేశ్వర్లు, ఉపేందర్ రుణవత్ రమేష్, జిన్నా వీరయ్య తదితరులు పాల్గొన్నారు.





ఖమ్మంలో...



నల్లగొండలో...



యాదాద్రిభువనగిరిలో...





మహబూబాబాద్‌లో...



సూర్యాపేటలో...





భూపాలపల్లిలో...

## వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కృషి



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలం వంజరుపల్లె గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కలిసి వినతిపత్రాన్ని వంజరుపల్లె సర్పంచ్ గంగమల్లయ్య, గ్రామరైతులు అందజేశారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా గ్రామ రైతులు ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వంజరుపల్లె గ్రామ రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ సంక్షేమ నిధులకోసం ఉపముఖ్యమంత్రికి విజ్ఞప్తి



**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసిన బుధవారం ఎన్నారై అడ్వయిజరీ కమిటీ సభ్యులు కలిసి గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి బడ్జెట్ లో నిధులు కేటాయించాలని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలిసి ఎన్నారై అడ్వయిజరీ కమిటీ ప్రతినిధి బృందం బుధవారం అసెంబ్లీ ఆవరణలో ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లుభట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ బృందంలో ఎన్నారై అడ్వైజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి, మెంబర్లు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల ఉన్నారు. ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.

## హోటళ్లు, రెస్టారెంట్‌లపై దాడులు



**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్ :** ఇరాన్‌ఇజ్రాయిల్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో చమురు దిగుమతులు తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో జగిత్యాల జిల్లా అధికారులు అప్రమత్తమయ్యారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్త, పాత బస్టాండ్ ప్రాంతాలతో పాటు టవర్, కరీంనగర్ రోడ్‌లలో ఉన్న హోటళ్లు, రెస్టారెంట్లపై సివిల్ సప్లై అధికారులు బుధవారం విస్తృత దాడులు నిర్వహించారు. గృహ అవసరాలకు కేటాయించిన గ్యాస్ సిలిండర్లను అక్రమంగా హోటళ్లు, రెస్టారెంట్లలో వాడుతున్నట్లు అధికారులు గుర్తించారు. 17కిపైగా సిలిండర్లను సీజ్ చేశారు. ఆరుగురు వ్యక్తులపై 6ఏ కేసు నమోదు చేశారు. అక్రమంగా గృహ అవసరాలకు ఉపయోగించే సిలిండర్లను వ్యాపారానికి వాడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గృహ అవసరాలకు సిలిండర్లను ఉపయోగించే వినియోగదారులు పొదుపుగా సిలిండర్లను వాడాలని కోరారు. ఈ దాడుల్లో డీఎస్‌వో జితేందర్ రెడ్డి, ఏఎస్‌వో వెంకటేష్, డీటీసీఎస్ విష్ణు, ఎఫ్ఐలు రాజేంద్ర ప్రసాద్, స్వామి, రాజేందర్ రావుతో పాటు సివిల్ సప్లై సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పకడ్బందీగా పదవ తరగతి పరీక్షల నిర్వహణ

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** పదవ తరగతి పరీక్షల నిర్వాహణ పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పురాతన పాఠశాల, ఏసీఈ హైస్కూల్, ఆక్స్‌ఫర్డ్ పాఠశాల్లో నిర్వహిస్తున్న పరీక్ష కేంద్రాలను అదనపు కలెక్టర్లు లత, రాజ గౌడ్‌లు వేర్వేరుగా పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లను, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, నిబంధనల ప్రకారం నిర్వహించాలని ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. డీఈవో రాము, తహసీల్ధార్ రాంమోహన్ తదితరులు ఉన్నారు.

## ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి

గని మేనేజర్‌కు ఎఐటియుసి నాయకుల వినతి



**ప్రజాపక్షం/పెద్దపల్లి:** సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 11వ ఇంక్లైన్ లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ బుధవారం గని మేనేజర్ కు ఎఐటియుసి ఫిట్ సెక్రటరీ నాయిని శంకర్ ఆద్వర్యంలో వినతి పత్రం సమర్పించారు.అర్జీ వన్ యాజమాన్యం గుర్తింపు సంఘం ఎఐటియుసితో జరిపిన ఏరియా లెవల్ స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో ఏరియా లోని ఖాళీగా ఉన్న టైమ్ రేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని కోరగా యాజమాన్యం అంగీకరించి, అట్టి ఖాళీలను భర్తీ చేయడానికి మైన్‌ల మీదికి అర్జీ వన్ యాజమాన్యం ఆదేశాలు జారీ చేయడం జరిగింది. కానీ జిడికే 11వ ఇంక్లైన్ గని మీద కోల్ కట్టర్, సపోర్ట్ మెన్, లైన్ మెన్ పోస్టులను మాత్రమే భర్తీ చేసేందుకు నోటీస్ బోర్డ్‌లో పేర్కొన్నారు.మిగతా పోస్టులను భర్తీ చేసేందుకు ప్రకటనలో పేర్కొనలేనందున, ఖాళీగా ఉన్న టైమ్ రేటెడ్ పోస్టులను కూడా భర్తీ చేసేందుకు త్వరగా నోటీస్ బోర్డ్ నందు ప్రకటించి భర్తీ చేయాలని కోరుతూ గని మేనేజర్ కు మెమోరాండం ఇవ్వడం జరిగిందని నాయకులు పేర్కొన్నారు. గని మేనేజర్ స్పందిస్తూ మిగతా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని నాయకులకు హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు ఎం చక్రపాణి, కుక్కల శ్రీనివాస్, గడ్డం బాలక్రిష్ణ,పొన్నం రంజిత్, శశాంక్, అడివి మల్లయ్య,అంగిడి రమేశ్, ఎం.కిరణ్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకులు మారుతున్నా

# మారని హమాలీ బతుకులు

ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు




**ప్రజాపక్షం/పెద్దపల్లి :** పాలకులు మారుతున్న హమాలీల బతుకులు మారడం లేదని ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు అన్నారు. బుధవారం రోజునపెద్దపెల్లి జిల్లా సివిల్ సప్లయిహమాలి వర్కర్స్ యూనియన్ రెండవ మహాసభ జిల్లా కేంద్రంలో అప్పన్నపేట ఫంక్షన్ హాల్‌లో కడారి సునీల్ అధ్యక్షతన జరిగింది.మహాసభలో జెండా ఆవిష్కరణ అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రె స్ ప్రభుత్వం అసంఘటిత కార్మిక రంగాన్ని పట్టించుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలు కార్మిక రంగాన్ని విస్మరించి విభజించి పాలించాయని అసంఘటిత రంగానికి ఎలాంటి చట్టాలు చేయలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులను పట్టించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎగుమతి దిగుమతి ట్రాన్స్‌పోర్టుదేశంలో రాష్ట్రంలో ప్రతి విభాగంలో ఏ వస్తువు ఎక్కడికి వెళ్లాలన్నా దిగాలన్న హమాలీ కార్మికుల వీపు కాయ కాస్తే తప్ప సరుకులు దిగుమతి,ఎగుమతి కావని అలాంటి హమాలీ కార్మిక వ్యవస్థను నిర్లక్ష్యం చేయరాదని కోరారు బరువులు మోసి,వయసు, శరీరం సహకరించని పరిస్థితిలో ఎలాంటి చట్టాలు పిఎఫ్‌లు అమలుకు నోచుకోని దీన వ్యవస్థలో హమాలీ కార్మిక వ్యవస్థ ఉందని అన్నారు. జనవరి నుండి సివిల్ సప్లై హమాలీ కూలీ రేట్లు పెంచాల్సి ఉండగా ఇంతవరకు పెంచకపోవడం బాధాకరమని వెంటనే రేట్లు పెంచాలని సివిల్ సప్లై అధికారులను కోరారు. సమస్యల పరిష్కారానికి సంఘటిత పోరాటాల శరణ్యం అని భవిష్యత్తులో హక్కుల సాధనకై సమరశీల పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. అనంతరం సమ్మయ్య, వై ఓమయ్య లు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి పాలకులకు చిత్తశుద్ధి లేదని అన్నారు. భవిష్యత్ పోరాటాలమయం అని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం కార్మిక వర్గం చేసే పోరాటాలకు భారత కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వాలను విమర్శించే అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం హామీలు అమలులో విఫలం చెందుతుందని హామీల అమలుకు పారదర్శకత చూపాలని అన్నారు.ఈ మహాసభలో డిస్టిక్ జనరల్ సెక్రెటరీ కడారి సునీల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పూసల రమేష్ ఎం కుమార్ ఏం గట్టయ్య ఏం తిరుపతి కందుల శ్రీనివాస్ రంగు కొమురయ్య బూత్కూరి పోషమ లు బూత్కూరి మహేష్ ఓంకార్ గుర్రాల సమ్మయ్య ఓంకార్ రాములు ఉమ్మడి కరీంనగర్ జిల్లా 16 పాయింట్లహమాలీ కార్మిక ప్రతినిధులు 200 మంది హాజరయ్యారు.


## రైతు నాయకుల ముందస్తు అరెస్టు హేయమైన చర్య



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల రైతు ఐక్య వేదిక ఆధ్వర్యంలో మొక్కజొన్న కేంద్రాల ఏర్పాటుపై రాష్ట్ర ప్రభు త్వం నిర్ల క్ష్యంతో అసెంబ్లీ ముట్టడికి సమాయత్తమైన రైతు నాయకులను ఉదయం నుండి ముందస్తు అరెస్టులకు తెరదీశారు. పోలీసుయంత్రాంగం జగిత్యాల జిల్లా కేంద్రానికి దగ్గర ఉండే రైతు ఐక్య వేదిక గౌరవ అధ్యక్షులు పన్నాల తిరుపతి రెడ్డి, బందెల మల్లయ్యలను జగిత్యాల రూరల్ పోలీసులు రైతు ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు నల్ల రమేష్ రెడ్డి, బిద్దం శ్రీనివాస్ రెడ్డిలను జగిత్యాల రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పన్నాల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ రైతు పండించిన మక్కలకు మద్దతు ధర 2400 అయితే బహిరంగ మార్కెట్ లో 16001800 మాత్రమే పెడుతూ దళారులు రైతులను మోసం చేస్తుంటే మార్క్ ఫెడ్ ద్వారా మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాట్లు చెయ్యాలని 15 రోజుల క్రితం జిల్లా అడిషనల్ కలెక్టర్‌కి ప్రజావాణిలో వినతిపత్రం ఇవ్వడంతో పాటు మంత్రి అడ్లూరి లక్ష్మ న్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అయినా నిర్లక్ష్యం వీడకపోవడంతో అసెంబ్లీ ముట్టడికి సిద్ధమైన రైతునాయకులను ఇలా ముందస్తు అరెస్టులు చేయడం హేయమైన చర్య అనిఅన్నారు. రైతుల కోసం పోరాడుతున్న రైతు నాయకులను ముందస్తు అరెస్టులు చేయడంలో ఉన్న శ్రద్ధ కొనుగోలు కేంద్రాలపై పెట్టాలని పన్నాల తిరుపతి రెడ్డి హెచ్చరించారు.

## లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు

స్కానింగ్ సెంటర్లను జిల్లా ఉప వైద్యాధికారి డా. జైపాల్ రెడ్డి ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని పలు స్కానింగ్ సెంటర్లను మాతా శిశు సంరక్షణ అధికారి డా. ఎం.జైపాల్ రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాతా శిశు సంరక్షణ అధికారి డా. ఎం.జైపాల్ రెడ్డి మాట్లాడుతూ గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 ప్రకారం లింగ నిర్ధారణ చేసి ఆడ మగ అని చెప్పడం చట్టరీత్యా నేరమని వారన్నారు. స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ మిషన్స్ డాక్టర్ల అర్హత ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తు చేసుకున్న విధంగానే ఉన్నాయా లేదో నిర్ధారించుకున్నారు. ఫారం ఎఫ్ లు ప్రతినెల 5వ తారీఖు లోపు వారికి కేటాయించబడిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలలో సబ్మిట్ చేయవలసిందిగా మాతా శిశు సంరక్షణ అధికారి ఆదేశించారు. ఫారం ఎఫ్‌లు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ఒకే విధంగా ఉండాలన్నారు. లింగ నిర్ధారణ చేసేటప్పుడు పేషంట్లకు కనపడే విధంగా ఇక్కడ లింగ నిర్ధారణ చేయబడదు లింగ నిర్ధారణ చేసినచో కఠిన చర్యలు తీసుకోబడతాయి అను ఫ్లెక్సీ బోర్డులు, ఫోం బోర్డులు ఏర్పాటు చేయవలెనని డాక్టర్ జైపాల్ రెడ్డి తెలిపారు. ఈ నిబంధనలు అతిక్రమించి లింగ నిర్ధారణ చేసినచో జరిమానా విధించబడడమే కాకుండా గర్భిణీ మినహా ప్రోత్సహించిన వారిపై కూడా జరిమానా మూడు నెలల జైలు శిక్ష కూడా ఉంటుందని వైద్యుల యొక్క రిజిస్ట్రేషన్ కూడా రద్దు పరుచబడతాయని ఆయన తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారికి నోటీసులు జారీ చేయబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్,తరాల శంకర్,ఆరోగ్య విస్తీర్ణ అధికారి రాజేశం,తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ వస్తువుల పట్ల అవగాహన అవసరం




**ప్రజాపక్షం/కరీంనగర్:** నకిలీ వస్తువుల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు సమయంలో నాణ్యత పరిమాణం బట్టి పరిశీలించాలని జిల్లా వినియోగదారుల కమిషన్ చైర్ పర్సన్ ఎస్.శ్రీలత అన్నారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జరిగింది. జిల్లా వినియోగదారుల కమిషన్ చైర్ పర్సన్ ఎస్.శ్రీలత ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినియోదారులు కొనుగోలు సమయంలో వస్తువు నాణ్యత పరిమాణం ఉత్పత్తి గడువు తేదీ తదితర వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. వినియోగదారులు వస్తు సేవలో లోపాలపై తమ ఫిర్యాదును రెండు సంవత్సరాల లోగా తెలియజేయాలని అన్నారు. ఈ జాగృతి పోర్టల్ లో ఫిర్యాదును ఫైల్ చేయాలని తెలిపారు. జరిగిన నష్టం రసీదులు తదితర వివరాలన్నీ పొందుపరుస్తూ ఎంత నష్టపరిహారం కోరుతున్నారనే వివరాలు తెలియజేయాలని పేర్కొన్నారు. వినియోగదారుల కమిషన్ నుండి నోటీసు పంపిన 30 రోజుల్లోగా సంబంధిత సంస్థ సమాధానం ఇవ్వాలని తెలిపారు. 50 లక్షల రూపాయల లోపు ఫిర్యాదులు జిల్లా పరిధిలో, రెండు కోట్ల రూపాయల లోపు రాష్ట్ర కమిషన్ పరిధిలో ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు, పౌరసరఫరాల సంస్థ డిఎం రజనీకాంత్, వినియోగదారుల ఫోరం నాయకులు, ఎన్‌జిఒల బాధ్యులు పాల్గొన్నారు.

## పండుగలకు ప్రత్యేక గుర్తింపు: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**ప్రజాపక్షం/గంగాధర:** మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని, ముస్లింలు ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచించారు. రంజాన్ పర్వదినం సంధర్భంగా బుధవారం గంగాధర మండలం మధురానగర్‌లో చొప్పదండి నియోజకవర్గంలోని ఆరు మండలాలకు ముస్లింలకు కరీంనగర్ సిపి గౌష్ ఆలంతో కలిసి రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. అనంతరం ముస్లింలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పండుగలకు ప్రత్యేక గుర్తింపునిస్తుందన్నారు. రాష్ట్రంలోని ముస్లింలంతా సంతోషంగా పండుగను జరుపుకోవాలని సదుద్దేశంతో ప్రభుత్వం ముస్లింలకు రంజాన్ తోఫాను ఇస్తోందన్నారు. కార్యక్రమంలో ఆరు మండలాలకు చెందిన తహసీల్దార్లు, ఎంపిడివోలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రణాళికా బద్ధంగా జనగణన : కలెక్టర్

**ప్రజాపక్షం/పెద్దపల్లి:** జనగణన కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జనగణన 2027 కార్యక్రమం నిర్వహణలో భాగంగా తొలిదశలో నిర్వహించనున్న హౌస్ లి స్టింగ్ , హౌసింగ్ సెన్సెస్ సంబంధించి సంబంధిత అధికారులకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మ ందిరంలో నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ ము గింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు.అనంతరం మాట్లాడుతూ జనగణన తొలి దశ లో నిర్వహించాల్సిన హౌస్ లిస్టింగ్ కార్యక్రమం పై నిర్వహి ంచిన శిక్షణ కార్యక్రమంలో చెప్పిన అంశాలు ప్రతి ఒక్క రు గుర్తుంచుకోవాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశా ల మేరకు గతంలో పలు మార్లు సామాజిక, ఆర్థిక సర్వే నిర్వహించామని, ఇందులో సమాచారం అందించడం ఐచ్ఛికమని,కానీ జనగణన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.జనగణన కార్యక్రమంలో సమాచారం ఇవ్వడానికి నిరాకరించినా,తప్పుడు సమాచారం అందించిన చట్టం ప్రకారం కేసు నమోదు చేసే అవకాశం ఉంటుంద ని కలెక్టర్ పేర్కొన్నారు.నగణన సంబంధించి అధికారులకు ఇచ్చిన మేటిరియల్ ఒకటి రెండు సార్లు చదవాలని అన్నా రు.జనగణన సంబంధించి సాఫ్ట్ వేర్ పని తీరు గమనించాలని, ప్రతి ఒక్క అంశాన్ని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని కింది స్థాయి సిబ్బందికి వదిలి పెట్టవద్దని అన్నారు. జనగణన కార్యక్రమం దేశ అభివృద్ధి ప్రణాళిక ల రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. శి క్షణలో భాగంగా డేటా సేకరణ విధానం,డిజిటల్ పరికరాల వినియోగం, ఫీల్డ్ స్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. మే 11 నుంచి జనగణన కార్యక్రమం ప్రారంభమై అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్ర ణాళికకు అవసరమైన ఖచ్చితమైన గణాంకాలు సిద్ధమవుతాయని పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మండల/ మున్సిపల్/ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**ప్రజాపక్షం/దుబ్బాక:** చేతికి అంది వచ్చిన పంటకు నీరు లేక ఎండిపోవడంతో , చేసిన అప్పులు తీర్చలేక జీవితం మీద విరక్తి చెందిన రైతు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన దుబ్బాక మ ండలం రఘోత్తంపల్లి గ్రామంలో బుధవారం చో టు చేసుకుంది. దుబ్బాక ఎస్ఐ కీర్తిరాజ్ తెలిపిన వివరాల ప్రకారం...గ్రామానికి చెందిన రెడ్డి మో హన్‌రెడ్డి(40) భార్య, పిల్లలతో జీవనం కొనసాగిస్తున్నాడు. తనకున్న వ్యవసాయ భూమి లో వరి పంట సాగు చేస్తున్న క్రమంలో సాగుకు నీరు లేకపోవడంతో,అప్పులు చేసి రెండు బోర్లు వేసినా చు క్కనీరు రాలేదు. ఫలితంగా ఒకవైపు పంట ఎండిపోవడంతో పాటు చేసిన అప్పులు పెరిగిపోయా యి. దీంతో తీవ్ర మనోవేదనకు గురైబుధవారం మోహన్ రెడ్డి తన పొలంలో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకు న్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పంచనా మ నిర్వహించి మృతదేహాన్ని దుబ్బా క ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి త ండ్రి రంగారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చే సుకుని దర్యాప్తు చేస్తున్నట్లు దుబ్బాక ఎస్ఐ తెలిపారు.

## నర్మెట్టలో సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ఈనెల 22న సిఎం ప్రారంభం, ఈనెల 19ను గురువారం రాష్ట్ర మంత్రులచే రైతుమేళా ప్రారంభోత్సవం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ హైమావతి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. బుధవారం సంబంధిత అధికారులతో కలసి ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని సందర్శించారు. అలాగే హెలిఫ్యాడ్ ఏర్పాటు, బహిరం గ సభ ఏర్పాటు, రైతుమేళా కోసం. సిద్ధం చేస్తున్న 150 స్టాళ్లను పరిశీలించారు. ఈసందర్భంగా జి ల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ 19వ తేదిన రాష్ట్ర మంత్రులు రైతుమేళా కార్యక్రమంలో భాగం గా వ్యవసాయ, హార్టీకల్చర్. పశుసంవర్ధక శాఖ, మార్క్‌ఫెడ్, ఫిషరిస్, నాబార్డు, విజయడైరీ, బ్యాం కర్లు, సహకార వివిధ వ్యవసాయ టెక్నాలజీ సం స్థల తదితర సంస్థల శాఖలకు సంబంధించి 150 స్టాళ్లను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. ఈ స్టాళ్లలో అయాశాఖల ద్వారా రైతులకు ఉపయోగకరమైన పరికరాల నమూనాలను , లైవ్ స్టాక్‌లను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. 19న ప్రారంభమై 22 తేదీవరకు కొనసాగనున్న ఆ రైతు మేళాలో ప్రతి రోజు 3వేల నుండి 5వేల మంది రైతులు సందర్శిస్తారన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ అధికారి స్వరూప, ఉద్యానవన అధికారి సువర్ణ. పశుసంవర్ధక శాఖ అధికారి కొండల్‌రెడ్డి. డిఆర్‌డిఓ జైదేవ్‌ఆర్య, ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్, ఆర్‌అండ్‌బి సమాచార పౌరసంబంధాల అధికారులు, రవికుమార్, భూపాల్, తిరుపతి నాయక్ ఇతర శాఖల అధికారులు, తదిరతలు పాల్గొన్నారు.

## మంచి మార్పునకు ఈ 'పరాభవనామ'ఉగాది నాంది పలకాలి: మాజీ మంత్రి హరీష్‌రావు

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** తెలుగు నూతన సంవత్సరాది పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు నూతన సంవత్సరాన్ని ఆనందోత్సవాల మధ్య, సుఖ సంతోషాల మధ్య అన్ని వర్గాల ప్రజలు జరుపుకోవాలని ఆకాంక్షి ంఆచరు. ఈ ఉగాది పచ్చడి లాగే మీ జీవితం షడ్రుచుల సంగమంగా మారాలని కోరుతూ ఈ ఉగాది మీ కష్టాలకు ముగింపు, మీ విజయాలకు ఆరంభం కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. తెలుగు వారి సంప్రదాయాలకు ప్రతిరూపమైన ఉగాది సంవత్సర శ్రీ పరాభవ నామ సంవత్సరంలో అధ్యాత్మిక భావన పరిడవిల్లాలని మనలో మంచి మార్పుకు పరాభవ సుగమం పలకాలన్నారు. ఈ సంవత్సరం అన్ని రంగాల్లో పురోభివృద్ధిని సాధించాలని తెలిపారు. గత పదేళ్ల లో బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ అన్నరంగాల్లో అధ్భుతమైన ప్రగతి సాధించి పురోగమనంలోకి వచ్చిందన్నారు. ఈనెల 27న నెలల్లో ప్రజాసంక్షేమ రాష్ట్ర అభివృద్ధి పేరు ప్రతిష్టలు తిరోగమనంలో వచ్చిందన్నారు.ఈమండుటెండల్లో సైతం పంట పొలాలు పచ్చగా ఉన్నాయంటే తెలంగాణ రాష్ట్ర తొలి సిఎం కెసిఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కృషిఫలితమే అన్నారు.ఈ మండుటెండల్లో సైతం చెక్‌డ్యాంలు మత్తడి దుంకుతున్నాయని కొంత ఈ ప్రభుత్వ నిర్లక్ష్య దోరణితో కొన్ని ప్రాంతాల్లో సాగునీటి ఇబ్బందులు తలెత్తి రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఈయేట వర్షాలు సమృద్ధిగా కురవాలని, రైతులు ఆనందోత్సవంలో పాడిపంటలతో వర్ధిల్లాలన్నారు. అన్నింగా శుభం కలుగాలని భగవంతున్ని ప్రార్థించారు. కొత్త సంవత్సర పర్వదినం అందరి కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపాలని మాజీ మంత్రి హరీష్‌రావుఆ కాంక్షి ంచారు.

## హామీలు అమలు కోరుతూ ఆశావర్కర్ల ర్యాలీ

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ బిఆర్ఎస్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో ర్యాలీ, ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదాలు చేశారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆశావర్కర్లకు నెలకు 18వేల ఫిక్స్‌క్ వేతనం ఇస్తామని గొప్పగా హామీనిచ్చిందన్నారు. కాని హామీనిచ్చి 26 నెలలు గడుస్తున్న ఇప్పటికిక అమలు చేయకపోవటం వల్ల పూర్తిగా ఆశావర్కర్లను మోసం చేయటమే అన్నారు. ఆశా వర్కర్లు గ్రామాల నుండి పట్టణాల వరకు ప్రజల ఆరోగ్య రక్ష ణలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు.కరోనా కాలం నుండి ఇప్పటివరకు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి సేవలు అందిస్తూన్న, ప్రభుత్వం వారి కష్టాలను పట్టించుకోకుండ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఆశా వర్కర్ల సంక్షేమం కొరకు తగిన బడ్జెట్ కేటాయించాలన్నారు. 18వేల వేతనం హామీని తక్షణమే అమలు చేయాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామన్నారు. ఆశా వర్కర్ల సహనాన్ని పరిక్షించవద్దన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఆశావర్కర్ల జిల్లా అధ్యక్షులు లక్ష్మి , గౌరవ అధ్యక్షులు మంచే నర్సింలు, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు పిండి అరవింద్‌కుమార్. బీడి సంఘం జిల్లా అధ్యక్షులు శోభన్.బిఆర్‌టియు ప్రధాన కార్యదర్శి బండారి నర్సింలు. పట్టణ అధ్యక్షుడు బాయికాడి శ్రీనివాస్, గుండి సంజీవులు, జిల్లా వ్యాప్తంగా వివిధ పిహెచ్‌సిల నుండి ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ప్రజాపక్షం Telugu National Daily


# ఎర్రజొన్న, మొక్కజొన్న రైతులకు న్యాయం చేయాలి

అసెంబ్లీలో రైతుల సమస్యలు ప్రస్తావించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల



**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** శాసనసభలో బుధవారం జీరో అవర్‌లో బా ల్కొం డ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి రైతాంగం ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలపై గళమెత్తారు. జిల్లాలోని బాల్కొండ, ఆర్మూర్, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాల్లో ప్రధానంగా సాగయ్యే ఎర్రజొన్న, మొక్కజొన్న పంటల మద్దతు ధర, యాప్‌తో యూరియా పంపిణీలో జరుగుతున్న జాప్యంతో రైతులు పడుతున్న ఇబ్బందలపై ప్రభుత్వాన్ని నిలదీశారు. జిల్లాలో ప్రత్యేకంగా పండించే 'ఫోడర్ జవార్' (ఎర్రజొన్న) రైతులకు వ్యాపారులు సిండికేట్‌గా మారి అన్యాయం చేస్తున్నారని వేముల ఆవేదన వ్యక్తం చేశారు. గత యేడాది క్వింటాలుకు రూ.3800 పలికిన ధర ఈ యేడాది సాగు విస్తీర్ణం తగ్గినప్పటికీ వ్యాపారులు కుమ్మక్కై రూ.3000 లు తగ్గించారని విమర్శించారు. దీంతో ఎకరాకు రూ.10 వేల వరకు రైతులకు నష్టం వాటిల్లుతోందని వెంటనే కలెక్టర్ జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించి ఎర్రజొన్న రైతులకు మద్దతు ధర లభించేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం మొక్కజొన్నకు క్వింటాలుకు రూ.500 బోనస్ వెంటనే ప్రకటించాలని కోరారు. ప్రస్తుతం మార్కెట్‌లో మద్దతు ధర రూ.2400 ఉండగా కొనుగోలు కేంద్రాలు లేక రైతులు రూ.1600–1700 కే అమ్ముకుంటున్నారని, తద్వారా ఎకరాకు రూ.32 వేల వరకు నష్టపోతున్నారని గణాంకాలతో వివరించారు. ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరారు. యూరియా పంపిణీ కోసం ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన యాప్ విధానాన్ని ప్రశాంత్‌రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎర్రజొన్న, మొక్కజొన్న రైతులకు మద్దతు ధర లభించేలా యూరియా ఇబ్బందులు తొలగించేలా రైతులకు భరోసా కల్పించాలన్నారు.

## కుష్ఠ వ్యాధిని తొలిదశలోనే గుర్తించాలి

వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత




**ప్రజాపక్షం / నస్పూర్ :** ప్రారంభ దశలోనే కుష్ఠ వ్యాధిని గుర్తించడం ద్వారా అంగవైకల్యం కలగకుండా కాపాడవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో బుధవారం జాతీయ కుష్ఠ వ్యాధి నిర్మూలన కార్యక్రమం పోస్టర్లు, కరపత్రాలను ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ నాయక్‌తో కలిసి ఆమె విడుదల చేశారు. జిల్లాలో ఈ నెల 31వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో ఆశ, ఆరోగ్య కార్యకర్తల సమన్వయంతో వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. చర్మంపై రంగు మారిన మచ్చలు ఉండటం, ఆ మచ్చలపై స్పర్శ, నొప్పి తెలియకపోవడం ఈ వ్యాధి ప్రధాన లక్షణాలని వివరించారు. మైకో బ్యాక్టీరియం లెప్రే వల్ల వచ్చే ఈ వ్యాధి వంశపారంపర్యం కాదని, శాపం అంతకన్నా కాదని స్పష్టం చేశారు. ఎండిటి చికిత్స ద్వారా దీనిని పూర్తిగా నయం చేయవచ్చని, ప్రజలు సామాజిక జీవితం గడపవచ్చని భరోసా ఇచ్చారు. ఆరోగ్య కార్యకర్తలు ఇంటికి వచ్చినప్పుడు ప్రజలు సహకరించి వివరాలు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఓ రాఘవయ్య, సిహెచ్‌ఓలు కాకిరాల వెంకటేశ్వర్లు, నాందేవ్, పద్మ, డిపిఓ ప్రశాంతి, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, సూపర్వైజర్లు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## పట్టణంలో పలు అభివృద్ధి పనులు

మున్సిపల్ చైర్ పర్సన్ పద్మావతి




**ప్రజాపక్షం/బోధన్:** బోధన్ మున్సిపల్ పరిధిలో ఎస్ఆర్ఎస్, 15ఫైనాన్స్ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు బోధన్ మున్సిపల్ ఛైర్ పర్సన్ తూము పద్మావతి శరత్ రెడ్డి తెలిపారు. బుధవారం బోధన్ మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాన్ని మున్సిపల్ ఛైర్ పర్సన్ తూము పద్మావతి అధ్యక్షతన నిర్వహించగా ఈ సమావేశంలో 27 అజెండా అంశాలను ప్రవేశ పెట్టారు. ఈ అంశాలన్నింటిని సమావేశంలో సభ్యుల తీర్మాణంతో పాస్ చేశారు. 15వ ఫైనాన్స్ రూ. 15లక్షలు, ఎల్ఆర్ఎస్ డెవలప్‌మెంట్ పనులకు రూ. 25లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఛైర్ పర్సన్ తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బక్కయ్యకు తహసీల్దార్‌గా పదోన్నతి

**ప్రజాపక్షం / సిర్పూర్ టి :** సిర్పూర్ టి మండల డిప్యూటీ తహసీల్దార్ బక్కయ్య తహసీల్దార్‌గా పదోన్నతి పొందారు. పదోన్నతిపై ఆయనను మంచిర్యాల జిల్లాకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. బుధవారం కార్యాలయ సిబ్బంది, మిత్రులు ఆయనను కలిసి అభినందనలు తెలిపి శుభాకాంక్షలు అందజేశారు. బక్కయ్య తన సేవా కాలంలో నిజాయితీగా, కర్తవ్యనిష్ఠతో విధులు నిర్వర్తించారని కొనియాడారు. ఉన్నత పదవిలో కూడా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యాలయ సిబ్బంది, తోటి మిత్రులు పాల్గొన్నారు.

## వంట గ్యాస్ సిలిండర్ల స్వాధీనం



**ప్రజాపక్షం/బోధన్:** బోధన్ పట్టణం బస్టాండ్ సమీప ప్రాంతంలోని ఒక హోటల్‌లో బుధవారం రెవెన్యూ అధికారులు సబ్సిడీ గ్యాస్ సిలెండర్ లను స్వాధీనం చేసుకున్నారు. రెవెన్యూ అధికారులు హోటల్ పై దాడి చేసి ఏడు సబ్సిడీ వంట గ్యాస్ సిలెండర్లను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. పోలీస్ సిబ్బంది సహకారంతో హోటళ్లలో తనిఖీలు నిర్వహిస్తున్న సందర్భంగా ఈ సీలిండర్లు లభించాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నగేష్, ఆర్ఐ హనుమంతు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# విసి నోరు విప్పరు.. కలెక్టరూ పట్టించుకోరా!

విద్యార్థుల ప్రాణాలు గాలిలో దీపాలేనా ?

అధికారుల మెండివైఖరికి ఇది పరాకాష్ట.!

**ప్రజాపక్షం/నిర్మల్ (బాసర):** సరస్వతీ క్షేత్రంగా విరాజిల్లాల్సిన బాసర ఆర్జీయూకేటీ నేడు అధికారుల నేరపూరిత నిర్లక్ష్యానికి బలిపీఠంలా మారుతోంది.వేల మంది పేద మేధావుల భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన ఈ అత్యున్నత విద్యా సంస్థ,పాలకుల అసమర్థత వల్ల మృత్యుకుహరంగా తయారైంది.నిన్న ఒక నిండు ప్రాణం గాలిలో కలిసిపోవడం యాదృచ్ఛికం కాదు.ఇది మూమ్మాటికి వ్యవస్థ చేసిన "ప్రణాళికాబద్ధమైన హత్యే" ప్రాంగణంలో కనీసం అత్యవసర వైద్యం అందకపోవడం,ఒక విద్యార్థి మృత్యువుతో పోరాడుతుంటే పట్టించుకునే నాథుడు లేకపోవడం ఈ సమాజానికే సిగ్గుచేటు.

### నిమ్మకు నీరెత్తిన యంత్రాంగం..

అర్ధరాత్రి నుండి విద్యార్థులు గజగజ వణికే చలిలో..ఆకలిని సైతం లెక్కచేయకుండా విసి ఛాంబర్ ముందు బైఠాయించి న్యాయం కోసం ఆక్రోశిస్తుంటే,జిల్లా యంత్రాంగం గాఢ నిద్రలో మునిగి ఉండటం అమానుషం.కనీసం మానవతా దృక్పథంతో అటువైపు కన్నెత్తి చూసేందుకు కూడా పోలీసులు వెళ్లకపోవడం వెనుక ఉన్న కుట్ర ఏమిటి..?జిల్లా పోలీస్ యంత్రాంగం అసలు ఎటువైపు ఉందో అర్థం కాని పరిస్థితి నెలకొంది.జిల్లాకు పెద్ద దిక్కుగా ఉండాల్సిన కలెక్టర్‌కు ఈ మరణాలపై కనీస బాధ్యత లేదా అని మేధావులు ప్రశ్నిస్తున్నారు.క్యాంపస్ లో విద్యార్థులు తమ ప్రానాల కోసం అల్లాడుతుంటే, అటు అధికారుల అన్నం ముట్టకుండా కేవలం పండ్లు తిని నిదురిస్తూ తమ పోరాటాన్ని కొనసాగిస్తున్నారు. విద్యార్థులు తమ కడుపు మార్చుకుని రోడ్లపై పడుకుంటున్నా,అధికారులు మాత్రం తమ సుఖభోగాలకే పరిమితం కావడం అత్యంత సిగ్గుచేటు.ముఖ్యమంత్రి స్వయంగా గతంలో ఇచ్చిన హామీలు నేడు గాలికి ఎగిరిపోయినట్లుగా అధికారుల తీరు కనిపిస్తోంది.ముఖ్యమంత్రి మాటలనుబుట్టదాఖలు చేస్తూ,బాధ్యను గాలికి వదిలేసిన అధికారుల తీరు విద్యార్థుల పాలిట శాపంగా మారింది.

### విసి మౌనం.. అత్మహత్యల అడ్డాగా మారుతుందా..?

ఇంత జరుగుతున్నా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ (విసి) నోరు విప్పకపోవడం వెనుక అసలు కారణమేంటి..?అయన మౌనం వెనుక ఉన్న రహస్యం ఏమిటి? విద్యార్థి సంఘాలు ఎన్నోసార్లు నరకప్రాయమైన పరిస్థితులపై మొరపెట్టుకున్నా అధికారుల ప్రదర్శించి మొండి వైఖరి నేడు ఒక ప్రాణాన్ని బలి తీసుకుంది.బాసర ట్రిపుల్ ఐటి నేడు విద్యాలయంగా కాకుండా అత్మహత్యల అడ్డాగా మారుతుంటే పాలకమండలి ప్రేక్షక పాత్ర పోషించడం నేరపూరితమైన చర్య..ఒకప్పుడు ప్రతిభకు మారుపేరుగా ఉన్న ఈ సంస్థ,నేడు చావులకు కేరాఫ్ అడ్రస్‌గా మారడం రాష్ట్రానికి తీరని అవమానం..



### ఒకే మాట..ఒకే బాట

ఈ పోరాటంలో విద్యార్థుల మధ్య ఎలాంటి విభేదాలు లేవని,అందరూ ఒకే తాటిపై ఉండి తమ డిమాండ్లను వినిపోస్తున్నారు.మరణించిన విద్యార్థి కుటుంబానికి రూ. 50 లక్షల భారీ పరిహారం చెల్లించాలని,అలాగే క్యాంపస్ ఆసుపత్రిని తక్షణమే అధునీకరించి అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పించాలని విద్యార్థులు డిమాండ్లను పాలకుల ముందుంచారు.ఇది కేవలం ఒక నిరసన మాత్రమే కాదు.వ్యవస్థాగత పరిష్కారం కోసం సాగుతున్న ధర్మపోరాటం పాలకులారా,విద్యార్థుల సహనాన్ని పరీక్షించకండి! సమస్యలకు పరిష్కారం చూపే వరకు వెనక్కి తగ్గేది లేదని బాసర విద్యార్థి లోకం.

# టాస్క్‌ఫోర్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు

మెదక్‌లో 52 గ్యాస్ సిలిండర్ల పట్టివేత

సిలిండర్లు బ్లాక్‌లో అమ్మితే చర్యలు

ప్రజాపక్షం ఎఫెక్ట్

**ప్రజాపక్షం/మెదక్ :** మెదక్ జిల్లా కేంద్రం లోని వివిధ హోటల్స్, టీ పాయింట్లలో వాణిజ్య వినియోగం కోసం అక్రమంగా ఉపయోగిస్తున్న 52 గృహ ఎల్‌పీజీ సిలిండర్లను బుధవారం స్టేట్ టాస్క్‌ఫోర్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మెరుపు దాడులు నిర్వహించి పట్టుకున్నారు. మంగళవారం "గ్యాస్ కొరత లేకుంటే క్యూలైన్లు ఎందుకు..?బ్లాక్‌లో వంట గ్యాస్ జోరుగా అమ్మకాలు" అనే శీర్షికతో "ప్రజాపక్షం" దినపత్రికలో ప్రచురితమైన వార్తకు స్పందించిన జిల్లా యంత్రాంగం తక్షణమే కదిలింది. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశాల మేరకు జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ సివిల్ సప్లైస్, రెవిన్యూ, స్థానిక పోలీసులు కలిసి మూడు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో హోటళ్లు, టీ పాయింట్లు, సినిమా థియేటర్లో వాణిజ్య వినియోగం కోసం అక్రమంగా ఉపయోగిస్తున్న గృహ ఎల్‌పీజీ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత వ్యక్తుల పై కేసులు నమోదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై ఎసెన్షియల్ కమోడిటీస్ చట్టం 1955 లోని సెక్షన్ 6ఏ కింద కేసులు న మోదు చేశామని, తదుపరి చట్టపరమైన చర్యలు ఉంటాయని "ప్రజాపక్షం" కు తెలిపారు. గ్యాస్ బ్లాక్ మార్కెటింగ్ పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటివరకు జిల్లాలోని మెదక్, నర్సాపూర్, రామయంపేట్, తూప్రాన్, పెద్ద శంకరంపేట లలో తనిఖీ లు నిర్వహించి 130 కేసులు నమోదు చేశామని చెప్పారు. ప్రజలందరూ అవసరం మేరకే గ్యాస్ బుక్ చేసుకోవాలని, అనవసరంగా బుకింగ్ చేయడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయి అన్నారు. జిల్లాలో అవసరమయ్యే గ్యాస్ నిలువలు ఉన్నాయని పేర్కొన్నారు. సిలిండర్లను ఎవరైనా బ్లాకు లో అమ్మితే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.



## 'సేవ్ సింగరేణి' జాతాతోనే.. కార్మిక హక్కుల సాధన

ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఎండి యూసఫ్



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** సింగరేణి కార్మికుల హక్కుల సాధన, సంస్థ పరిరక్షణ కోసమే సేవ్ సింగరేణి జాతాను చేపట్టినట్లు ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసఫ్ తెలిపారు. బుధవారం శ్రీరాంపూర్ ఆర్‌కె 7 గనిపై సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతాను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్లతో కలిసి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. పది నెలలుగా బోర్డు కోసం వేచి చూస్తున్న కార్మికుల పట్ల యాజమాన్యం కాలయాపన చేస్తోందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన 50 వేల కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## అంతర్రాష్ట్ర బైక్ దొంగల ముఠా అరెస్టు

వివరాలు వెల్లడించిన కమిషనర్ సాయి చైతన్య




**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** అంతర్రాష్ట్ర బైక్ దొంగల ముఠాను మంగళవారం బి. శ్రీనివాస్, సర్కిల్ ఇన్స్‌పెక్టర్, నార్త్ రూరల్, కె. శ్రీకాంత్, ఎస్ఐ, పిఎస్, నవీపేట్‌లు 17 పల్సర్ బైక్‌లను పట్టుకున్నారు. కేసు పూర్తి వివరాల్లోకి వెళితే నిజామాబాద్, నిర్మల్ జిల్లాలలోని బాసర, ముధోల్, భైంసా, తానూర్, నవీపేట్, మాక్లూర్, రెంజల్, వర్ని తదితర పోలీసు స్టేషన్ల పరిధిలో నమోదైన మొత్తం 15 కేసులు డిటెక్ట్ చేయబడ్డాయి. అయితే షేక్ అర్బజ్ @ మాయ, షేక్ ఇమ్రాన్ @ అబూ @ షేక్ సమీర అనేవారు గతంలో బైక్, చైన్ స్నాచింగ్ దొంగతనాలు చేయగా నిజామాబాద్ 4వ టౌన్ పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపారు. వీరిపై గతంలో 10 కేసులున్నాయి.గత రెండు సంవత్సరాలుగా షేక్ అర్బజ్ @ మాయ, షేక్ ఇమ్రాన్ @ అబూ @ షేక్ సమీర్, షేక్ ఆరిబ్, షేక్ రెహమాన్ అందరు కలిసి ఒక ముఠాగా ఏర్పడి నిజామాబాద్, పల్సర్ బైక్‌లు లక్ష్యంగా దొంగతనాలు చేయడం ప్రారంభించారు. పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య అభినందించారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ సర్కార్ పెద్దపీట

రూ.5.41 కోట్లతో సిసి రోడ్లు

మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి



**ప్రజాపక్షం/గజ్వేల్:** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం గిర్మాపూర్ లో స్థానిక సర్పంచ్ చిట్కుల విజయలక్ష్మితో కలిసి మురికి కాల్వల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలకు సిసి రోడ్లు, మురికి కాల్వలని ర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి విడతలో రూ 5 కోట్ల 41 లక్షలు మంజూరీ చేసిందని స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా నిధులు, ప్రభుత్వ పథకాలను వర్తింపజేస్తుండగా, సర్పంచులు త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ సీఎం రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటుండగా, అర్హులైన ప్రతి పేదకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ తదితర కేటాయిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా రూ 2 లక్షల వరకు పంట రుణమాఫీ, సన్నధాన్యానికి రూ.500 బోనస్ చెల్లిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకోగా, మరో నాలుగు రోజుల్లో రైతు భరోసా నిధులు అన్నదాతల ఖాతాలలో జమ చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఆరు గ్యారెంటీల్లో భాగంగా ప్రతి ఇంటికి ప్రజా సంక్షేమ పథకాలు వర్తింపజేస్తుండగా, జీర్ణించుకోలేని ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలు చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే గజ్వేల్ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి అడిగినన్ని నిధులు ఇస్తుండగా, విద్య, వైద్యం, రవాణా, పారిశ్రామిక రంగాలకు పెద్దపీట వేస్తున్నట్లు వివరించారు. నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ మోహన్, కాంగ్రెస్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కీసరి వెంకటేష్, సర్పంచులు చెన్న య్య, యాదగిరి, మాజీ సర్పంచ్లు విష్ణువర్ధన్ రెడ్డి, చిట్కుల భూంరెడ్డి, గోపాల్ రెడ్డి, నేతలు చిట్కుల గోవర్ధన్ రెడ్డి, గంగుమల్ల కొండల్ రెడ్డి, జయరాంలు గౌడ్, నర్సాగౌడ్ పాల్గొన్నారు.

## బిజెపి వైఖరిని పూర్తిగా ఖండిస్తున్నాం

ఇచ్చిన హామీలను నెరవేర్చాలి : నగేష్‌రెడ్డి

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ముందు నెరవేర్చాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నగేష్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీజేపీ నాయకులు 21న కలెక్టరేట్ ముట్టడి చేస్తామంటున్నారని బీజేపీ ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని ముట్టడి చేస్తారా లేక కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నందుకు ముట్టడి చేస్తున్నారా అని నగేష్ రెడ్డి ప్రశ్నించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రాక ముందు నల్లధనాన్ని బయటకు తీస్తామని ప్రతి పేదవాని అకౌంట్లలో 15 లక్షలు వేస్తామని చెప్పి ఇప్పటివరకు నల్లధనాన్ని బయటకు తీయనందుకు ముట్టడి చేస్తారని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి రెండు లక్షల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని, స్థానిక ఎంపి కేంద్రం నుండి జిల్లాకు ఒక్క రూపాయి కూడా నిధులు తీసుకరాలేదని జిల్లా అభివృద్ధిపై ఎంపి ఆలోచించిందే లేదని, మాధవనగర్ బ్రిడ్జి గత ఏడు సంవత్సరాలుగా నత్తనడకన నడుస్తున్న ఎంపి పట్టించుకున్న పాపన లేదని నగేష్‌రెడ్డి అన్నారు. పేద ప్రజల పక్షాన ఆలోచించడం మానేసి కేవలం కార్పోరేట్ తొత్తులుగా వ్యవహరిస్తున్నారని కార్పోరేట్ సంస్థల వారిగా సబ్సిడీలు ఇవ్వటం జరుగుతుంది కానీ రైతులకు గిట్టుబాటు ధర అందించడంలో విఫలమైందని జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటం చేయటం జరిగింది మంచి విషయమే కానీ కేంద్ర ప్రభుత్వం ఎందుకు మద్దతు ధర ప్రకటించం లేదని నగేష్‌రెడ్డి ప్రశ్నించారు. పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్, సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాజనరేందర్‌గౌడ్, జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షులు యాదగిరి, జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు లింగం, కార్పోరేటర్ ప్రవీన్‌గౌడ్ పాల్గొన్నారు.




## ట్రాక్టర్ 'ఢీ' యువకుడు మృతి



**ప్రజాపక్షం / మంచిర్యాల :** మంచిర్యాల జిల్లా వేంపల్లి ముల్కల్ల మధ్య బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు దుర్మరణం చెందాడు. ముల్కల్ల గ్రామానికి చెందిన వెంకటేష్ తన బైక్ పై వెళ్తుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన ట్రాక్టర్ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన వెంకటేష్ (28) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి ఆసరాగా ఉన్న యువకుడు మృతి చెందడంతో ముల్కల్లలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ట్రాక్టర్ డ్రైవర్ అతివేగం, నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంభించాలి

మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**ప్రజాపక్షం/కౌడిపల్లి :** మారుతున్న వాతావరణ పరిస్థితులు, వ్యవసాయ రంగంలో జరుగుతున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా రైతులు నూతన సాంకేతిక పద్ధతులను అవలంబిస్తూ ఆధునిక వ్యవసాయాన్ని చేపట్టాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. బుధవారం కౌడిపల్లి మండలం తునికి కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దేవకుమార్ ఆధ్వర్యంలో అధిక సాంద్రత సాగు పై కిసాన్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కిసాన్ మేళా సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ వ్యవసాయ స్టాళ్లను కలెక్టర్ ప్రారంభించి పరిశీలించారు. రైతులకు అందుబాటులో ఉన్న ఆధునిక వ్యవసాయ సాంకేతిక పద్ధతులు, పంటల నిర్వహణ విధానాలు, యంత్రాల వినియోగం, పంట రక్షణ చర్యలపై ఏర్పాటు చేసిన ప్రదర్శనలను ఆసక్తిగా సందర్శించి రైతులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాపాలన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా కిశాన్ మేళా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు రైతులు శాస్త్రవేత్తలు సూచించే ఆధునిక పద్ధతులను అనుసరించడం ద్వారా పంటల దిగుబడిని పెంచుకోవచ్చని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న శిక్షణలు, శాస్త్రీయ సూచనలు సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పంట మార్పిడి పద్ధతులను అమలు చేయడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవడంతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం

అధికారులతో ప్రభుత్వ సలహాదారు,కలెక్టర్



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ పథకం కింద మంజూరు చేసిన ఇళ్లను లబ్ధిదారులు వేగవంతంగా పూర్తి చేసుకునేలా అధికారులు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్‌రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ లక్ష్యసాధనకు కృషి చేయాలని, నిర్లక్ష్యానికి తావు కల్పిస్తూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల పురోగతి, తాగునీటి సరఫరా, గోదావరి పుష్కర ఏర్పాట్ల పనులు, యంగ్ ఇండియా మోడల్ స్కూళ్ల నిర్మాణాలు, ఎరువుల పంపిణీ, పంటలకు సాగునీటి లభ్యత తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష జరిపి ఎన్ని ఇళ్లు ఏ దశలో నిర్మానంలో ఉన్నాయి క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహిస్తూ నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం స్పష్టమైన దిశానిర్దేశం చేస్తున్నప్పటికీ ఎందుకు పురోగతి కనిపించడం లేదని ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తేవాలని, వాటిని ప్రభుత్వానికి నివేదించి పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. తాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఎత్తిపోతల పథకాల ద్వారా నిర్దేశిత ఆయకట్టు వరకు పంటలకు సాగుజలాలు చేరేలా అవసరమైనా చోట కాలువలకు మరమ్మతులు జరిపించాలన్నారు. పంటల మా ర్పిడి విధానం పాటించేలా రైతులలో అవగాహన పెంపొందించాలని, ఆరుతడి పంటల సాగు చేపట్టేలా ప్రోత్సహించాలని వ్యవసాయాధికారులకు సూచించారు. పలు ప్రాంతాలలో పంట పొలాలలో ఏర్పడిన ఇసుక మేటలను తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే యేడాది జరగనున్న గోదావరి పుష్కరాల కోసం చేపట్టాల్సిన పనులను నాణ్యతతో పక్కాగా చేయించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యంగ్ ఇండియా రెసిడెన్సియల్ స్కూళ్ల నిర్మాణాలకు అవసరమైన స్థలాల కేటాయింపు ప్రక్రియను వెంటనే పూర్తి చేసి పనులు ప్రారంభమయ్యేలా చూడాలన్నారు.రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మోహన్‌రెడ్డి, బోధన్, ఆర్మూర్ సబ్‌కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మా ల్వియ, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ మధుసూదన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, డీఆర్‌డీఓ సాయ గౌడ్, ఆర్డీఓ అధికారులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం
Telugu National Daily
కరీంనగర్
గురువారం
19-03-2026
www.prajapaksham.in

వేపపువ్వు చేదుతో.. మామిడి వగరుతో.. కొత్త చిగురు ఆశతో.. వచ్చే ఈ 'ఉగాది' మీ జీవితంలో సరికొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ.. రాష్ట్ర ప్రజలకు, ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు 'ప్రజాపక్షం' ఉగాది శుభాకాంక్షలు.




















































Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Baddam Yella Reddy Bhavan, Ganesh Nagar, KARIMNAGAR 505001 Telangana State. RNI TELTEL /2018/76746, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com